





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 151 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ ఆదివారం 12 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 151 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD SUN 12 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్



## రూ.15 వేల కోట్ల విలువైన భూమికి రక్షణ

- అమీన్‌పూర్‌లో హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖల సంయుక్త ఆపరేషన్
- రూ.15,000 కోట్లకు పైగా విలువైన 861 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- భూకబ్జాదారుడు ముఖీంకు చెందిన గెస్ట్ హౌస్, ఫామ్‌హౌస్‌ల కూల్చివేత
- ఖాళీ స్థలానికి ఫెన్సింగ్... పేదల ఇళ్లకు ఇబ్బంది లేదని ప్రభుత్వ హామీ

**సంగారెడ్డి పెన్ పవర్:** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా అత్యంత భారీ ఆపరేషన్ చేపట్టింది. శనివారం నాడు హైడ్రా, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖలు సంయుక్తంగా నిర్వహించిన ఈ మెగా ఆపరేషన్‌లో సుమారు 861 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నాయి. దీని మార్కెట్ విలువ రూ.15,000 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ పోలీస్ బందోబస్తు నడుమ ఈ భూమికి రక్షణగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా, భూకబ్జాదారుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎం.ఏ. ముఖీం నిర్మించిన అక్రమ కట్టడాలను అధికారులు పూర్తిగా నేలమట్టం చేశారు. ఇందులో 40 ఎకరాల్లో నిర్మించిన విలాసవంతమైన గెస్ట్ హౌస్, ఫామ్‌హౌస్‌తో పాటు, అతని సోదరుడు ఎం.ఏ. అజీం 2.20 ఎకరాల్లో కట్టిన 6 అంతస్తుల అపార్ట్‌మెంట్‌ను కూడా కూల్చివేశారు. స్విమ్మింగ్ పూల్, పశువుల పాకలు, గుర్రాల కోసం నిర్మించిన షెడ్లను సైతం తొలగించారు. అయితే, ఇప్పటికే ఇళ్లు నిర్మించుకున్న పేదలు ఆందోళన

మిగతా 2లో







# జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

## జీవన్ రెడ్డి చేరికకు ముహూర్తం ఖరారు

- ఈ నెల 20న జగిత్యాలలో కేసీఆర్ భారీ బహిరంగ సభ
- ఆరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరనున్న జీవన్ రెడ్డి
- కేసీఆర్ తో పనిచేయడం తన అదృష్టమన్న జీవన్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:** జగిత్యాలలో ఈనెల 20వ తేదీ సాయంత్రం 5 గంటలకు నిర్వహించనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ కోసం గులాబీ శ్రేణులు సమరోత్సాహంతో సిద్ధమవుతున్నాయి. సుమారు లక్ష మంది జనసమీకరణే లక్ష్యంగా పార్టీ నాయకత్వం భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ సభకు సంబంధించి అనువైన ప్రదేశాన్ని

మిగతా 2లో

# తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుద్ది:

- అంగన్వాడీ ఫోన్ల కొనుగోలులో అవినీతి ఆరోపణలను ఖండించిన మంత్రి సీతక్క
- మేడారం పనుల్లో అవినీతిపై సీబీఐ విచారణకు సిద్ధమని సవాల్
- మహిళా శిశు సంక్షేమ శాఖలో రూ.30 కోట్ల కుంభకోణం జరిగిందన్న బీఆర్ఎస్
- టెండర్ ధరలకు, అసలు ధరలకు పొంతన లేదని ప్రతిపక్షాల ఆరోపణ

మిగతా 2లో





# కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం

## కారుపై బోల్తా పడిన ట్యాంకర్.. న్యాయవాది మృతి

- ఎన్టీఆర్ జిల్లా కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర రోడ్డు ప్రమాదం
- బ్రేకులు ఫెయిల్ కావడంతో కారుపై బోల్తా పడిన సిమెంట్ ట్యాంకర్
- ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు.. ఒకరు అక్కడికక్కడే మృతి
- క్రేన్ల సహాయంతో ట్యాంకర్‌ను తొలగించి మృతదేహాన్ని వెలికితీత
- ట్యాంకర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్న పోలీసులు

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం కీసర టోల్‌ప్లాజా వద్ద శని వారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసు కుంది. బ్రేకులు విఫలం కావడంతో ఓ సిమెంట్ ట్యాంకర్ అదుపుతప్పి బీఎండబ్ల్యూ కారుపై బోల్తా పడింది.

మిగతా 2లో



# అప్పులు కట్టలేక అమెరికా వీడిన జో బైడెన్ కుమారుడు

- అప్పుల ఊబిలో బైడెన్ కుమారుడు హంటర్
- దేశం విడిచి విదేశాల్లో నివసిస్తున్నట్లు వెల్లడి
- న్యాయవాదుల ఫీజులు కూడా చెల్లించలేని దీనస్థితి
- దాదాపు రూ.158 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు సమాచారం
- దక్షిణాఫ్రికాలో ఉండొచ్చని అధికారుల అనుమానం

మిగతా 2లో

# బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు



- బెంగాల్ సభల్లోని ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదన్న ప్రధాని
- మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు ఖాయమని జోస్యం
- టీఎంసీ 15 ఏళ్ల పాలనలోని అవినీతిపై శ్వేతపత్రం విడుదల చేస్తామన్న మోదీ
- తొలి కేబినెట్ భేటీలోనే ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం

**పెన్ పవర్ డెస్క్:** పశ్చిమ బెంగాల్‌లో తన ప్రచార సభలకు వస్తున్న జనాన్ని, వారి ఉత్సాహాన్ని తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో కూడా ఎన్నడూ చూడలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మధ్యాహ్నం తూర్పు బర్ధమాన్ జిల్లాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంత భారీ సభను గుజరాత్‌లో కూడా ఏర్పాటు చేయలేకపోయేవారమని, మే 4 తర్వాత రాష్ట్రంలో మార్పులు రాబోతున్నాయనడానికి ఈ సభలే నిదర్శనమని అన్నారు.

**బీజేపీ వస్తే టీఎంసీ 15 ఏళ్ల అవినీతిపై శ్వేతపత్రం: మోదీ హామీ**

ఈ సందర్భంగా తృణమూల్ కాంగ్రెస్‌పై మోదీ తీవ్ర విమర్శలు చేశారు. బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే, గత 15 ఏళ్ల టీఎంసీ పాలనలో జరిగిన అవినీతిపై శ్వేతపత్రం

మిగతా 2లో



# ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా చర్చలు...

## జేడీ వాన్స్ కు స్వాగతం పలికిన షరీఫ్

- శాంతి స్థాపన కోసం అమెరికా-ఇరాన్ శాంతి చర్చలు
- పాక్ ప్రధాని షెహబాజ్‌తో అమెరికా వైస్ ప్రెసిడెంట్ భేటీ
- శాంతి చర్చలకు మధ్యవర్తిత్వం వహిస్తున్న పాకిస్థాన్
- ప్రాంతీయ శాంతి స్థాపనే లక్ష్యంగా ఈ చర్చలు
- భేటీలో పాల్గొన్న జేడీ వాన్స్, జారెడ్ కుష్నర్

మిగతా 2లో

# రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు



- పేదల భూములను అరాచకంగా లాక్కుంటున్నారన్న కేటీఆర్
- అధికారం ఎవరికీ శాశ్వతం కాదని వ్యాఖ్య
- ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ పేరుతో భూ దందాకు తెరలేపారని మండిపాటు

మిగతా 2లో

# 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...

- దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్‌కు చెక్
- బ్రహ్మోస్ కొనుగోలుకు క్యూ కడుతున్న దేశాలు
- అమెరికా భద్రతా హామీలపై సందేహాలు పెరగడంతో భారత్ వైపు చూస్తున్న దేశాలు
- భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణి కొనుగోలుకు ఇండోనేషియా నిర్ణయం
- ఇప్పటికే ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ అందించిన భారత్, వియత్నాంతోనూ చర్చలు

మిగతా 2లో



# 2028 నుంచి ఆ బైక్‌ల రిజిస్ట్రేషన్ బంద్..

- ఢిల్లీలో పెట్రోల్ టూ-వీలర్లకు చెక్.. 2028 నుంచి రిజిస్ట్రేషన్ల బంద్!
- 2027 జనవరి నుంచే పెట్రోల్, సీఎన్‌జీ ఆటోల రిజిస్ట్రేషన్లు బంద్
- కొత్త ఈవీ టూవీలర్ కొంటే రూ.30,000 వరకు సబ్సిడీ
- పాత పెట్రోల్ వాహనాన్ని స్క్రాప్ చేస్తే రూ.10,000 అదనపు ప్రోత్సాహకం
- వాయు కాలుష్యం నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వ చర్యలు

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# మొట్టమొదటి మానవ అంతరిక్ష యాత్రికుడు

1961లో యూరీ గగారిన్ చేపట్టిన తొలి మానవ సహిత అంతరిక్ష విమాన యాత్రకు గుర్తుగా ప్రతి ఏటా ఐరాస నేతృత్వంలో 12 ఏప్రిల్ రోజున ప్రపంచవ్యాప్తంగా "అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాన దినోత్సవం"ను 2011 నుంచి ప్రతిష్టాత్మక వేదికలుగా నిర్వహిస్తున్నారు. అంతరిక్ష సాంకేతికత, శాస్త్రీయ ప్రగతి, అంతరిక్ష యాత్రల్లో ఎదురవుతున్న సవాళ్లు, అంతరిక్ష యాత్రల్లో మానవులను వివిధ గ్రహాలు, ఉపగ్రహాలకు పంపించి పరిశోధనలు జరపడం, మానవాళి అంతరిక్ష రహస్యాల శోధనలు, గత కొన్ని దశాబ్దాలుగా వాయువేగంతో కొనసాగుతున్నది. మానవ సహిత అంతరిక్ష యాత్రల ద్వారా మానవాళి శ్రేయస్సు, సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించడం జరుగుతున్నది. 12 ఏప్రిల్ 1961 రోజున సోవియట్ యూనియన్ వ్యోమగామి యూరీ గగారిన్ 'వేస్టోక్ 1" అంతరిక్ష నౌకలో భూమి చుట్టూ ప్రదక్షిణ చేసిన తొలి వ్యక్తిగా అంతరిక్ష చరిత్రను సృష్టించారు. ఈ చారిత్రాత్మక యాత్ర యావత్ మానవాళి ప్రయోజనం కోసం అంతరిక్ష పరిశోధనకు మార్గం సుగమం చేసింది. శాంతియుత ప్రయోజనాలు, అంతరిక్ష అన్వేషణలతో పొందిన ప్రయోజనాలను ప్రపంచ మానవాళికి విస్తరించడానికి ఈ వేదికలు ఉపయుక్తం అవుతున్నాయి. 1957 అక్టోబర్ 04న మానవుడు తయారు చేసిన భూమి ఉపగ్రహం స్పుత్నిక్-1 అంతరిక్షంలోకి ప్రయోగించబడింది. ఆ తర్వాత 12 ఏప్రిల్ 1961న యూరిగగారిన్ మొదటిసారి భూమి చుట్టు పరిభ్రమించిన వ్యక్తిగా అంతరిక్ష చరిత్ర పుటల్లో శాశ్వత చోటు దక్కించుకొని, రాబోయే తరాలకు ఒక నూతన అధ్యాయాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత 16 జూన్ 1963న వాలెంటీనా టెరెస్కోవా భూమి చుట్టు పరిశ్రమించిన తొలి మహిళా వ్యోమగామిగా నిలిచింది. అదే క్రమంలో 20 జూలై 1969 రోజున నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్ చంద్రుని ఉపరితలంపై అడుగు పెట్టిన తొలి వ్యక్తిగా చరిత్రలో నిలిచారు. 1975 జూలై 17 రోజున అపోలో, సోయుజ్ అంతరిక్ష నౌకలు అనుసంధానం కావడం, ఇది అంతరిక్షంలో మొట్టమొదటి అంతర్జాతీయ మానవ సహిత యాత్ర కావడం లాంటి అద్వితీయ విజయాలను మననం చేసుకోవడానికి ఒక ఉత్తమ వేదికగా నిలుస్తున్నది. అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాన దినోత్సవం వేదికగా అంతరిక్ష సంబంధ ఫోటో ప్రదర్శనలు, అంతరిక్ష సాంకేతిక పరిజ్ఞాన పరిచయాలు, అంచరిక్ష ప్రయోజనాలను అవగాహన పర్చడం, యువతను అంతరిక్ష శాస్త్రసాంకేతిక రంగాల వైపు ఆకర్షించడం, అంతరిక్ష అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహించడం, స్మారక తపాళా బిల్లలను విడుదల చేయడం లాంటి కార్యక్రమాలు జరుపవచ్చు. బాహ్య అంతరిక్ష అన్వేషణ భూమికి సమాచార ప్రసారం, దిశానిర్దేశం, వాతావరణ సూచన వంటి రంగాలపై ప్రభావం చూపే అనేక ప్రయోజనాలను తెచ్చిపెట్టింది. ఈ నిరంతర పరిశోధనలతో భూమికి సమీపంగా రాగల గ్రహశకలాల ప్రమాదాలను ముందస్తుగా గుర్తించడం సులభం అవుతున్నది. 2011లో ఐరాస ప్రకటించిన ఈ దినోత్సవం, మానవుడు బాహ్య అంతరిక్షంలోకి వేసిన తొలి యాత్ర వార్షికోత్సవాన్ని సూచిస్తున్నది.

## ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా చర్చలు...

పశ్చిమాసియా ప్రాంతంలో శాంతి స్థాపనే లక్ష్యంగా అమెరికా, ఇరాన్ మధ్య కీలక చర్చలకు అంతా సిద్ధమైంది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ ఈ చర్చలకు వేదికగా నిలిచింది. ఈ చర్చల ప్రారంభం సందర్భంగా అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, పాకిస్థాన్ ప్రధానమంత్రి ముహమ్మద్ షెహబాజ్ షరీఫ్‌తో శనివారం సమావేశమయ్యారు. ఈ భేటీలో వాన్స్‌తో పాటు అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్ పాల్గొన్నారు. ప్రధాని షరీఫ్‌కు సహాయకులుగా ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, అంతర్గత వ్యవహారాల మంత్రి మోహసిన్ రజా నక్వీ హాజరయ్యారు. ఇరు దేశాల ప్రతినిధులు నిర్మాణాత్మక ధోరణితో చర్చల్లో పాల్గొనేందుకు ముందుకు రావడం పట్ల పాక్ ప్రధాని ప్రశంసించారు. ఈ చర్చలు ఈ ప్రాంతంలో సుస్థిర శాంతికి ఒక మెట్టుగా నిలుస్తాయని షెహబాజ్ షరీఫ్ ఆశాభావం వ్యక్తం చేశారు. శాంతి పునరుద్ధరణ కోసం ఇరు దేశాలకు తమ సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని ఆయన పునరుద్ఘాటించారు. అంతర్జాతీయంగా ఉత్కంఠ రేపుతున్న ఈ చర్చల ద్వారా శాంతియుత పరిష్కారం లభిస్తుందని పలు దేశాలు ఆశిస్తున్నాయి.

# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

- మొదటి పేజి తరువాయి

చెందాల్సిన అవసరం లేదని అధికారులు మైకుల ద్వారా ప్రకటించడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రభుత్వ చర్యతో, ఏళ్లుగా న్యాయపోరాటం చేస్తున్న పాత లేఅవుట్ల యజమానులు ఆనందం వ్యక్తం చేస్తూ బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. అమీన్‌పూర్ మండలం ఈలాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 1 నుంచి 220 వరకు ఉన్న 1,263 ఎకరాల భూమి నిజాం పాలకులకు చెందినదిగా రికార్డుల్లో ఉంది. విలీన ప్రక్రియ తర్వాత ఇది ప్రభుత్వ భూమిగా మారింది. ఈ భూమిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని 1998లోనే హైకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. అనంతరం 2003లో హైకోర్టు డివిజన్ బెంచ్ కూడా ఈ భూమి ప్రభుత్వానిదేనని తేల్చిచెప్పింది. అయినప్పటికీ, కోర్టు ఆదేశాలను ఏమాత్రం లెక్కచేయకుండా ముఖీం 2006లో ఇక్కడ భారీ నిర్మాణాలు చేపట్టారు. అంతేకాకుండా, స్థానిక ప్రజాప్రతినిధులతో సంబంధాలు కొనసాగిస్తూ ఈ భూమిలో ఇష్టానుసారంగా అమ్మకాలు జరుపుతూ వందల కోట్లు దండుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. చట్టాలను, అధికారులను లెక్కచేయకుండా సాగిస్తున్న ముఖీం అక్రమాలకు తాజా ఆపరేషన్‌తో ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. మొత్తం 1,263 ఎకరాల్లో ఇప్పటికే నిర్మాణాలు జరిగిన ప్రాంతాన్ని మినహాయించి, ఖాళీగా ఉన్న 861 ఎకరాల భూమిని పూర్తిగా తన అధీనంలోకి తీసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.

## జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ

- మొదటి పేజి తరువాయి

ఖరారు చేసేందుకు ఈరోజు పార్టీ ముఖ్య నేతలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, ఇటీవల కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ వసంత తదితరులు కలిసి జగిత్యాలలోని ఎస్‌కేఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం, ఓల్డ్ బస్టాండ్ సమీపంలోని కాలేజీ గ్రౌండ్, మోతే రోడ్డు ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ బహిరంగ సభకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడటానికి ప్రధాన కారణం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో మాజీ కాంగ్రెస్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అధికారికంగా పార్టీలో చేరనుండటమే. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ గడ్డపై కేసీఆర్‌తో కలిసి పనిచేసే అవకాశం రావడం తన అదృష్టమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై

విమర్శలు గుప్పిస్తూ, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో పోల్చితే ఈ రెండేళ్లలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని మండిపడ్డారు. రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ భారీ సభ ద్వారా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ తన పట్టును మరోసారి నిరూపించుకోవాలని భావిస్తోంది.

## రేవంత్ రెడ్డి చరిత్రహీనుడిగా మిగిలిపోతారు

తెలంగాణ సమాజాన్ని మోసం చేస్తూ, తన కుటుంబ సభ్యులు, అనుచరుల కోసం పేద ప్రజల భూములను అరాచకంగా లాక్కుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర చరిత్రలో ఒక చరిత్రహీనుడిగా మిగిలిపోతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన బీఆర్ఎస్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న కేటీఆర్... ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగరడం న్యాయానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. మెజారిటీ కౌన్సిలర్లు బీఆర్ఎస్ వైపు ఉన్నప్పటికీ, అక్రమంగా చైర్మన్ పదవులను దక్కించుకోవాలని కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు సాగలేదని అన్నారు. ముఖ్యంగా 'ఫోర్త్ సిటీ', 'ఫ్యూచర్ సిటీ' పేరుతో రేవంత్ రెడ్డి భారీ భూ దందాకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. ఎన్నికలకు ముందు ఫార్మా సిటీ భూములను రైతులకు తిరిగి ఇచ్చేస్తామని నమ్మబలికి ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నేతలు, ఇప్పుడు అదే భూముల్లో కొత్త నగరాల పేరుతో నాటకాలు ఆడుతున్నారని మండిపడ్డారు. భట్టి విక్రమార్క, సీతక్క వంటి నేతలు పాదయాత్రలు చేసి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, ఇప్పుడు అదనంగా మరో 16,000 ఎకరాలను సేకరించాలని చూడటం వెనుక రేవంత్ రెడ్డి సోదరులు, అనుచరుల ఆర్థిక ప్రయోజనాలు ఉన్నాయని విమర్శించారు. ఉన్న సిటీలో దోమల నివారణ కూడా చేయలేని ప్రభుత్వం, ఫ్యూచరే లేని నాయకుడు ఫ్యూచర్ సిటీ కడతామంటే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇక నిషేధిత భూముల జాబితాను (22ఏ) అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో పెద్ద ఎత్తున సెటిల్మెంట్లు జరుగుతున్నాయని కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 16 లక్షల ఎకరాలుగా ఉన్న నిషేధిత భూముల సంఖ్యను ఏకంగా కోటి ఎకరాలకు పెంచి, భూ యజమానులను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ పెద్దలు కలెక్టర్లకు ఫోన్లు చేస్తూ భూ దందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో స్థానిక ఎమ్మెల్యే అరాచకాలు పెచ్చుమీరాయని, హోటళ్లు, బార్ల నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారని విమర్శించారు. అక్రమ కేసులకు భయపడకుండా నిలబడిన కార్యకర్తలకు అండగా ఉంటామని, నిబంధనలు అతిక్రమించి కాంగ్రెస్‌కు వత్తాసు పలికే అధికారులను భవిష్యత్తులో వదిలిపెట్టే ప్రసక్తి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుద్ది

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న అవినీతి ఆరోపణలపై రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తన శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లకు అందించిన సెల్‌ఫోన్ల కొనుగోలులో అవినీతి జరిగిందంటూ వస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ పథకాలపై ఎవరైనా తప్పుడు ప్రచారం చేస్తే చెప్పు తెగుతుంది అంటూ ఘాటుగా హెచ్చరించారు. ములుగులో జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీ టీచర్ల కోసం ఒక్కో సెల్‌ఫోన్‌ను రూ. 11,650కే కొనుగోలు చేశామని, కానీ కొందరు రూ. 14 వేలకు కొన్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై వస్తున్న ఆరోపణలకు ఆధారాలుంటే చూపించాలని సవాల్ విసిరారు. తాను ఎక్కడా అవినీతికి పాల్పడలేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన మేడారం జాతర పనుల్లోనూ అవినీతి జరిగిందన్న ఆరోపణలపై స్పందిస్తూ.. అవసరమైతే దీనిపై సీబీఐ విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని బీఆర్ఎస్ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని సీతక్క విమర్శించారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బీఆర్ఎస్ నేతలు తనను ప్రలోభాలకు గురిచేయాలని చూసినా లొంగలేదని గుర్తుచేశారు. ఎన్నికల్లో తనను ఓడించడానికి వందల కోట్లు ఖర్చుపెట్టి తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు.

**రూ. 30 కోట్ల కుంభకోణం జరిగిందన్న బీఆర్ఎస్**

మరోవైపు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్ ఇటీవల మంత్రి సీతక్క శాఖలో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకమైన 'పోషణ్ అభియాన్' కింద 38,130 స్మార్ట్‌ఫోన్ల కొనుగోలుకు రూ. 54.19 కోట్లతో టెండర్లు పిలిచారని తెలిపారు. టెండర్‌లో 5జీ ఫోన్లు అని పేర్కొని, 4జీ మోడల్ (శాంసంగ్ ఏ06) ఫోన్లను పంపిణీ చేశారని ఆరోపించారు. ఈ ఫోన్‌కు, ప్రభుత్వం టెండర్‌లో రూ. 14,215 చెల్లించేలా ఒప్పందం చేసుకుందని విమర్శించారు. ఈ లెక్కన మొత్తం కొనుగోళ్ల విలువ రూ. 24 కోట్లు మాత్రమే ఉండాల్సి ఉండగా, అదనంగా చెల్లించి సుమారు రూ. 30 కోట్ల అవినీతికి పాల్పడ్డారని క్రిశాంక్ ఆరోపించారు. ఈ ఆరోపణలు, ప్రత్యారోపణలతో రాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి.

## 'బ్రహ్మోస్'పై ఆసక్తి చూపిస్తున్న ఆగ్నేయాసియా దేశాలు...

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో మారుతున్న భౌగోళిక, రాజకీయ సమీకరణాల నేపథ్యంలో భారత్ ప్రాధాన్యత అంతకంతకూ పెరుగుతోంది. ముఖ్యంగా, దక్షిణ చైనా సముద్రంలో చైనా దూకుడును ఎదుర్కొనేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్ వైపు ఆశగా చూస్తున్నాయి. ఇందులో భాగంగా, భారత్-రష్యా సంయుక్తంగా అభివృద్ధి చేసిన బ్రహ్మోస్ సూపర్‌సోనిక్ క్రూయిజ్ క్షిపణిని సమకూర్చుకోవడంపై అమిత ఆసక్తి కనబరుస్తున్నాయి. ఫిలిప్పీన్స్ తర్వాత తాజాగా ఇండోనేషియా కూడా బ్రహ్మోస్ క్షిపణుల కొనుగోలుకు నిర్ణయం తీసుకోవడమే దీనికి నిదర్శనం.

భారత్... ఆగ్నేయాసియాను బ్రహ్మోస్ క్షిపణికి కీలక మార్కెట్‌గా పరిగణిస్తోంది. శబ్దం కంటే వేగంగా (మాక్ 2.8 నుంచి 3 మధ్య వేగంతో) ప్రయాణించే ఈ క్షిపణి, తన కచ్చితత్వంతో లక్ష్యాలను ఛేదించగలదు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇది నిరూపితమైంది. సుమారు 400 కిలోమీటర్ల పరిధి కలిగిన బ్రహ్మోస్‌ను భూమి, సముద్రం, గాలి, జలాంతర్గాముల వివిధ ఉపరితలాల నుంచి ప్రయోగించవచ్చు. ఈ ప్రత్యేకతల కారణంగా, చైనా నౌకాదళ దూకుడును నిలువరించేందుకు ఇది సరైన ఆయుధమని ఆగ్నేయాసియా దేశాలు భావిస్తున్నాయి. ఈ మేరకు 'ఇండియా నరేటివ్' తన కథనంలో వివరాలను వెల్లడించింది. ఇండియా నరేటివ్ నివేదిక ప్రకారం, దక్షిణ చైనా సముద్ర తీర దేశాలైన వియత్నాం, ఫిలిప్పీన్స్, ఇండోనేషియా వంటివి తమ నిరోధక సామర్థ్యాలను పెంచుకోవడంపై దృష్టి సారించాయి. చైనా ఇప్పటికే శక్తివంతమైన ఆ2/ఏణ వ్యవస్థలను అభివృద్ధి చేయగా, బ్రహ్మోస్ వంటి క్షిపణులతో చిన్న దేశాలు కూడా అదే తరహా వ్యూహాన్ని అనుసరించి తమ సముద్ర జలాలను కాపాడుకోగలవని నివేదిక పేర్కొంది. ఇదే సమయంలో, పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా అమెరికా తన క్షిపణి, నౌకాదళ వనరులను ఇండో-పసిఫిక్ నుంచి తరలిస్తోంది. దీంతో చైనా దూకుడును ఎదుర్కోవడంలో అమెరికా ఇచ్చే భద్రతా హామీలపై ఆగ్నేయాసియా దేశాల్లో అపనమ్మకం పెరుగుతోంది. అమెరికా 2025 జాతీయ భద్రతా వ్యూహంలో కూడా ఈ ప్రాంతానికి ప్రాధాన్యత తగ్గించడం వారి ఆందోళనలను మరింత పెంచింది. ఈ నేపథ్యంలో, తమ సైనిక సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఆగ్నేయాసియా దేశాలు భారత్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలతో భాగస్వామ్యాలను విస్తరించుకుంటున్నాయి.

భారత్ ఇప్పటికే 2024లో ఫిలిప్పీన్స్‌కు బ్రహ్మోస్ క్షిపణులను అందించింది. ఇప్పుడు ఇండోనేషియాతో ఒప్పందం కుదుర్చుకుంది. వియత్నాంతో దాదాపు 700 మిలియన్ డాలర్ల ఒప్పందానికి కూడా చేరువలో ఉంది. ఈ పరిణామాలు కేవలం ఆయుధ విక్రయాలుగానే కాకుండా, విస్తృత ఇండో-పసిఫిక్ భూ-వ్యూహాత్మక క్షేత్రంలో భారత్ పోషిస్తున్న కీలక పాత్రకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

## 2028 నుంచి ఆ బైక్‌ల రిజిస్ట్రేషన్ బంద్..

దేశ రాజధానిలో కాలుష్యానికి చెక్‌పెట్టేలా.. ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు మొగ్గు చూపేలా దిల్లీ ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ వెహికిల్ ముసాయిదా పాలసీ (2026-30)ని దిల్లీ ప్రభుత్వం తాజాగా విడుదల చేసింది . ఇందులో కీలక ప్రతిపాదనలు ఇవే.. 2027, జనవరి ఒకటి నుంచి ఎలక్ట్రిక్ త్రీ వీలర్‌ల రిజిస్ట్రేషన్‌కు మాత్రమే అనుమతి ఉంటుంది. ఆ తర్వాత టూవీలర్స్‌ను ఆ జాబితాలోకి తీసుకువస్తారు. ఏప్రిల్ 1, 2028 నుంచి ఎలక్ట్రిక్ మోడల్స్ రిజిస్ట్రేషన్‌ను మాత్రమే అనుమతించనున్నారు. దిల్లీ నగరంలో పెట్రోల్, డీజిల్ వాహనాలను క్రమంగా తగ్గించడమే ఈ నిర్ణయం ప్రధాన ఉద్దేశం. ప్రజలను ఈవీ కొనుగోళ్ల వైపు మళ్లించేందుకు ప్రోత్సాహకాలను దిల్లీ రవాణా శాఖ ప్రతిపాదించింది. ఈవీల్లోకి మారితే విద్యుత్ వినియోగం పెరుగుతుంది గనక రూ. 2.25 లక్షల విలువైన టూవీలర్‌ను కొంటే.. ఒక కిలోవాట్‌అవర్‌కు రూ. 10వేల నుంచి రూ. 30 వేల వరకు ప్రోత్సాహకం అందనుంది. త్రీవీలర్ ఈవీలకు తొలి ఏడాది రూ. 50వేలు లభిస్తాయి. క్రమంగా ఆ మొత్తం తగ్గుతూ వస్తుంది. పాతవాహనాలు తుక్కుగా మార్చి, ఈవీల్లోకి మారినా ఈ ప్రోత్సాహకాలు అందనున్నాయి. ఈవీల కోసం ప్రభుత్వం ఛార్జింగ్ సౌకర్యాలను భారీగా పెంచనుంది.

ఈ కొత్త ప్రతిపాదనలను అభిప్రాయ సేకరణ కోసం 30 రోజుల పాటు ప్రజలకు అందుబాటులో ఉంచారు. వాటిని పరిగణనలోకి తీసుకొని తర్వాత తుదిరూపు ఇవ్వనున్నారు. కాగా.. ప్రతి శీతాకాలం దిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుపోతోంది. దాంతో అక్కడి ప్రజలు శ్వాస సంబంధ సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలోనే వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలకు చెక్ పెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.

## బెంగాల్ ఉత్సాహం గుజరాత్‌లోనూ చూడలేదు

- మొదటి పేజి తరువాయి

విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ వస్తే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని టీఎంసీ భయాందోళనలు సృష్టిస్తోందని, ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపివేయబోమని స్పష్టం చేశారు. కేవలం తృణమూల్ నేతల అవినీతి, దోపిడీ దుకాణాలను మాత్రమే మూసివేస్తామని అన్నారు. తాము అధికారంలోకి వస్తే, కొత్త ముఖ్యమంత్రి నేతృత్వంలోని తొలి కేబినెట్ సమావేశంలోనే రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ పథకం అమలుకు తీర్మానం చేస్తామని మోదీ ప్రకటించారు. ఇన్నాళ్లూ ఈ పథకాన్ని అమలు చేయకుండా తృణమూల్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసిందని, బీజేపీ ప్రభుత్వంతో ఆ రోజులు ముగిసిపోతాయని తెలిపారు. చొరబాటుదారులు, వారికి సహకరించిన వారిపై కఠిన చర్యలు అంతేగాక కొత్త ప్రభుత్వం చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, వారికి నకిలీ గుర్తింపు పత్రాలు సృష్టించి ఇక్కడ స్థిరపడటానికి సహాయం చేసిన వారిని కూడా వదిలిపెట్టబోమని మోదీ హెచ్చరించారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## కీసర టోల్‌ప్లాజా వద్ద ఘోర ప్రమాదం

### కారుపై బోల్తా పడిన ట్యాంకర్.. న్యాయవాది మృతి

- మొదటి పేజి తరువాయి

ఈ దుర్ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఓ న్యాయవాది అక్కడికక్కడే మృతి చెందారు. వివరాల్లోకి వెళితే, హైదరాబాద్ వైపు వెళుతున్న సిమెంట్ ట్యాంకర్ కీసర టోల్‌ప్లాజా సమీపంలోకి రాగానే బ్రేకులు పని చేయలేదు. దీంతో అదుపుతప్పిన ట్యాంకర్, ముందు వెళుతున్న కారు (టూ 09 ఖీ 6662) మీదకు దూసుకెళ్లి బోల్తా పడింది. భారీ ట్యాంకర్ కింద కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ట్యాంకర్‌ను తొలగించేందుకు క్రేన్లు, జేసీబీలను రంగంలోకి దించారు. సుమారు గంటపాటు శ్రమించి ట్యాంకర్‌ను పక్కకు తీసి, కారులో ఇరుక్కుపోయిన మృతదేహాన్ని వెలికితీశారు. వాహన రిజిస్ట్రేషన్ ఆధారంగా కారు యజమాని హైదరాబాద్‌లోని ఎల్లారెడ్డిగూడకు చెందిన హైకోర్టు న్యాయవాది బొద్దులూరి శ్రీనివాసరావుగా పోలీసులు గుర్తించారు. ప్రమాదానికి కారణమైన ట్యాంకర్ డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బ్రేకులు ఫెయిల్ అవ్వడమే ప్రమాదానికి ప్రాథమిక కారణమని భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## అప్పులు కట్టలేక అమెరికా వీడిన జో బైడెన్ కుమారుడు

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ దేశాన్ని వీడినట్లు తెలుస్తోంది. హంటర్ బైడెన్ విదేశాల్లో నివసిస్తున్నట్లు ఆయన న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఎక్కడున్నారన్న విషయంపై తనకు కూడా స్పష్టత లేదన్నారు. తనకు చెల్లించాల్సిన 50,000 డాలర్ల బకాయిలను కూడా చెల్లించలేదని తెలిపారు. అమెరికాలో 17మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 158కోట్లు) అప్పు ఉన్న సమయంలో హంటర్ యూఎస్‌ను వీడడం గమనార్హం. తాను అప్పుల్లో కూరుకుపోయినట్లు హంటర్ బైడెన్ గతేడాది ఓ ఇంటర్వ్యూలోనూ వెల్లడించారు. హంటర్ బైడెన్ ప్రస్తుతం దక్షిణాఫ్రికాలో ఉండే అవకాశం ఉన్నట్లు అమెరికా అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

**హంటర్‌పై కేసులు..**

2018లో తుపాకీ కొనుగోలు సందర్భంగా ఆయుధ డీలరుకు ఇచ్చిన దరఖాస్తు ఫారంలో హంటర్ తప్పుడు సమాచారం ఇచ్చారు. తాను అక్రమంగా డ్రగ్స్ కొనుగోలు చేయలేదని, వాటికి బానిస కాలేదని, తనవద్ద అక్రమంగా ఆయుధం లేదని వెల్లడించారు. అయితే అది తప్పని తేలింది. అప్పటికే హంటర్ డ్రగ్స్ అక్రమంగా కొనుగోలు చేశారు. కాలిఫోర్నియాలో 1.4 మిలియన్ డాలర్ల పన్ను ఎగవేత ఆరోపణలపై కేసు నమోదైంది.

అక్రమ ఆయుధం కొనుగోలు వ్యవహారంలో హంటర్‌పై నమోదైన కేసులో 2024 జూన్‌లో న్యాయస్థానం ఆయనను దోషిగా తేల్చింది. అమెరికా అధ్యక్ష పీఠం నుంచి దిగిపోయే సమయంలో జో బైడెన్ (జీశీవ దీఱసవఅ) అక్రమ ఆయుధం కొనుగోలు సహా రెండు క్రిమినల్ కేసుల్లో హంటర్‌కు క్షమాభిక్ష ప్రసాదించారు. తన కుమారుడిపై కేసులు రాజకీయ ప్రేరేపితమైనవేనని ఆరోపించారు.

# జగిత్యాల తర్వాత జనంలోకి కేసీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 11 పెన్ పవర్:**
బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ త్వరలో మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రానున్నట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి గ్రామంలోని మాజీ సీఎం కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం లో బీఆర్ఎస్ నేతలుకొప్పుల ఈశ్వర్, ఎల్ రమణ ఆయనతో భేటీ అయ్యారు. అనంత రం ఫామ్‌హౌస్ వద్ద వారు మీడియాతో మాట్లాడారు. ఈనెల 20వ తేదీ లోపే మాజీమంత్రి జీవన్‌రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్ సమ క్షంలోబీఆర్ఎస్‌లో చేరనున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలిసి వెళ్లినట్లు తెలిపారు. జగిత్యాలలో భారీ బహి రంగ సభలో ఈ చేరికలు జరగనున్నాయని, రాష్ట్రంలో రైతు సమస్యలు, ప్రజాసమస్యలపై దృష్టి సారిస్తూ ఈ సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్లీనరీకి ముందే మరిన్ని చేరికలు ఉంటా యన్నారు. కేసీఆర్‌తో కలిసి పనిచేయడానికి జీవన్‌రెడ్డి ముందుకు వచ్చారని,ఆయనకు పార్టీలో తగిన ప్రాధాన్యత కల్పిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.'అన్నా.. నన్ను దేవుడే పంపిండు మీతో కలిసి పని చేయమని' అని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. –బీఆర్ఎస్‌అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌తో ఎర్రవెల్లి నివాసంలో మాజీమంత్రి జీవన్‌రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు. ఎర్రవెల్లి నివా సానికి చేరుకున్న జీవన్‌రెడ్డికి వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్, మాజీమంత్రులు, పార్టీ ముఖ్య నేతలు పుష్పగుచ్ఛాలందించి సాదరంగా ఆహ్వానించారు.కేసీఆర్‌తో కలిసిన సంద ర్భంలో జీవన్‌రెడ్డి భావోద్వేగానికి లోనయ్యారు. నిరంతరం తన నియోజకవర్గం, జిల్లా ప్రజలు, రైతులగురించి ఆలోచన చేసే రైతు నాయకుడు, తెలంగాణ తనానినికి దర్పణంగా నిలిచే మాజీ మంత్రి జీవన్ రెడ్డి., తెలంగాణ సాధకుడు, రైతు బాంధవుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కలయిక సందర్భంగాభావోద్వేగ వాతావరణం నెలకొంది... 'తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవ సరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు..అన్నా. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాల్లకైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా వుంది అన్నా..' అంటూ తన మనసులోని మాటను భావోద్వేగంతో వ్యక్తం చేశారు. జీవన్‌రెడ్డిని అప్యాయంగాదగ్గరికి తీసుకున్న కేసీఆర్ హృద యపూర్వకంగా ఆలింగనం చేసుకొని, దుశ్శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం ఇచ్చి ఆహ్వానించారు. కాసేపు ఇష్టాగోష్టి తర్వాత జీవన్‌రెడ్డి బృందాన్ని లంచ్‌కు కేసీఆర్‌ఆహ్వానించారు. ప్రస్తుతం పీసీసీ అనేది కేవలం సీఎం ఆదేశాలను అమలుచేసే ఒక విభాగంగా మారిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 'పీసీసీ చేసే తప్పులకు చివరకు ఏఐసీసీని నిందించడంసరికాదని హితవు పలికారు. పార్టీ మాత్రమే కాదు, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇప్పుడు తిరోగమనంలో పయనిస్తోందని విశ్లేషించారు. అధికార పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి ఎం దుకు వెళ్తున్నానో మీకే తెలియాలంటూ కాంగ్రెస్ నేతలకు చురకలు అంటించారు.మొదటి సంవత్సరం 2 లక్షల ఉద్యోగాలు అని అన్నారు.. రెండో సంవత్సరం 1 లక్ష ఉద్యోగాలు అని అన్నారు, ఏమైంది? అని ప్రభు త్వాన్ని నిలదీశారు. పదవుల కోసమే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాలంటే తాను ఆరోజే వెళ్ళేవాడినని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చనందుకు, ప్రజల పక్షాన పోరాడేందుకు తాను బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లేందుకు నిర్ణయించు కున్నానని జీవన్‌రెడ్డి తెలిపారు.త్వరలోనే జగిత్యాలలో భారీ బహిరంగ సభ పెట్టి కేసీఆర్ సమక్షంలో తాను బీఆర్ఎస్‌లో చేరుతానని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. దాదాపు 5గంటలపాటు కేసీఆర్‌తో జీవన్‌రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డికి పార్టీలో సముచిత ప్రాధాన్యం ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రావాలని జీవన్‌రెడ్డి ఆహ్వానించగా గులాబీ అధినేత సాను కూలంగా స్పందించారని సమాచారం.

# బీసీ మహిళల ఉప కోటా కోసం ఢిల్లీని గడగడలాడిస్తాం

-3 పేజి తరువాయి
మహిళలకు స్థానం కల్పించకపోవడంపై కేంద్ర ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. బీసీ మహిళలకు ఉప కోటా ఇవ్వకపోవడం అంటే పాలకులకు ఆ వర్గాల పట్ల గౌరవం లేదని అర్థమని, కేంద్రం వెన్నులో వణుకు పుట్టేలా మరోసారి పూలే పుట్టారా అన్నట్లుగా జాగృతి ఆధ్వర్యంలో ఉద్ధృత పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు.పార్లమెంట్‌లో ఈ నెల 16 నుంచి 18వ తేదీ వరకు మహిళా బిల్లుపై జరగనున్న చర్చా సమయంలో తాను స్వయంగా ఢిల్లీకి వెళ్లి వివిధ రాజకీయ పార్టీల నేతలను కలుస్తానని కవిత వెల్లడించారు. కేవలం మెజారిటీ ఉందన్న అహంకారంతో బీసీలకు అన్యాయం చేస్తూ బిల్లును ఆమోదిస్తే ఊరుకునేది లేదని తేల్చిచెప్పారు. మరోవైపు రాష్ట్రంలో పూలే విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న జాప్యాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. అసెంబ్లీ ప్రాంగణంలో పూలే విగ్రహం పెట్టాలని డిమాండ్ చేస్తే... ట్యాంక్ బండ్ వద్ద పెడతామని చెప్పి, ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదని మండిపడ్డారు. కనీసం అంబేద్కర్ జయంతి నాటికైనా ఆ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజన్ల సమస్యలపై కూడా కవిత ఈ సందర్భంగా గళమెత్తారు. వారి క్రమబద్ధీకరణ కోసం జరుగుతున్న పోరాటానికి జాగృతి పూర్తి మద్దతు ఇస్తుందని, కొత్తగూడెంలో జరుగుతున్న ఆందోళనల్లో తమ నాయకులు పాల్గొంటారని ప్రకటించారు. గతంలో ఆర్టిజన్ల వేతనాలు పెంచడంలో జాగృతి కీలక పాత్ర పోషించిందని గుర్తు చేస్తూ, ఇప్పుడు వారిపై ప్రభుత్వం చర్యలకు దిగాలని చూడటం సరికాదన్నారు. పూలే చూపిన సామాజిక న్యాయం బాటలో నడుస్తూ అణగారిన వర్గాల హక్కుల కోసం అహర్నిశలు శ్రమించడమే ఆయనకు ఇచ్చే అసలైన నివాళి అని ఆమె కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## జీవన్ రెడ్డి నిర్ణయం సరికాదు... పునరాలోచించుకోవాలి

-3 పేజి తరువాయి
మహేశ్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. వ్యక్తిగత అసంతృప్తి కంటే పార్టీ సిద్ధాంతాలే ముఖ్యమని, ఇన్నేళ్ల రాజకీయ అనుబంధాన్ని తెంచుకోవడం తనను ఆశ్చర్యానికి గురిచేసిందని పేర్కొన్నారు. పార్టీ వీడినప్పటికీ ఆయనపై తమకు వ్యక్తిగత గౌరవం ఉందని, అయితే ఇప్పటికైనా తన నిర్ణయంపై పునరాలోచించుకోవాలని ఆయన కోరారు. ఒకవేళ జీవన్ రెడ్డి తన మనసు మార్చుకుని వెనక్కి తగ్గితే అది ఆయన రాజకీయ భవిష్యత్తుకు, పార్టీకి మేలు చేస్తుందని అన్నారు. రాజకీయాల్లో ఆవేశం కంటే ఆలోచన ముఖ్యమని, ఆయన తప్పుడు దారిలో వెళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## వైద్యం వికటించి మహిళ మృతి

**-- వికారాబాద్లో విషాదం**

**వికారాబాద్: పెన్ పవర్:** జిల్లా కేంద్రంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన కొత్తకాపు లత అనే మహిళ, వికారాబాద్ పట్టణంలోని బెన్నెట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు.బాధిత కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం, లతను సోమవారం రోజు ఆసుపత్రికి తీసుకువచ్చి గర్భసంచి (బ్రవతీబం) సంబంధిత సమస్యలతో శస్త్రచికిత్స నిర్వహించారు. ఆపరేషన్ అనంతరం పేషెంట్‌పరిస్థితి బాగానే ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు. అయితే, ఈరోజు ఉదయం నుంచి లత ఆరోగ్యం ఒక్కసారిగా విషమించిందని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కొద్దిసేపటికే ఆమె మృతి చెందడం కలకలం రేపింది. ఇక మరోవైపు, కుటుంబ సభ్యులు చెబుతున్న ప్రకారం---లతకు మద్యం (కల్లు) తాగే అలవాటు ఉందని చెప్పగా, వైద్యులు "పేషెంట్కు కల్లు తాగేది ఉండే తాగలేకపోవడంవల్లే పరిస్థితి విషమించింది" అనే వింత సమాధానం ఇచ్చినట్లు ఆరోపిస్తున్నారు. ఈ వ్యాఖ్యలు మరింత వివాదానికి దారి తీసాయి.

# పూలే స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి



**హైదరాబాద్: పెన్ పవర్:** సైనిక్ పురిలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతి వేడుకలలో ఎంపి ఈటల రాజేందర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగ ఈటల మాట్లాడుతూ ఈ దేశం గర్వించే ముద్దుబిడ్డ, ఈ దేశానికే రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ కి గురువుగా, మార్గదర్శకంగా నిలిచిన మహనీయుడు మహాత్మ జ్యోతిబాపూలే అని అన్నారు..పూలే 199వ జయంతి ఉత్సవాలు దేశవ్యాప్తంగా జరుపుకోవడం, ఆయన ఆశయాలను మరోసారి నేమరువేసుకొని, ఆయన త్యాగాలకు స్ఫూర్తి పొంది ఈ తరం మాత్రమే కాదు రాబోయే తరాలు కూడాత్యాగమంటే, ప్రజాహితం కోసం పనిచేయడం అంటే ఏంటో ఆయన జీవితమే ఒక ఆదర్శం. పూలే అడుగుజాడల్లో నడిచిన వారి సతీమణి సావిత్రిబా పూలే మొట్టమొదటగా దేశంలో మహిళలకు చదువు ఉంటేనే సమాజం బాగుపడుతుంది అని నమ్మి... ఆనాటి ఉన్మాదానికి వ్యతిరేకంగా, సనాతన పద్ధతులకు వ్యతిరేకంగా పోరాటం చేసి ఆడపిల్లలకు చదువు చెప్పిన మొట్టమొదటి గురువు సావిత్రిబాయి పూలే.మిలటరీ, స్పేస్, అడ్మినిస్ట్రేషన్, అన్ని రంగాలతో పాటు రాబోతున్న 33% రిజర్వేషన్లలో కూడా సావిత్రిబాపూలే వేసిన పునాది భారతదేశంలోని మహిళ లోకానికి ఎంతో స్ఫూర్తినిచ్చింది. రేపు అసెంబ్లీ, పార్లమెంట్లో కూడా ఈ దేశహితం కోసం జరిగే చట్ట నిర్మాణంలో కూడా మహిళలకు 33% నరేంద్ర మోడీ చేయాలనుకున్న సంకల్పం దానికి పునాది వేసిన మహానాయకురాలు సావిత్రిబాపూలే. 200 ఏళ్ల క్రితం పుట్టిన వీరు భారతదేశానికి వెలుగు, స్ఫూర్తినిచ్చే మహనీయులు కాబట్టి ఆ మహా పురుషులు ఎన్నటికీ మరణించరు... వాళ్ళ ఆశయాలు సజీవంగానే ఉంటాయి. వాళ్ల స్ఫూర్తి ఈ దేశ యువత ఆదర్శంగా తీసుకొని ముందుకి కదలాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబా పూలే కు ఘనమైన నివాళు లర్పిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరెడ్మేట్ మాజీ కార్పొరేటర్ ఉపేందర్ రెడ్డి, మాల్కాజ్గిరి మాజీ కార్పొరేటర్ శ్రవణ్, వినాయకనగర్ మాజీ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి, మౌలాలి మాజీ కార్పొరేటర్ సునీత యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాణిక్ రెడ్డి, గోపు రమణ రెడ్డి, సీనియర్ నాయకులు వి కే మహేష్, మౌలాలి డివిజన్ అధ్యక్షులు శివ, , బుల్లెట్ స్వప్న, , గణేష్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వానికి ప్రాణం పోసిన మహానేత పూలే

**వేములవాడ (ఏప్రిల్ 11): పెన్ పవర్:** సామాజిక సమానత్వానికి ప్రాణం పోసిన మహానేత జ్యోతిబాపూలే అని వేములవాడ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గొంటి శంకర్ అన్నారు.పూలే 199వ జయంతిని పురస్కరించుకొని శనివారం కోర్టులో న్యాయవాదులు పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు.మహిళా విద్యకు పునాది వేసిన మహనీయుడిగా పూలే చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు.నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు గుడిసె సదానందం,పొత్తూరి అనిల్ కుమార్,పెంట రాజు,పార్లపెల్లి అంజయ్య,నక్క దివాకర్,సుంకపాక నవీన్,మారుమొకం అనిల్ కుమార్,వోద్యారపు వేణు కుమార్,గుడిపెల్లి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే ఆదర్శంతో నియోజకవర్గాన్ని సాధిస్తాం



**ఆందోల్, ఏప్రిల్ 11 పెన్ పవర్:**సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకుని, నియోజకవర్గాన్ని సాధించేంతవరకు పోరాడాలని చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ కన్వీనర్ కాటం సంజీవయ్య పిలుపునిచ్చారు. శనివారం పూలే జయంతిని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలోని అంగడి బజారులో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాజిక సమానత్వం కోసం, దేశ చరిత్రలో మొట్టమొదట ప్రజలు నీరాజనాలు అందుకున్న మహోన్నతమైన వ్యక్తి జ్యోతిబాపూలే అని కొనియాడారు.

## వడదెబ్బ బాధితులకు తక్షణ వైద్యం: 108 సిబ్బందికి ఆదేశాలు

**వనపర్తి, ఏప్రిల్ 11 పెన్ పవర్:** వనపర్తి జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో, పానగల్ మండలంలోని 108, 102 అంబులెన్స్ సేవలను జిల్లా మేనేజర్ శ్రీ రత్నమయ్య గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వడదెబ్బ బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించాలని, అనారోగ్యానికి గురైన వారు 108కు కాల్ చేసిన వెంటనే సిబ్బంది స్పందించాలని ఆయన ఆదేశించారు. అంబులెన్స్‌లలో అధిక ఉష్ణోగ్రతను తగ్గించే డ్రాగ్ చిల్లర్, ఐస్ ప్యాక్, అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## పూలే జయంతి: బహుజన నేతల హాజరుతో మహబూబ్ నగర్ లో ఘనంగా వేడుకలు



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 11 పెన్ పవర్: :** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో శనివారం, 11-04-2026 న మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి ఉత్సవాలు పండుగ సాయన్న సామాజిక సేవ సంస్థ, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కృష్ణ ముదిరాజ్, కే శివన్న, సింగిరెడ్డి పరమేశ్వర్ మాదిగ, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ తో పాటు పలువురు బహుజన నాయకులు, కార్యకర్తలు హాజరై పూలేకు నివాళులర్పించారు.

## తమ్మర బండపాలెం జెడ్పీహెచ్‌ఎస్ లో పూలే జయంతి

**కోదాడ, ఏప్రిల్ 11 పెన్ పవర్: :** శనివారం కోదాడ మండలం తమ్మర బండపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు గుడిబోయిన రాజు మాట్లాడుతూ, సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడిగా జ్యోతిరావు పూలేను కొనియాడారు. కుల వివక్ష నిర్మూలన, సామాజిక సమానత్వం, మహిళల విద్యాభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాటం ఆదర్శప్రాయమని అన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి



**సూర్యాపేట, ఏప్రిల్ 11 పెన్ పవర్: :** కోదాడ పట్టణంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగా థియేటర్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఓ ఖీ ఖ ూ మాదిగ కార్మిక శాఖ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే 1848లో బాలికల విద్య కోసం పాఠశాలలు స్థాపించి జ్ఞానాన్ని అందించారని, 1873లో సమానత్వపు హక్కును కల్పించారని కొనియాడారు.

## జ్యోతిరావు పూలే జయంతి: ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు

**హుజూర్‌నగర్, ఏప్రిల్ 11 పెన్ పవర్: :** సూర్యాపేట జిల్లా, కోదాడలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు శనివారం జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పూలే స్త్రీ విద్య వ్యాప్తికి, అణగారిన వర్గాల అభ్యున్నతికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి. రాంబాబు, వి. శ్రీనివాసరావు, రఘువర ప్రసాద్, టి. వీరబాబు, పొట్ట జగన్మోహన్రావు, వీ. జానయ్య, భ్రమరాంబ, నీరజ, తిరుపతమ్మ, సంగమేశ్వర ప్రసాద్, హరిబాబు, పి. రంగారావు, డి.ఎన్. స్వామి తదితరులు పాల్గొన్నారు. సామాజిక సంస్కర్తగా పూలే చేసిన సేవలను స్మరించుకున్నారు.

# సైబరాబాద్ లో మరో టవర్

**హైదరాబాద్, ఏప్రిల్ 11,పెన్ పవర్:** సైబరాబాద్ నగరపాలక సంస్థ కోసం కైత్లాపూర్‌లో రూ.200 కోట్లతో కొత్తగా సమీకృత భవన సముదాయాన్ని నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. 5 ఎకరాల విస్తీర్ణంలో జీ౦8 అంతస్తులతో సైబర్ టవర్స్ తరహాలో ఇది నిర్మాణం కానుంది. ఒకే భవనంలో మున్సిపల్, జలమండలి, రెవెన్యూ, విద్యుత్ శాఖల కార్యాలయాలు కొలువుదీరనున్నాయి. ప్రజలకు పరిపాలనను మరింత సులభతరం చేసేలా ఈ క్యూఆర్ రీజియన్ అభివృద్ధి ప్రణాళిక రూపుదిద్దుకుంది. హైదరాబాద్ నగరం అనగానే అందరికీ ఠక్కున గుర్తొచ్చేది మాదాపూర్‌లోని సైబర్ టవర్స్. ఐటీ విప్లవానికి చిహ్నంగా నిలిచిన ఆ కట్టడం తరహాలోనే.. ఇప్పుడు అత్యాధునిక హంగులతో మరో భారీ భవన సముదాయం నిర్మాణానికి రంగం సిద్ధమైంది. కొత్తగా ఏర్పాటైన సైబరాబాద్ నగరపాలక సంస్థ కోసం ఈ ఐకానిక్ భవనాన్ని నిర్మించబోతున్నారు. ఐటీ కారిడార్‌లో పాలనను మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం ఈ ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ నూతన పరిపాలన భవనం కోసం కైత్లాపూర్‌లోని ఐదెకరాల భూమిని అధికారులు ఎంపిక చేశారు. సుమారు రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఈ భవన నిర్మాణానికి ఇంజినీర్లు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.ప్రస్తుతం సీఎంసీ కార్యాలయం హైటెక్స్‌లోని న్యాక్ భవనంలో కొనసాగుతుండగా.. కమిషనర్ సృజన ఆధ్వర్యంలో నూతన భవన ఆకృతుల రూపకల్పన వేగంగా జరుగుతోంది. ప్రభుత్వ ఆమోదం పొందిన వెంటనే పనులు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వంజీహెచ్ఎంసీని పునర్వ్యవస్థీకరించి జీహెచ్ఎంసీ, సీఎంసీ (సైబరాబాద్), ఎంఎంసీ (మల్కాజిగిరి)లుగా విభజించిన సంగతి తెలిసిందే. సీఎంసీ పరిధిలోకి మణికొండ, నార్సింగి, శేరిలింగంపల్లి నుంచి మేడ్చల్‌వరకు 3 జోన్లు, 16 సర్కిళ్లు వచ్చాయి. ఈ భారీ భవనాన్ని 'జీ౦8' అంతస్తులతో నిర్మించనున్నారు. కేవలం మున్సిపల్ కార్యాలయం మాత్రమే కాకుండా.. ప్రజలకు అన్ని సేవలు ఒకే చోట అందించాలన్నదేప్రభుత్వ లక్ష్యం.ఒకే గొడుగు కింద అన్ని విభాగాలు చేర్చనున్నారు. ఈ సమీకృత భవన సముదాయంలో సీఎంసీ ప్రధాన కార్యాలయంతో పాటు అత్యాధునిక కమాండ్ కంట్రోల్ సెంటర్, జలమండ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం, విద్యుత్, రెవెన్యూ శాఖల విభాగాలు ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు వివిధ పనుల కోసం వేర్వేరు కార్యాలయాలకు తిరిగే అవసరం లేకుండా.. ఒకే భవనంలో అన్నిప్రభుత్వ సేవలు లభించేలా ప్రణాళికలు రూపొందించారు. ఐటీ నగరిలో ఈ కొత్త భవనం మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుందని సైబరాబాద్ నగరపాలక సంస్థ అధికారులు చెబుతున్నారు. త్వరలోనే అందుకుసంబంధించిన పనులు ప్రారంభం అవుతాయని అంటున్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244

## రైతులను కేంద్రం విస్మరించింది

**పాలేరు, ఏప్రిల్ 11 పెన్ పవర్:** కూసుమంచి మండలం మల్లెపల్లిలో శనివారం ఏఐకేఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండి రమేష్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక రైతులను విస్మరించారని ఆయన అన్నారు.

## తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలి:



**డోర్నకల్, ఏప్రిల్ 11 పెన్ పవర్:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణంలో త్రాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఛైర్పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె పట్టణంలోని 6వ వార్డులో పారిశుధ్య పనులను పరిశీలించి, వేసవిలో నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. వార్డుల్లో సమస్యలుంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## మక్కల కొనుగోలులో సిబ్బంది వసూళ్ల పర్వం!

**పరకాల, ఏప్రిల్ 11 పెన్ పవర్:** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని సొసైటీ మక్కల కొనుగోలు కేంద్రంలో అక్రమ వసూళ్లు కొనసాగుతున్నాయి. చాకలి ఐలమ్మ మార్కెట్ యార్డులో సొసైటీ సిబ్బంది రైతుల వద్ద నుంచి బస్తాకు రూ. 2 చొప్పున ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని రైతులు వాపోతున్నారు.

## జనగామలో యాంటీ బయోటిక్స్ పై అవగాహన

**జనగామ, ఏప్రిల్ 11 పెన్ పవర్:**ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా, జనగామ జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ ఆధ్వర్యంలో శనివారం యాంటీబయాటిక్స్ వినియోగంపై భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నెహ్రూ పార్క్ వద్ద ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. నెహ్రూ పార్క్ నుంచి కలెక్టరేట్ వరకు సాగిన ఈ ప్రదర్శనలో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఏసీపీ పండరి చేతన్ నితిన్, మెడికల్ కాలేజీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫూలే సేవలు చిరస్మరణీయమం: కలెక్టర్



**పాలకుర్తి, ఏప్రిల్ 11 పెన్ పవర్:** జనగామ జిల్లా కలెక్టరేట్లో శనివారం మహాత్మా జ్యోతిరావు ఫూలే జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో సమానత్వం, విద్యారంగ విస్తరణకు ఫూలే చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డిపోలో మహాత్మ జ్యోతిరా ఫూలే జయంతి వేడుకలు

**నర్సంపేట, ఏప్రిల్ 11 పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపోలో శనివారం సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి రావు ఫూలే జయంతిని పురస్కరించుకుని డిపో మేనేజర్ ప్రసూన నివాళులర్పించారు. వర్ణ వివక్ష నిర్మూలనకు, దళిత బహుజన మహిళల అభ్యున్నతికి ఫూలే చేసిన కృషి మహోన్నతమైనదని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా లో పర్యటించిన టిపిసిసి అధ్యక్షులు

**ములుగు, ఏప్రిల్ 11 పెన్ పవర్:** ములుగు జిల్లాలో తొలిసారిగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. శనివారం గట్టమ్మ తల్లి వద్ద రాష్ట్ర మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆయనకు స్వాగతం పలికారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం, మహేష్ కుమార్ గౌడ్ బైక్ ర్యాలీతో లీలా గార్డెన్‌కు చేరుకున్నారు. అక్కడ ఆయన జిల్లా నూతన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం

## కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ

**సంగారెడ్డి, ఏప్రిల్ 11 పెన్ పవర్:**సంగారెడ్డిలో కెమిస్ట్ మరియు డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్ వాడకానికి వ్యతిరేకంగా ర్యాలీ జరిగింది. ప్రభుత్వ అతిథి గృహం నుంచి కొత్త బస్టాండ్ వరకు జరిగిన ఈ ర్యాలీలో, డ్రగ్స్ వాడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ప్లకార్డులు ప్రదర్శించారు. అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్, యువత, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# మే 11 నుంచి జనాభా గణన

**హైదరాబాద్, ఏప్రిల్ 11, పెన్ పవర్:** తెలంగాణలో 2027 జనాభా లెక్కల సేకరణ ప్రక్రియకు రంగం సిద్ధమైంది. మే 11వ తేదీ నుంచి ఈ ప్రక్రియ షురూ కానుంది. జూన్ 9, 2026 వరకు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనుంది. ఈ తరహా డిజిటల్ లెక్కింపు విధానం... దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో చేపట్టను న్నట్లు ప్రభుత్వం తెలిపింది.2011 వరకు మాన్యువల్(కాగితాలపై) విధానం ద్వారా జనాభా లెక్కింపు కొనసాగింది. అయితే ఈసారి అందుకు భిన్నంగా 2027 జనాభా లెక్కలను డిజిటల్ విధానంలో నిర్వహిస్తామని తెలంగాణ జనాభా లెక్కల కార్యకలాపాల డైరెక్టర్ భారతి హోలికేరి గురువారం తెలిపారు.మొదటి దశ ప్రక్రియ మే 11 నుండి జూన్ 9 వరకు జరుగుతుందని ఆమె ప్రకటించారు. రెండవ దశ ఫిబ్రవరి 2027 లో జరుగుతుందని తెలిపారు. తెలంగాణల జరిగే ఈ జనాభా లెక్కింపులో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లతో సహా 88,000 మంది

సిబ్బంది పాల్గొంటారని ప్రకటించారు. సుమారు 93,000 నుంచి 94,000 మంది ఉద్యోగులు శిక్షణ పొందుతున్నారని వివరించారు."మునుపటి జనాభా గణనలతో పోలిస్తే ఇది చాలా ప్రత్యేకతను కలిగి ఉంది. మొదటిసారిగా డిజిటల్ మోడ్ లో లెక్కించబోతున్నాము. 2011 జనాభా లెక్కల వరకు గణనలు కాగితం ఆధారితంగా ఉండేవి. సెన్సస్ మేనేజ్ మెంట్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎంఎస్), సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్, హెచ్ ఎల్ వో యాప్ వంటి వివిధ డిజిటల్ సాధనాలు అందుబాటులో ఉన్నాయి. వీటి ద్వారా ప్రతి ఇంటి నుంచి డేటాను సంగ్రహించడానికి ఎన్యూమరేటర్లు ఉంటారు" అని భారతి హోలికేరి తెలిపారు.డిజిటల్ విధానంలో సేకరించబోయే డేటా అత్యంత సురక్షింతగా ఉండనుంది. డేటా అప్లోడ్ అయిన వెంటనే.... అది ఎన్యూమరేటర్ల పరికరాల నుంచి సెంట్రల్ సర్వర్లలోకి వెళ్లిపోతుంది.

ఎలాంటి అనుమానాలకు అవకాశం ఉండదని భారతి హోలికేరి స్పష్టం చేశారు.జనాభా గణనలో భాగంగా నిర్వహించబోయే కులగణనపై కూడా భారతి హోలికేరీ స్పందించారు. మొదటి దశలో



ఇంటి పెద్ద (ఎస్సీ, ఎస్టీ, ఇతరులు) పేరు, కులం సేకరిస్తామన్నారు. రెండవ దశలో ఇతర సభ్యుల కుల వివరాలను సేకరిస్తామని తెలిపారు.జనాభా లెక్కల సమయంలో అడగాల్సిన ప్రశ్నల సంఖ్యపై ఆమె మాట్లాడుతూ.... మొదటి దశ షెడ్యూల్ ను కేంద్రం ఇప్పటికే నోటిఫై చేసిందని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా ఏకరీతిగా ఉన్న 33 ప్రశ్నలు అడుగుతామని ఆమె చెప్పారు.ఏప్రిల్ 16 నుంచి మే 10 వరకు తెలంగాణ ప్రజలకు సెల్ఫ్ ఎన్యూమరేషన్ పోర్టల్ అందుబాటులో ఉంటుంది. పోర్టల్ చాలా యూజర్ ఫ్రెండ్లీ డిజిటల్ టూల్. ఇంటి సందర్శన సమయంలో పోర్టల్ లో పూర్తి చేసిన డేటాను ఎన్యూమరేటర్ లు ధృవీకరిస్తారు. పౌరుల కోసం హెల్ప్ లైన్ అందుబాటులోకి వస్తుంది.మొదటి దశ జనాభా గణన 2026 మే 11న ప్రారంభమై జూన్ 9 వరకు కొనసాగుతుంది. రెండో దశ 2027 ఫిబ్రవరిలో జరుగుతుంది.ప్రజలు తమకు తాముగా నిర్ణీత పోర్టల్‌లో కుటుంబ వివరాలను నమోదు చేసుకోవడాన్ని సెల్ఫ్ ఎన్యూమరేషన్ అంటారు. ఇది ఏప్రిల్ 16 నుంచి మే 10 వరకు అందుబాటులో ఉంటుంది.కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం మొత్తం 33 రకాల ప్రశ్నలను ఎన్యూమరేటర్లు అడుగుతారు. ఇవి దేశవ్యాప్తంగా అందరికీ ఒకేలా ఉంటాయి.అవును. మొదటి దశలో ఇంటి పెద్ద కుల వివరాలను, రెండో దశలో కుటుంబ సభ్యులందరి కుల వివరాలను సేకరిస్తారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 11, పెన్ పవర్:**

విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందించాలని నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే 1 నుంచి 12వ తరగతి విద్యార్థులు పాలు అందిస్తారు.పంపిణీ కోసం రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి(విజయ డెయిరీ)కి మట్నదటి విడతగా.. రూ.120 కోట్ల ఆర్డర్ ఇచ్చింది ప్రభుత్వం. వచ్చే విద్యా సంవత్సరం జూన్‌లో పాఠశాలలు తెరిచేనాటి నుంచి పాలు సరఫరా చేయాలని చెప్పింది. వచ్చే ఏడాది నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వం పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాలు అందనున్నాయి. విద్యార్థులకు పాలు పంపిణీ చేయాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ బాధ్యతలు విజయ డెయిరీకి అప్పగించాలని ఆదేశాలు ఇచ్చారు.ఒకటో తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు ఉదయంపూట బ్రేక్ ఫాస్ట్‌తోపాటుగా పాలను అందజేయనున్నారు. విద్యార్థుల్లో రక్తహీనతను తగ్గించడం, వారికి పౌష్టికాహార లోపాన్ని నివారించాలని ప్రభుత్వం అనుకుంటోంది. అందులో భాగంగా ఈ పథకాన్ని తీసుకొస్తుంది.జూన్ నెలలో విద్యాసంస్థలు పున:ప్రారంభం అయ్యే సమయానికి ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విద్యాశాఖ అనుకుంటోంది. రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఈ పథకం లబ్ధి చేకూరుస్తుంది.ఈ పథకం అమలులో భాగంగా పాల సరఫరా బాధ్యతను ప్రభుత్వ రంగ సంస్థ అయిన విజయ డెయిరీకి అప్పగించారు. ఇందుకు రూ.120 కోట్ల విలువైన భారీ ఆర్డర్‌ను ప్రభుత్వం కేటాయించింది. పాలు త్వరగా పాడవకుండా ఉండేందుకు, పంపిణీ సులభతరం చేయడానికి 150–200 ఎంఎల్ టెట్రా ప్యాకెట్లను సిద్ధం చేయనున్నారు.జూన్ వరకు ఈ ప్యాకెట్లను స్కూళ్లకు చేర్చడానికి డెయిరీ అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీనితో విద్యార్థులకు నాణ్యమైన పాలు అందుతాయనే నమ్మకం వ్యక్తం అవుతోంది.విద్యార్థులకు అందించే ఆహారంలో వైవిధ్యాన్ని, పోషక విలువలను సమపాళ్లలో అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక మెనూను రూపొందించింది. ఇందులో భాగంగా.. వారానికి మూడు రోజులు పాలను, మిగిలిన మూడు రోజులపాటు రాగి జావను పంపిణీ చేస్తారు. రాగి జావలో కాల్షియం,ఐరన్ అధికంగా ఉండటం వలన విద్యార్థులకు ఇది ఎక్కువగా ఉపయోగపడుతుంది. మధ్యాహ్నం భోజనం, ఉదయం పూట పౌష్టికాహారంతో విద్యార్థుల ఎదుగుదల బాగుంటుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాదు పాఠశాలల్లో హాజరుశాతం పెరగుతుందని అధికారులు చెబుతున్నారు.

# పొంగులేటి ఉక్కిరిబిక్కిరి



**హైదరాబాద్, ఖమ్మం ఏప్రిల్ 11, పెన్ పవర్:**

తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య అవినీతి అస్త్రాల యుద్ధం పతాక స్థాయికి చేరింది. గత కొన్ని రోజులుగా బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా హరీష్ రావు, కేటీఆర్, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని లక్ష్యంగా చేసుకుని చేస్తున్న ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలను తిప్పికొట్టడంలో కాంగ్రెస్ మంత్రుల స్పందన కేవలం డిఫెన్సివ్ గా మాత్రమే ఉందని, బలమైన కౌంటర్ ఇవ్వడంలో వారు వెనుకబడిపోతున్నారనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు వ్యూహాత్మకంగా మంత్రి పొంగులేటిని ముందు పెట్టి ప్రభుత్వంపై విరుచుకుపడుతున్నారు. ప్రధానంగా నాదర్‌గుల్ భూముల్లో 7,000 కోట్ల కుంభకోణం జరిగిందని, ఇందులో మంత్రి కుటుంబానికి చెందిన సంస్థల ప్రమేయం ఉందని హరీష్ రావు ఆరోపించారు. దీనికి తోడు రాఘవ కన్స్ట్రక్షన్స్ ద్వారా అక్రమ మైనింగ్ సాగిస్తున్నారని, కొండగల్ లిఫ్ట్ ఇరిగేషన్ కాంట్రాక్టుల్లో అక్రమాలు జరిగాయని కేటీఆర్ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ ఆరోపణలు కేవలం ఒక మంత్రికి పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కూడా ఈ వివాదాల్లోకి లాగుతూ బీఆర్ఎస్ మైలేజ్ పొందుతోంది.బీఆర్ఎస్ చేస్తున్న నిర్దిష్టమైన ఆరోపణలకు కాంగ్రెస్ మంత్రులు ఇస్తున్న సమాధానాలు చాలా బలహీనంగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి , ఇతర మంత్రులు ఈ ఆరోపణలను నిరాధారమైనవి అని కొట్టిపారేసినప్పటికీ, ప్రజల్లోకి బలమైన సంకేతం పంపడంలో విఫలమయ్యారన్న అంచనాలు వస్తున్నాయి. గత 10 ఏళ్లలో బీఆర్ఎస్ చేసిన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికే ఈ ఆరోపణలు చేస్తున్నారు అనే ఒకే మాటను వారు పదే పదే చెబుతున్నారు. దీనివల్ల ప్రస్తుత ఆరోపణలపై స్పష్టత ఇవ్వడం కంటే, పాత విషయాలను తోడటంపైనే వారు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు.బీఆర్ఎస్ నాయకత్వం ఒక టీమ్‌గా విరుచుకుపడుతుంటే, కాంగ్రెస్ వైపు నుండి కేవలం పొంగులేటి మాత్రమే సమాధానం చెప్పాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఇతర కీలక మంత్రులు ఈ వివాదాల జోలికి వెళ్లకపోవడం లేదా అరకొరగా స్పందించడం వల్ల ప్రభుత్వం డిఫెన్స్ లో పడిపోయిందనే భావన కలుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారంలో ఉండటం, ఇక్కడ మంత్రుల మధ్య సరైన సమన్వయం లేకపోవడంతో బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలు ప్రజల మెదళ్లలోకి బలంగా వెళ్తున్నాయి. మైనింగ్ ఆదాయంపై బీఆర్ఎస్ లేవనెత్తిన సాంకేతిక అంశాలకు ప్రభుత్వం నుండి పక్కాగా సమాధానం రావడం లేదు. ఇసుక ధరలు పెరిగాయని, ఆదాయం ఎందుకు తగ్గింది? అనే ప్రశ్నలకు మంత్రులు సమాధానం చెప్పలేక, దానిని చిన్న విషయం గా కొట్టిపారేయడం విమర్శలకు తావిస్తోంది. సీఐడీ విచారణకు ఆదేశించామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, సిట్టింగ్ మినిస్టర్‌పై సీఐడీ విచారణ ఎలా నిష్పక్షపాతంగా జరుగుతుంది అనే ప్రతిపక్షాల ప్రశ్నకు మంత్రుల దగ్గర గట్టి సమాధానం లేదు.రాజకీయంగా బీఆర్ఎస్ ఇప్పుడు అటాకింగ్ మోడ్‌లో ఉంది. కాంగ్రెస్ మంత్రులు కేవలం ఆరోపణలు నిరూపించండి.. నేను రాజీనామా చేస్తా వంటి పాత డైలాగులతో కాకుండా, డేటా, డాక్యుమెంట్లతో కూడిన కౌంటర్ ఇవ్వాల్సిన అవసరం ఉందని భావిస్తున్నారు. లేకపోతే, ఈ అవినీతి ముద్ర ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. ముఖ్యంగా పాలనలో పారదర్శకత ఉందని చెప్పుకుంటున్న కాంగ్రెస్, ఇలాంటి ఆరోపణల సమయంలో మరింత వేగంగా ,బలంగా స్పందించకపోతే ప్రజల్లో అనుమానాలు పెరిగే ప్రమాదం ఉందని అనుకోవచ్చు.

# సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 11:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడు, సమసమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే అని సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు మహాత్మ జ్యోతి రావు పూలే 199వ జయంతి పురస్కరించుకొని శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు తొలుత గార్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూమహరాష్ట్ర కు చెందిన పూలే వెనుకబడిన మాలి కులానికి చెందిన పూలే కుల కట్టుబాట్లు కారణంగా చిన్న నాటి నుండే అవమానాలు ఎదుర్కొన్నాడని బ్రాహ్మణ

కులానికి చెందిన మిత్రుడు పెళ్ళి కి హజరైన పూలే కులం పేరుతో గెంటివేయబడిన పూలే అవమానం తో కుల అధిపత్యాన్ని నిర్మూలించడానికి అవిశ్రాంత పోరాటం చేశారని .మెజారిటీగా ఉన్న నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుండి విముక్తి చేయడంతో పాటు రైతులు, కూలీల హక్కుల కొరకు సంఘటిత పరిచారని అన్నారు.మెజారిటీ వర్గాల ను ఆర్థికంగా, సామాజికంగా అణచివేసిన స్వార్థపర వర్గాల దోపిడీ ని జీవితాంతం ఎదురించిన



మహనీయులు పూలే అని అయన నడిపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం అని ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాగం లోకేష్ సిపిఐ పార్టీ నాయకులు వెంకటేష్ సక్రు రాంబాబు భరత్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ విగ్రహ పునః ప్రతిష్ట



**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 11:** గార్ల మండలం మర్రిగూడెం పంచాయతీలోని తిర్లాపురం గ్రామంలో శనివారం ముత్యాలమ్మ విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమాలను గ్రామస్తులు కనుల పండువగా నిర్వహించారు. తొలుత వేద పండితులు శ్రీ రామశాస్త్రి ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణల మధ్య పూర్ణాహుతి, హోమబలి హరణ, కార్యక్రమాలతో పాటుగా గ్రామ దేవతా మూర్తులకు ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు. నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరీ మండల రాము గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ జర్పుల లచ్చరాం నాయక్ జర్పుల వృద్ధి నాయక్ గుడిపొండర్ రాజేందర్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు ఎనుముల గంగ లు పాల్గొని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు గ్రామంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారిని వేడుకున్నారు అనంతరం ఈ సందర్భంగా గ్రామంలో భక్తులకు మహా అన్నదానం నిర్వహించారు

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు మహిళలు యువకులు తదితరులు ఉన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



**ఖమ్మం, రూరల్ పెన్ పవర్, ఏప్రిల్ 11:** వరంగల్ క్రాస్ రోడ్డు ఆటోనగర్ నుంచి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు మంత్రి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీలోని 32 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.58.95 కోట్లు కేటాయించిందన్నారు. ఆటోనగర్ మీదుగా సాగే ఈ రహదారి పూర్తయితే రవాణా కష్టాలు తీరుతాయని పేర్కొన్నారుఈ రోజు ఏదులాపురం మున్సిపాలిటీ పర్యటనలో భాగంగా 64 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు, అలాగే 227 మంది లబ్ధిదారులకు ?70.42 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పంపిణీ చేశారు. నిరుపేదల సంక్షేమానికి, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రజాప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఈ సందర్భంగా మంత్రి గారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు,. భూక్య సురేష్ నాయక్ . కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# టూరిస్ట్ స్పాట్ గా కర్రెగుట్ట

**వరంగల్, ఏప్రిల్ 11, పెన్ పవర్:**
ములుగు జిల్లాలోని కర్రెగుట్టలు అంటే.. మావోయిస్టులకు కేరాఫ్ అడ్రస్గా ఉండేది. కీలక నేతలు ఇక్కడ తలదాచుకునేవారు. కానీ ఇప్పుడు ఈ ప్రాంతం బలగాల చేతుల్లోకి వచ్చేసింది. ప్రభుత్వం కూడా దీనిని ఎకో టూరిజం హబ్గా మార్చాలని భావిస్తోంది. మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. మావోయిస్టుల ఉనికి తెలంగాణలో లేదన్నారు.అపారమైన అటవీ సంపదతో, సుందరమైన సహజ సౌందర్యానికి ప్రసిద్ధి చెందిన కర్రెగుట్టల ప్రాంతాన్ని ప్రముఖ పర్యాటక కేంద్రంగా మార్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పర్యటించే పర్యాటకులకు పూర్తి భద్రత కల్పించే లక్ష్యంతో పామునూరు ప్రత్యేక పోలీస్ అవుట్పోస్ట్ నిర్మాణానికి శంకుస్థాపన కూడా జరిగింది.పామునూరు ఆపరేటింగ్ బేస్ సమీపంలో ఇంటర్ ఏజెన్సీ కో-ఆర్డినేషన్ సెంటర్, పోలీస్ ఔట్ పోస్ట్ నిర్మాణానికి పోలీసు అధికారులతో కలిసి డీజీపీ శంకుస్థాపన చేశారు. మురుమూరు నుంచి పామునూరుకు, అక్కడి నుంచి తడపల అనే ప్రాంతానికి 13 కిలోమీటర్ల రహదారి నిర్మాణం కూడా జరుగుతోంది.కర్రెగుట్టల ప్రాంతంలో మావోయిస్టుల ప్రభావం ఇప్పుడు లేదని డీజీపీ పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ ఆదివాసీ సమాజానికి అండగా నిలుస్తూ, వారి సామాజిక, ఆర్థిక ఉన్నతికి కృషి చేస్తాయని తెలిపారు.కర్రెగుట్టలు ప్రాంతం వంటి కొండ ప్రాంతాలలో వ్యూహాత్మక స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవడానికి, అలాగే ఆ ప్రాంతం మావోయిస్టు కార్యకలాపాల రహితంగా ఉండేలా చూసుకోవడానికి రాష్ట్ర పోలీసు, సీఆర్పీఎఫ్ బలగాల మధ్య నిరంతర సమన్వయం అత్యవసరం అని డీజీపీ శివధర్ రెడ్డి నొక్కి చెప్పారు.అంతేకాదు పామునూరు గుట్టల మీద నివసిస్తున్న ఏడు ఆదివాసీ కుటుంబాలకు బియ్యం, నిత్యావసర వస్తువులతోపాటుగా రవాణా కోసం ఆటోలను, బైకులను కూడా పోలీస్ శాఖ పంపిణీ చేసింది. ఇక వారికి పట్టణాలకు, గ్రామానికి

మధ్య కనెక్టివిటీ పెరుగుతుంది.ఇక మట్నత్తానికి తెలంగాణలో నక్సలిజం లేదని డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. కర్రెగుట్టలు ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా మార్చేందుకు ప్రభుత్వం కూడా ఆలోచనలు చేస్తోంది. ఏదైనా ఏజెన్సీకి టూరిజం స్పాట్గా అభివృద్ధి చేయాలని బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంది. నైట్ స్టేలు, హోటళ్లులాంటివి కూడా రావొచ్చు. ఆంధ్రప్రదేశ్లోని మారేడుమిల్లి తరహాలో టూరిజం స్పాట్గా చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# జామా మసీద్ నూతన కమిటీ ఎన్నిక





**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 11:** గార్ల మండల కేంద్రంలోని స్థానిక జామా మసీదు ముస్లిం మైనార్టీ గ్రామ కమిటీని ఆదివారం మసీదులో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు నూతన కమిటీ అధ్యక్షుడిగా షేక్ బుడాన్ ఉపాధ్యక్షులుగా యాకుబ్ పాషా ఎండి సలీం ఎండి షబ్బీర్ ఖాన్ పఠాన్ ఇమ్రాన్ ప్రధాన కార్యదర్శిగా ఎండి రహీం ఖాన్ సహాయ కార్యదర్శులుగా షేక్ మౌలానా షేక్ మదార్ షేక్ పాషా షేక్ మౌలానా కార్యదర్శులుగా షేక్ అక్బర్ బాషా ఎండి ఈ జాజ్ ఎండి అబ్దుల్ వదూద్ ఎండి జాన్ ఖాన్ ఎస్.కె మునీర్ ఎస్.కె షరీఫ్ కోశాధికారిగా ఎండి జుల్ఫికర్ అలీ గౌరవ సలహాదారులుగా ఎండి ఖదీర్ బాబా ఎండి హకీమ్ ఎండి అబ్దుల్ ఖదీర్ ఎండి జిలాని ఎండి అబ్దుల్ సత్తార్ షేక్ యాకుబ్ జానీ పఠాన్ బలే షాహిద్ ఖాన్ పఠాన్ మీరా కార్యవర్గ సభ్యులుగా అఫ్జల్ బేక్ అక్బర్ ఖదీర్ యాకుబ్ పాషా జబ్బార్ ఉస్మాన్ బాజీ సమీర్ మోహిన్ మోహిద్దిన్ వాజిద్ అన్వర్ పాషా యాకుబ్ పాషా బబ్లు షారుక్ సల్మాన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జామ మసీద్ అభివృద్ధికి మా షాయశక్తుల కృషి చేస్తామని ఈ ఎన్నికకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్ష కార్యదర్శులను సన్మానించి అభినందనలు తెలిపారు.

# కాళేశ్వరం రిపేర్లు... సవాలే..



**కరీంనగర్, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా కాళేశ్వరం ప్రాజెక్టు గు రించి చర్చనీయాంశంగా మారింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో సమయమే ప్రస్తుతం అదిపెద్ద సవాల్గా మారింది. వరదల సీజన్ వేగంగా దగ్గరపడుతున్న నేపథ్యంలో, పరిమిత గడువులోనే విస్తృత స్థాయి మరమ్మతులు పూర్తి చేయాల్సిన పరిస్థితి అధికారుల ముందుంది. ఒకవైపు దెబ్బతిన్న బరాజ్లు, పంప్ హౌస్లో సాంకేతిక సమస్యలు, మరోవైపు క్లిష్టమైన ఇంజినీరింగ్ పనులు.. ఈ రెండింటినీ సమాంతరంగా పూర్తి చేయడం పెద్ద పరీక్షగా మారింది.అయితే ప్రాజెక్టులోని బరాజ్ల కుంగుబాటు కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో చుక్క నీరు కూడా ఎత్తిపోయని విషయం తెలిసిందే. తాజాగా సీఎం రేవం త్రెడ్డి, మంత్రి ఉత్తమ్కుమార్రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతుల పురోగతిపై సమీక్షించిన నేపథ్యంలో ప్రాజెక్టు వినియోగంలోకి రావడంపై ఆసక్తి నెలకొంది.కానీ రాబోయే రెండు, మూడు నెలల్లో వానాకాలం సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మరమ్మతులు గడువులో పూర్తవుతాయా అన్న ఉత్కంఠ రాష్ట్రవ్యాప్తంగా నెలకొంది. నిర్ణీత గడువులోగా మరమ్మతు పనులు పూర్తి కావడంపై సాగునీటి నిపుణులు సైతం అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇలాంటి కీలక సమయం లో ప్రాజెక్టు పనులను యుద్ధ ప్రాతిపదికన వేగవంతం చేయాలని సీఎం రేవంత్రెడ్డి స్పష్టమైన ఆదేశాలు జారీ చేయడంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి.ఇదిలా ఉండగా మరోవైపు నిర్మాణ సంస్థలు పునరుద్ధరణ పనులకు ముం దుకు వస్తాయా అన్న సందిగ్ధత కూడా తెరపైకి వస్తుంది. గతంలో ఎదురైన సాంకేతిక లోపాలు, ఇప్పటికే కాళేశ్వరం నీళ్లు అందక లక్షల ఎకరాల సాగు అనిశ్చితిలో పడిన నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్ కీలకంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువులోగా, వరదలు రాకముందే ఈ మరమ్మతులు పూర్తైతేనే రైతులకు ఊరట, లేకపోతే వ్యవసాయ రంగానికి మరో పెద్దదెబ్బ తప్పదనే భావన మరింత బలపడుతోంది.కాళేశ్వరం ప్రాజెక్ట్పై సీఎం రేవంత్రెడ్డి తాజా సమీక్ష, పనులు వేగవంతం చేయాలన్న కఠిన ఆదేశాలతో రైతుల్లో మళ్లీ ఆశ లు చిగురిస్తున్నా యి. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో లక్షల ఎకరాల సాగు పూర్తిగా ఈ ప్రాజెక్ట్పై ఆధారపడటంతో, మరమ్మతులు త్వరగా పూర్తై నీటి సరఫరా పునరుద్ధరించే నమ్మకం రైతాంగంలో కొంత ఊరటనిస్తోంది. గతంలో ఈ ప్రాజెక్ట్ ద్వారా సాగునీరు అందిన సమయంలో పంటల దిగుబడులు పెరిగిన అనుభవం రైతులకు ఉన్నందున ఈసారి కూడా అదే పరిస్థితి తిరిగి వస్తుందన్న ఆశ స్పష్టంగా కనిపిస్తోంది.అయితే ఈ ఆశలతోపాటు ఆందోళ నకర పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయి. గతం లో మేడిగడ్డ వంటి కీలక భాగాల్లో తలెత్తిన సాం కేతిక లోపాలు, మరమ్మతుల్లో జరిగిన ఆలస్యం రైతుల విశ్వాసాన్ని దెబ్బతీశాయి. ఇప్పటికీ పూర్తిస్థాయి పునరుద్ధరణపై స్పష్టత లేకపోవడం, ప నుల పురోగతిపై అధికారికంగా వెల్లడయ్యే వివరాలు పరిమితంగా ఉండటం రైతుల్లో అనుమా నాలను పెంచుతోంది. ఈసారి నిజంగా గడువులో పూర్తవుతాయా? అనే ప్రశ్న గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది.కాళేశ్వరం ప్రాజెక్ట్ పునరుద్ధరణలో నిర్మాణ సంస్థల స్పందన అత్యంత కీలకంగా మారింది. భారీస్థాయిలో సాంకేతిక మరమ్మతులు, నిర్మాణపరమైన పనులు అవసరమవుతున్న నేపథ్యం లో సంస్థలు ముందుకు వస్తాయా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా నిలిచింది. గతంలో

ఎదురైన సాంకేతిక సమస్యలు, ప్రాజెక్ట్పై ఏర్పడిన ప్రతిష్ఠాత్మక ఒత్తిడి, ఆర్థిక లావాదేవీల అనిశ్చితి కలిసి కాంట్రాక్టర్లలో అభద్రతాభావం నెలకొంది.ముఖ్యంగా మేడిగడ్డ వంటి కీలక నిర్మాణాల్లో లోపాలు బయటపడిన తర్వాత, మరమ్మతులు సాధారణ పనులు కాకుండా అత్యంత క్లిష్టమైన ఇంజినీరింగ్ సవాళ్లుగా మారాయి. ఇలాంటి పనులకు నైపుణ్యం ఉన్న సంస్థలు మాత్రమే ముందుకు రావాల్సి ఉండగా, వాటి సంఖ్య పరిమితంగా ఉండటం కూడా ఒక సమస్యగా మారింది. ఇక చెల్లింపుల విషయంలో అస్పష్టత, గ్యారంటీలు, అదనపు ఖర్చుల భారం ఎవరు భరిస్తారు? అన్న అంశాలు కూడా కీలకంగా మారాయి.ప్రభుత్వం ప్రత్యేక ప్యాకేజీలు, ప్రోత్సాహకాలు ప్రకటిస్తేనే సంస్థలు ముందుకు వచ్చే అవ కాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. లేకపోతే టెండర్ ప్రక్రియ ఆలస్యం కావడం, పనులు ప్రారంభం కావడంలో జాప్యం ఏర్పడే ప్రమాదం ఉంది. దీంతో కాళేశ్వరం పునరుద్ధరణలో సాంకేతిక అంశాలకంటే నిర్మాణ సంస్థల భాగస్వామ్యం ఇప్పుడు అత్యంత కీలకంగా మారింది. పనుల ప్రణాళిక, టెండర్లు, నిర్మాణ సంస్థల ఎంపిక, యంత్రాంగం సమీకరణ వంటి ప్రతి దశలో ఆలస్యం జరిగే అవకాశాలు ఉండటంతో గడువు మరింత కఠినంగా మారుతోంది. ముఖ్యంగా భారీస్థాయి నిర్మాణాల మరమ్మతులకు సాధారణంగా ఎక్కువ సమయం అవసరం ఉండగా, ఇప్పుడు మాత్రం కొద్ది నెలల్లోనే పూర్తి చేయాల్సిన ఒత్తిడి ఏర్పడింది. ఇక ముందస్తు వర్షాలు లేదా అనుకోని వరదలు వస్తే పనులకు అంతరాయం కలిగే ప్రమాదం ఉంది. మరోవైపు అధికారులు రోజువారీ మానిటరింగ్, ప్రత్యేక బృందాల ఏర్పాటు, నిపుణుల పర్యవేక్షణ వంటి చర్యలు గడువుపై ప్రభావం చూపనున్నాయి.కాళేశ్వరం ప్రాజెక్ట్లో నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా సుమారు 8 లక్షల ఎకరాల సాగుభూమి భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారింది. ఈ ప్రాజెక్ట్పై ఆధారపడిన ఉత్తర తెలంగాణ జిల్లాల్లో పంటల సాగు పెద్దఎత్తున ప్రభావితమవుతోంది. నీటి సరఫరా నిలిచిపోవ డంతో రైతులు ఏ పంట వేయాలన్న దానిపై స్పష్టత లేక గందరగోళంలో పడుతున్నారు.ఇప్పటికే రాబోయే సాగు సీజన్ దృష్ట్యా రైతులు ప్రణాళికలు సి ద్ధం చేసుకోవాల్సిన సమయంలో, నీటి లభ్యతపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. కొందరు రైతులు తక్కువ నీటితో పెరిగే పంటల వైపు మళ్లుతుండగా, మరికొందరు పూర్తి గా సాగును వాయిదా వేసే పరిస్థితి కనిపిస్తోంది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై ప్రత్యక్ష ప్రభావం చూపే అవకాశం ఉంది.

# లక్షెట్టిపేట నియోజకవర్గం కోసం ఐక్యంగా పోరాడాలి

**మంచిర్యాల, ఏప్రిల్ 11 పెన్ పవర్:** లక్షెట్టిపేట నియోజకవర్గాన్ని సాధించుకోవడానికి అన్ని మండలాల ప్రజలు, నాయకులు కలిసికట్టుగా ఉద్యమించాలని లక్షెట్టిపేట నియోజకవర్గ జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం లక్షెట్టిపేట విశ్రాంతి భవన ఆవరణలో జరిగిన నియోజకవర్గ పునర్విభజన జేఏసీ కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం, హాజీపూర్ మండలాల నాయకులు, ప్రజలు ఐక్యంగా ఉండి, నియోజకవర్గం సాధించే వరకు నిరంతరం పోరాటం కొనసాగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్, లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు ఎంఆర్‌పీఎస్ పిలుపు

**బెల్లంపల్లి, ఏప్రిల్ 11 పెన్ పవర్: :** ఏప్రిల్ 14న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా దండేపల్లి మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించాలని నిర్ణయించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని, ఆయన ఆశయాలను స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. భారీ బైక్ ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విగ్రహాల వద్ద నివాళులర్పించడం ద్వారా సామాజిక న్యాయం, సమానత్వం ప్రాముఖ్యతను చాటిచెప్పాలని కోరుతూ, మంచిర్యాల జిల్లాలోని ప్రతి గ్రామంలోనూ ఈ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానం అందించారు.

## మాలీ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి వేడుకలు

**ఆసిఫాబాద్, ఏప్రిల్ 11 పెన్ పవర్:** ఇకొమురం భీం జిల్లాలోని ముత్తంపేట్ గ్రామంలో శనివారం మాలీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ కూడలిలోని పూలే విగ్రహానికి నాయకులు పూలమాలలు అర్పించి నివాళులు సమర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెండా ఆవిష్కరించి, పూలే ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. వసంత్ రావు మాలీలను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదే నాందేవ్, ఆదే శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఆదే రామకృష్ణ, దుర్గం వెంకటేష్, మోర్లే వేణు, మోర్లే రాము, లెండుగూరె శంకర్, సెండే శ్రీనివాస్, ఆదే మల్లయ్య, ఆదే నారాయణ, నీకురే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాలి సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి ఘనంగా



**సిర్పూర్, ఏప్రిల్ 11 పెన్ పవర్:** కొమరంభీం జిల్లా, ఆసిఫాబాద్‌లోని వాంకిడి మండలంలోని లంజనివీర గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే 200వ జయంతిని రాష్ట్ర మాలి సంఘం ఉపాధ్యక్షులు గురుణుల నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విట్టల్, మాలి సంఘం నాయకులు, గ్రామ పటేల్ వడై రవీందర్, గ్రామ అధ్యక్షులు శుభం దివాకర్, ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు

**చెన్నూరు, ఏప్రిల్ 11 పెన్ పవర్:** కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని కోసిని వద్ద మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పద్మశాలి సేవా సంఘం నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పూలే బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడి సామాజిక సమానత్వానికి కృషి చేసిన మహనీయుడని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో దాసరి వెంకటేష్, కొంగ సంపత్ కుమార్, గడదాసు నారాయణ, వంగరి రవి కుమార్, పడాల రాజయ్య, పోట్లబట్టిని సదానందం, గడదాసు శంకరయ్య, దాసరి నారాయణ, చిందం అశోక్, గుండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 20 న కేసీఆర్ బహిరంగ సభ



**జగిత్యాల, ఏప్రిల్ 11 పెన్ పవర్: :** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 20న సాయంత్రం 5 గంటలకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని మోతే రోడ్డులో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకోనున్నట్లు సమాచారం. సభ ఏర్పాట్లను పరిశీలించేందుకు జీవన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ నేతలతో కలిసి వివిధ ప్రదేశాలను శనివారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, లోక్ బాపు రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు.

## ప్రాణాలకు తెగించి గంజాయి స్మగ్లర్‌ను పట్టుకున్న పోలీస్

**కోరుట్ల, ఏప్రిల్ 11 పెన్ పవర్:** జగిత్యాల జిల్లా కోరుట్లలో సినిమా సన్నివేశాన్ని తలపించేలా ఓ ఘటన చోటు చేసుకుంది. గంజాయి స్మగ్లర్ యాసిన్‌ను కానిస్టేబుల్ ప్రణయ్ సినిమా స్టైల్‌లో పట్టుకున్నారు. స్థానిక యువకుడి సహకారంతో యాసిన్‌పై నిఘా పెట్టి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పారిపోనివ్వకుండా కాళ్ల మధ్యలో గట్టిగా పట్టుకున్నారు. నిందితుడు దాడి చేసినప్పటికీ పట్టించుకోలేదు. స్థానిక పోలీసులు వచ్చి యాసిన్‌ను అదుపులోకి తీసుకున్నారు.

# మహాత్మా జ్యోతిబా పూలేకు ఘన నివాళులు

**ధర్మపురి, ఏప్రిల్ 11( పెన్ పవర్:** సంఘ సంస్కర్త, విద్యావేత్త, రచయిత మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా శనివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తుల ఉమా, జిల్లా బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు వేంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు



**నాంపల్లి, ఏప్రిల్ 11 పెన్ పవర్: :** శనివారం నాంపల్లి గాంధీ భవన్‌లో టీపీసీసీ ఓబీసీ విభాగం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్య ముఖ్య అతిథిగా పాల్గొని, పూలే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కన్వీనర్లు డా. కేతూరి వెంకటేశ్, డా. జూలూరు ధనలక్ష్మి కూడా హాజరయ్యారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# అంతరిక్షయానంలో ఇండియా రికార్డుల వెల్లువ

అంతరిక్ష విజ్ఞాన రంగంలో భారత్ సాధిస్తున్న ప్రగతి కేవలం ప్రయోగాలకు పరిమితం కాకుండా, ప్రపంచ యవనికపై ఒక అగ్రగామి శక్తిగా మన దేశాన్ని నిలబెడుతోంది. ఏప్రిల్ 12 "అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవం" సందర్భంగా, మానవాళి సాధించిన అద్భుతాలను గుర్తుచేసుకుంటూనే, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రయాణాన్ని, దాని వెనుక ఉన్న కృషిని విశ్లేషించుకోవడం సముచితం. 1961 ఏప్రిల్ 12న సోవియట్ యూనియన్‌కు చెందిన యూరీ గగారిన్ 'వోస్టోక్-1' నౌకలో భూకక్ష్యలోకి ప్రవేశించి, అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి మానవుడిగా చరిత్ర సృష్టించారు. ఈ చారిత్రాత్మక ఘట్టానికి 50 ఏళ్లు నిండిన సందర్భంగా, 2011లో ఐక్యరాజ్య సమితి ఏప్రిల్ 12ను అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవంగా ప్రకటించింది. ఈ నేపథ్యం ప్రపంచానికి ఒక ఎత్తయితే, భారత్ సున్నా నుండి శిఖరానికి చేరుకున్న వైనం మరో అద్భుత చరిత్ర. భారత అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ దూరదృష్టి నేడు భారత్‌ను అంతరిక్ష దిగ్గజంగా మార్చింది. 1957లో రష్యా 'స్పుత్నిక్' ప్రయోగించినప్పుడు, అంతరిక్ష పరిజ్ఞానం కేవలం విలాసం కాదని, దేశాభివృద్ధికి అదొక అవసరమని సారాభాయ్ గుర్తించారు. హోమీ బాభా సహకారంతో 1962లో 'ఇన్కోస్పార్' (ఎఔఅూఖంఫీ) ఏర్పాటు కావడం, కేరళలోని తుంబాలో ఒక చర్చి ప్రాంగణంలో రాకెట్ ప్రయోగాలు మొదలుపెట్టడం భారత అంతరిక్ష గాథలో అత్యంత స్ఫూర్తిదాయకమైన ఘట్టాలు. సైకిళ్లపై రాకెట్ విడిభాగాలను, ఎడ్ల బండ్లపై ఉపగ్రహాలను తీసుకెళ్లిన రోజుల నుండి నేడు ప్రపంచ దేశాల ఉపగ్రహాలను అతి తక్కువ ఖర్చుతో కక్ష్యలోకి చేర్చే స్థాయికి మనం ఎదిగాం. 1975 ఏప్రిల్ 19న మన తొలి ఉపగ్రహం 'ఆర్యభట్ట'ను సోవియట్ యూనియన్ సహాయంతో ప్రయోగించిన భారత్ ప్రపంచ రికార్డులను సృష్టిస్తోంది.

భారత అంతరిక్ష రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన వ్యవస్థలలో 'ఇన్‌శాట్' (ఎఔాయి) శ్రేణి ప్రధానమైనది. 1983లో ప్రారంభమైన ఈ వ్యవస్థ ఆసియా-పసిఫిక్ ప్రాంతంలోనే అతిపెద్ద సమాచార ఉపగ్రహ వ్యవస్థగా ఎదిగింది. ప్రస్తుతం వందలాది ట్రాన్స్‌పాండర్ల సహాయంతో టెలివిజన్ ప్రసారాలు, రేడియో నెట్‌వర్క్, వాతావరణ హెచ్చరికలు, విపత్తు నిర్వహణ వంటి సేవలను అందిస్తోంది. హస్సన్ (కర్ణాటక), భోపాల్ (మధ్యప్రదేశ్) కేంద్రాల నుండి ఈ ఉపగ్రహాలను నిరంతరం పర్యవేక్షిస్తుంటారు. అంతరిక్ష ప్రయోగాలపై పెట్టే ఖర్చు వృథా అని భావించే వారికి ఇస్రో సాధించిన విజయాలే సమాధానం. ఉదాహరణకు, అమెరికా వంటి దేశాలు అంగారక యాత్ర (ఓూఓ) కోసం వేల కోట్లు ఖర్చు చేస్తే, భారత్ కేవలం 450 కోట్ల రూపాయలతో (సుమారు 74 మిలియన్ డాలర్లు), హాలీవుడ్ సినిమా నిర్మాణ వ్యయం కంటే తక్కువతో మొదటి ప్రయత్నంలోనే విజయం సాధించి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచింది. ప్రస్తుతం భారత్ వద్ద మూడు ప్రధాన ప్రయోగ

కేంద్రాలు ఉన్నాయి. తుంబా (కేరళ)లో రాకెట్ విడిభాగాల తయారీ మరియు వాతావరణ రాకెట్ల ప్రయోగాలు జరుగుతుంటే, శ్రీహరికోట (ఆంధ్రప్రదేశ్) లోని 'సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం' ప్రధాన ప్రయోగ వేదికగా నిలుస్తోంది. ఇక్కడ ఉన్న రెండు లాంచ్ ప్యాడ్ల ద్వారా ఏడాదికి పలు ఉపగ్రహాలను ప్రయోగించే సామర్థ్యం మనకుంది. ఒరిస్సాలోని బలేశ్వర్ కేంద్రం ప్రధానంగా క్షిపణి పరీక్షలకు వేదికగా ఉంది. ఇస్రో చరిత్రలో మైలురాళ్లుగా నిలిచిన సంఘటనలు అనేకం. 2017లో పి.ఎస్.ఎల్.వి-సి37 ద్వారా ఒకేసారి 104 ఉపగ్రహాలను ప్రయోగించి భారత్ ప్రపంచ రికార్డు సృష్టించింది. ఇందులో 96 ఉపగ్రహాలు అమెరికావే కావడం విశేషం. ఇది భారత వాహక నౌకల విశ్వసనీయతకు మరియు తక్కువ వ్యయానికి నిదర్శనం. ఇటీవలి కాలంలో అంతరిక్ష రంగంలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పెను మార్పులకు నాంది పలికింది. 'ఇన్-స్పేస్' (ఎఔ-ూఖంఅవ) వంటి సంస్థల ద్వారా ప్రైవేటు స్టార్టప్‌లు అంతరిక్ష రంగంలోకి అడుగుపెట్టాయి. దీనివల్ల ఆర్థిక లావాదేవీలు పెరగడమే కాకుండా, సాంకేతికతలో వినూత్న ఆవిష్కరణలు చోటు చేసుకుంటున్నాయి. గత దశాబ్ద కాలంలో భారత్ 34 దేశాలకు చెందిన సుమారు 393 ఉపగ్రహాలను వాణిజ్యపరంగా ప్రయోగించి భారీ విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించింది. అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జపాన్ వంటి అగ్రదేశాలు సైతం నేడు ఇస్రో సేవలను వినియోగించుకుంటున్నాయంటే మన ప్రాముఖ్యత ఎంత పెరిగిందో అర్థం చేసుకోవచ్చు.

2023వ సంవత్సరం భారత అంతరిక్ష చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గది. 'చంద్రయాన్-3' మిషన్ ద్వారా చంద్రుని దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన మొదటి దేశంగా భారత్ అవతరించింది. దీని వెనుక శాస్త్రవేత్తల దశాబ్దాల కఠోర శ్రమ దాగి ఉంది. కేవలం చంద్రుడికే పరిమితం కాకుండా, సూర్యుడిపై అధ్యయనం కోసం 'ఆదిత్య-ఎల్1'ను విజయవంతంగా ప్రయోగించాం. రానున్న రోజుల్లో 'గగన్ యాన్' ద్వారా భారతీయులను అంతరిక్షంలోకి పంపే బృహత్తర కార్యక్రమం సిద్ధమవుతోంది. ఇది విజయవంతమైతే, అమెరికా, రష్యా, చైనా తర్వాత సొంతంగా

మానవ అంతరిక్ష యాత్ర చేపట్టిన నాలుగో దేశంగా భారత్ నిలుస్తుంది. ముగింపుగా చూస్తే, అంతరిక్షం అనేది కేవలం నక్షత్రాల అన్వేషణ మాత్రమే కాదు, అది దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి మరియు సాంకేతిక సార్వభౌమాధికారానికి నిదర్శనం. విక్రమ్ సారాభాయ్ వేసిన పునాది, అబ్దుల్ కలాం అందించిన క్షిపణి పరిజ్ఞానం, సతీష్ ధావన్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి నేడు సోమనాథ్ వంటి నాయకత్వంలో శిఖరాగ్రానికి చేరుతోంది. అంతర్జాతీయ మానవ అంతరిక్ష యాత్ర దినోత్సవం జరుపుకుంటున్న ఈ తరుణంలో, భారత్ తనదైన ముద్రను విశ్వవ్యాప్తంగా వేస్తూ, 'వసుధైక కుటుంబకం' స్ఫూర్తితో అంతరిక్ష ఫలాలను సామాన్య మానవుడికి సైతం చేరువ చేస్తోంది. రాబోయే కాలంలో అంతరిక్ష పర్యాటకం, అంతరిక్ష స్టేషన్ నిర్మాణం వంటి రంగాల్లోనూ భారత్ అగ్రగామిగా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.

# దేశభక్తి, జాతీయత కలబోత బసవ పున్నయ్య

భారత దేశంలో ప్రముఖ కమ్యూనిస్టు నేతల్లో మాకినేని బసవ పున్నయ్య ఒకరు. విద్యార్థి సంఘం నేతగా ప్రారంభమైన ఆయన రాజకీయ ప్రస్థానంలో తొలుత కాంగ్రెస్‌లోనే ఓనమాలు దిద్దుకున్నారు. అనంతరం కమ్యూనిస్టు భావాలు ఆకర్షించడంతో సీపీఐలో చేరారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని అనంతరం సీపీఎం ఆవిర్భావంలో కీలక పాత్ర పోషించారు. ఆ క్రమంలో ఆయన అంతర్జాతీయ స్థాయి కమ్యూనిస్టు నేతలైన స్టాలిన్, మాలటోవ్, సుస్లోవ్, మాలెంకోవ్‌లతో చర్చలు జరిపారు. అలాగే చైనా కమ్యూనిస్టు దిగ్గజాలు మావోసేటుంగ్, చౌఎన్‌లైతోనూ పున్నయ్యకు సన్నిహిత సంబంధాలున్నాయి. 1952 నుంచి 1966 వరకు రాజ్యసభ సభ్యునిగా పనిచేశారు. కార్ల్‌మార్క్స్, లెనిన్ సిద్ధాంతాలకు కట్టుబడ్డ ఆయన జీవితాంతం రాజీ ఎరగని పోరాట యోధునిగా నిలిచి పోయారు. కామ్రేడ్ బసవ పున్నయ్య రేపల్లె మండం తూర్పుపాలెంలోని భూస్వామ్య కుటుంబంలో 1914 డిసెంబరు 14న జన్మించారు. తల్లిదండ్రులు చారుమతి, అప్పయ్యలకు జన్మించారు. భార్య జగదాంబ. ప్రారంభంలో సాంప్రదాయ విద్య, అనంతరం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో చదివి, బందరు నోబుల్ కళాశాలో ఇంటర్మీడియట్, గుంటూరు ఎ.సి. కాలేజీలో బి.ఎ.పూర్తి చేశారు 1930లో దేశస్వాతంత్ర్యం కోసం పోరాటం సాగించిన నాటి తరం నేతలతో కలిసి పనిచేసి అనుభవా? పంచుకున్నారు. ఆనాడు కాంగ్రెస్ నాయకత్వం ఉద్యమాన్ని తాత్కాలికంగా రద్దు చేయటంతో అసంతృప్తి చెందిన బసవ పున్నయ్య భారతదేశ ప్రజ సమస్య సోషలిస్టు వ్యవస్థలో మాత్రమే పరిష్కారం కాగవన్న విశ్వాసంతో 1934 -35లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. గుంటూరులో జరిగిన విద్యార్థుల సమ్మెకు నాయకత్వం వహించి, సహ విద్యార్థులైన వై.వి.కృష్ణారావు, మాద నారాయణ స్వామి, మోటూరు హనుమంత రావు, లావు బాగంగాధర రావుతో కసి రాష్ట్రంలో బలమైన విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించి, 1938లో ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా, అదే సమయంలో అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శిగా పనిచేశారు. 1940లో గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శిగా బాధ్యతను స్వీకరించారు. 1943లో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుగా ఎన్నికైనారు. 1948లో కలకత్తాలో జరిగిన సి.పి.ఐ. ద్వితీయ మహాసభలో కేంద్ర కమిటీకి ఎన్నికయ్యారు. 1964లో పార్టీ చీలిన తరువాత సి.పి.ఐ.(ఎం) పొలిట్‌బ్యూరోకు ఎన్నికయ్యారు. ఆ స్థానంలో నాలుగు దశాబ్దాల పాటు తుదిశ్వాస విడిచే వరకూ కొనసాగారు.

మార్క్సిజం లెనినిజంకు చివరి వరకు కట్టుబడి ఉండి పీడిత ప్రజ విముక్తి కోసం విశిష్టమైన సేవందించారు. నిర్దిష్ట పరిస్థితుల్లో నిర్దిష్ట విశ్లేషణను చేయగలిగిన మార్క్సిజం లెనినిజం అనే సజీవ సిద్ధాంత వ్యాప్తికి, భారతదేశ ప్రజ విముక్తికి గణనీయమైన సేవలందించారు. తెలంగాణ పోరాటంలో ప్రముఖ పాత్ర వహించిన నాయకులో కామ్రేడ్ మాకినేని ఒకరు. తెంగాణా సాయుధ పోరాటంలో కామ్రేడ్స్ సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు మొదలైన ప్రముఖులతో పాటు కీలక పాత్రను పున్నయ్య పోషించారు. తెలంగాణ పోరాట నిర్వహణకు అవసరమైన నిధుల సమీకరణ, ఆయుధాల కొనుగోలు, చేరవేతలో ప్రధాన భాధ్యత బసవ పున్నయ్యదే. సాయుధ పోరాటాన్ని విరమించి విప్లవ మార్గాన్ని చేపట్టటంలో సుందరయ్యతో పాటు బసవ పున్నయ్య సృజనాత్మక పాత్ర నిర్వహించారు. భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్రగణ్యులైన నాయకులో ఒకరుగా ఎదిగారు. రహస్య జీవనం సాగించిన సందర్భం, ప్రభుత్వం దమన కాండకు ఎదురొడ్డి నిలిచి పోరాడిన అనుభవాల సాయంతో భారత దేశంలో విప్లవ సాధనకు అనుసరించాల్సిన వ్యూహం, ఎత్తుగడపై ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో చర్చను ప్రారంభించిన వారిలో ఒకరిగా, సిపిఎం విప్లవకర వ్యూహ్యాన్ని చేపట్టడంలో కామ్రేడ్ బసవ పున్నయ్య కీలక పాత్రధారి. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో సిద్ధాంత పరంగా తీవ్రస్థాయిలో చర్చ సాగిన కాలంలో ఈ అంశంపై అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ నాయకులతో చర్చ జరిపే బాధ్యతను పార్టీ కేంద్రకమిటీ కామ్రేడ్ మాకినేనికి అప్పగించింది. మాస్కోలో 1957లో జరిగిన ప్రపంచ కమ్యూనిస్టు పార్టీ మహాసభల్లో పాల్గొనేందుకు వెళ్ళిన సి.పి.ఐ. ప్రతినిధి వర్గంలో ఆయన సభ్యులు. నాడు దేశంలోనూ, అంతర్జాతీయం గానూ కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొంటున్న సమస్యపై మావోసేటుంగ్ తోనూ, లీషావ్‌చి నాయకత్వంలో వచ్చిన చైనా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధి బృందంతోనూ చర్చజరిపే అవకాశం కామ్రేడ్ బసవ పున్నయ్యకు వచ్చింది. శాస్త్రీయమైన, విప్లవకర మార్క్సిజం లెనినిజం సిద్ధాతం పట్ల ప్రగాఢమైన నిబద్ధతతో కూడిన దేశభక్తి కామ్రేడ్ బసవ పున్నయ్యలో నిండుగా ఉంది. భారత విప్లవ మార్గానికి స్వతంత్ర వ్యూహాలను, ఎత్తుగడలను అన్వేషించి ప్రజలకు విప్లవ మార్గాన్ని సూచించారు. విప్లవ సాధనకు వ్యూహాన్ని రూపొందించేవారు. భారత దేశంలో పీడిత ప్రజల విముక్తి కోసం సైద్ధాంతికంగా, ఆచరణాత్మకంగా గణనీయమైన కృషి చేస్తూనే పార్లమెంటేరియన్ గానూ రాణించారు. రాజ్యసభ సభ్యుడిగా 1952 నుంచి 1966 వరకు 14 ఏళ్లు కొనసాగారు. కామ్రేడ్ మాకినేని బసవ పున్నయ్య రాజకీయ జీవితంలో ఆరేళ్లపాటు అజ్ఞాతవాసం సాగించారు. చైనా భారత్ యుద్ధం సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన్ను రెండుసార్లు జైల్లో పెట్టింది. ఈ . చైనా భారత దేశాల మధ్య వివాదాన్ని సంప్రదింపులు, చర్చల ద్వారా మాత్రమే పరిష్కరించు కోవాలని, ఘర్షణ ద్వారా కాదని నొక్కి చెప్పారు. సి.పి.ఐ.(ఎం) ఆవిర్భావం నాటి నుంచి చనిపోయే వరకూ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుగా పనిచేసిన కామ్రేడ్ మాకినేని పూర్వపు సోషలిస్టు దేశాల్లో సంభవించిన మార్పుకు సంబంధించి చేసిన సిద్ధాంత

పరమైన సూత్రీకరణల్లో క్రియాశీక పాత్ర నిర్వహించారు. 1990లో సోవియట్ యూనియన్ కుప్పకూలి, సోషలిష్టు సిద్ధాంతం పైనే దాడి కేంద్రీకరించ బడినా సడలని కమ్యునిస్టు విశ్వాసాన్ని నిలిపిన ధీరుడు బసవ పున్నయ్య. సి.పి.ఐ.(ఎం) అధికార పత్రిక పీపుల్స్ డెమోక్రసీ ఎడిటర్‌గా ఆయన 14 ఏళ్లు పనిచేశారు. సి.పి.ఐ.(ఎం) అభివృద్ధికి, దేశంలో కమ్యూనిస్టు ఉద్యమ అభివృద్ధికి వయసుతో నిమిత్తం లేకుండా అవిశ్రాంతంగా కృషిచేశారు. మాకినేని నిరంతరం చదివేవారు, విస్తృతంగా రాసేవారు. కార్యకర్తలు, ఢిల్లీ కార్యాలయం సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేసేవారు. అందుకే ఆయన్ను అందరూ ఎంతో అభిమానించే వారు. జాతీయ, అంతర్జాతీయ సమస్యలు సైద్ధాంతిక, వ్యక్తిగత సమస్యపై చర్చించేందుకు అయన అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారు. బసవ పున్నయ్య గొప్ప ఉపన్యాసకులు. సునిశితమైన రచయితగా అనేక సిద్ధాంత పత్రాలను రచించారు. ఆయనలో మార్క్సిస్టు లెనినిస్టు సిద్ధాత పరిజ్ఞానంతో పాటు అంతర్జాతీయత, దేశభక్తి, తెలుగు జాతీయత కలగలిపి ఉండేవి. విప్లవోద్యమం కోసం కామ్రేడ్స్ సుందరయ్య, రాజేశ్వరరావు మున్నగు వారితో సహా, తమ వ్యక్తిగత ఆస్తులను అమ్మి పార్టీకి ఇచ్చినవారిలో కామ్రేడ్ బసవ పున్నయ్య ఒకరు. కామ్రేడ్ బసవ పున్నయ్య ఢిల్లీలోని పార్టీ కేంద్ర కార్యాయంలో పార్టీ పనిలో ఉంటూనే 1992 ఏప్రిల్ 12వతేది సాయత్రం అకస్మాత్తుగా మరణించారు.


# రాజ్యసభ రేసు భారీగా పెరుగుతున్న ఆశావహులు



**విజయవాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో రాజ్యసభ సీట్ల కేటాయింపు అంశం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. జూన్‌లో ఖాళీ అవుతున్న నాలుగు స్థానాలకు గాను, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఎవరిని ఎంపిక చేస్తారనే దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర స్థాయిలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం వినిపిస్తున్న పేర్లలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుమారుడు చింతకాయల విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. మిగిలిన స్థానాలకు రకరకాల పేర్లు చర్చల్లోకి వస్తున్నాయి. టీడీపీ ఐటీ విభాగంలో చురుగ్గా ఉంటూ, గత ఎన్నికల్లో పార్టీ సోషల్ మీడియా వ్యూహకర్తగా పనిచేసిన చింతకాయల విజయ్ పేరు రేసులో ముందుండటానికి ప్రధాన కారణం యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్న అధిష్టానం ఆలోచనే. ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రాంతం నుంచి బలమైన బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో విజయ్ వైపు చంద్రబాబు మొగ్గు చూపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాంలో అనేక రాజకీయ సవాళ్లను ఎదుర్కొని పార్టీ కోసం నిలబడినందుకు ఆయనకు ఈ గుర్తింపు దక్కవచ్చని క్యాడర్ భావిస్తోంది. మరోవైపు, పార్టీలో అత్యంత సీనియర్ నేత అయిన యనమల రామకృష్ణుడు పేరు కూడా చర్చల్లో ఉంది. గత కొంతకాలంగా ఆయన రాజ్యసభకు వెళ్లాలని ఆశిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీకి ట్రబుల్ షూటర్‌గా, ఆర్థిక వ్యవహారాల్లో పట్టున్న నేతగా యనమల సేవలను ఢిల్లీ స్థాయిలో ఉపయోగించుకోవాలని అధిష్టానం భావిస్తే ఆయనకు అవకాశం దక్కవచ్చు. అయితే, సామాజిక సమీకరణాలు , కొత్త రక్తాన్ని ఎక్కించాలనే లోకేష్ వ్యూహం కారణంగా సీనియర్లకు ఏ మేరకు ప్రాధాన్యత ఉంటుందన్నది ఉత్కంఠగా మారింది. వ్యాపార కారణాలు, రాజకీయ ఒత్తిళ్ల వల్ల గత లోక్‌సభ ఎన్నికలకు దూరంగా ఉన్న గల్లా జయదేవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. పార్లమెంటులో రాష్ట్ర సమస్యలపై గళం విప్పడంలో ఆయనకు ఉన్న అనుభవం, అంతర్జాతీయ స్థాయిలో ఆయనకున్న నెట్‌వర్క్ పార్టీకి అవసరమని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. అయితే, ఆయన రాజకీయాలకు బ్రేక్ ఇస్తున్నట్లు గతంలోనే ప్రకటించినందున, మళ్లీ రాజ్యసభ ద్వారా క్రియాశీలక రాజకీయాల్లోకి వస్తారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది. ఇక గత ఎన్నికల్లో చాన్స్ దొరకని దేవినేని ఉమ కూడా రేసులో ఉన్నారు. యువనేతలు వంగవీటి రాధాతో పాటు మహాసేన రాజేష్ వంటి వారు కూడా సామాజికవర్గ కోటాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో చంద్రబాబు ప్రధానంగా మూడు సూత్రాలను

పాటిస్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు అండగా నిలిచిన వారికి ప్రాధాన్యత ఇస్తారు. బీసీ, ఎస్సీ , కాపు సామాజిక వర్గాలకు సమతుల్యత పాటించడం.. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం గట్టిగా మాట్లాడగలిగే వ్యక్తులను పంపే అంశాలను పరిశీలిస్తున్నారు. వీరితో పాటు పార్టీ కోసం పనిచేసిన మరికొందరు పారిశ్రామికవేత్తలు, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతిపాదనలను కూడా టీడీపీ పరిశీలిస్తోంది. ఢిల్లీలో పార్టీ వాయిస్ బలంగా వినిపించే వారికే చంద్రబాబు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. మిత్రపక్షాలకూ సీట్లు కేటాయించాల్సి ఉంది. జాతీయ స్థాయి ప్రాధాన్యత దృష్ట్యా బీజేపీ ఓ సీటును కోరుకుంటుందని అంచనా వేస్తున్నారు. బీజేపీకి ఇస్తే జనసేన పార్టీకి చాన్స్ ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా వచ్చే అవకాశం ఉన్నందున అభ్యర్థుల ఎంపికను చంద్రబాబు ఫైనల్ చేస్తున్నారు.

# టీడీపీలో థర్డ్ జనరేషన్..3.0



**విజయవాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:** తెలుగుదేశం పా జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై తనదైన ముద్ర వేస్తున్నారు. పార్టీని సాంకేతికంగా పరిపుష్టం చేస్తూ, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో నేరుగా సంబంధాలు నెలకొల్పుకుంటూ ఎణా 3.0 అనే కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. లోకేష్ ఇటీవలే ఎణా 3.0 వెర్షన్‌ను లాంచ్ చేశారు. ఇది కేవలం ఒక నినాదం కాదు, పార్టీని మరింత శక్తివంతంగా, జవాబుదారీతనంతో నడిపించే ఒక వ్యవస్థ. ఇందులో భాగంగా కార్యకర్తలకు నేరుగా గుర్తింపు ఇవ్వడం, వారి పనితీరును అంచనా వేయడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పార్టీని ఒక నాయకులను తయారు చేసే విశ్వవిద్యాలయం గా తీర్చిదిద్దాలని, ఏడాదికి కనీసం 300 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన లక్ష్యంగా పెట్టుకున్నారు. పార్టీలో క్రమశిక్షణ విషయంలో లోకేష్ చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల మళ్లీ గెలవాలంటే ప్రజల మధ్యే ఉండాలి అని ఎమ్మెల్యేలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. రెవెన్యూ వ్యవహారాల్లో జోక్యం చేసుకున్నా, ఇసుక లేదా ఇతర అక్రమ రవాణాలో పాల్గొన్నా సహించేది లేదని తెగేసి చెప్పారు. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరును, ప్రజల్లో వారికున్న ఇమేజ్‌ను ఎప్పటికప్పుడు సర్వేల ద్వారా అంచనా వేస్తూ, గ్రాఫ్ పడిపోయిన వారికి క్లాస్ తీసుకుంటున్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి లోకేష్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారు. ఇప్పటికే 85కు పైగా ప్రజా దర్బార్‌లు నిర్వహించి, వేలాది మంది అర్జీలను స్వయంగా స్వీకరించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో ఉదయాన్నే అందుబాటులో ఉంటూ, ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు అధికారులతో నేరుగా మాట్లాడుతున్నారు. ఇది కేవలం సామాన్య ప్రజలకే కాకుండా, పార్టీ కార్యకర్తలకు కూడా తమ నాయకుడిని నేరుగా కలిసే ధైర్యాన్ని ఇస్తోంది. సాంకేతికతపై పట్టున్న లోకేష్, పార్టీ పర్యవేక్షణ కోసం వీఎ ఎణా యాప్‌ను సమర్థవంతంగా వాడుతున్నారు. ఈ యాప్ ద్వారా క్షేత్రస్థాయిలో ఏ కార్యకర్త చురుగ్గా ఉన్నారో, ఏ బూత్ స్థాయిలో పార్టీ బలహీనంగా ఉందో డేటా రూపంలో విశ్లేషిస్తున్నారు. పనితీరు ఆధారంగానే పదవులు, గుర్తింపు ఉంటాయని స్పష్టం చేయడం ద్వారా పార్టీలో సమర్థులకు ప్రాధాన్యత లభిస్తోంది. పారిశ్రామిక వేత్తల తరహాలో డాష్ బోర్డ్ మేనేజ్‌మెంట్ ద్వారా పార్టీ వ్యవహారాలను పర్యవేక్షించడం ఆయన పనితీరుకు నిదర్శనం. కష్టకాలంలో పార్టీ జెండా మోసిన కార్యకర్తలను లోకేష్ కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. వైసీపీ హయాంలో కేసులు ఎదుర్కొన్న వారిని ఆదుకోవడంతో పాటు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం వంటి వేదికలపై సామాన్య కార్యకర్తలకు సీనియర్ నేతలతో సమానంగా గౌరవం కల్పిస్తున్నారు. పదవులు మూడు సార్లు మాత్రమే అనే కొత్త ప్రతిపాదన ద్వారా కొత్త రక్తాన్ని పొలిట్‌బ్యూరో స్థాయికి చేర్చాలని ఆయన చూస్తున్నారు. ఇది యువ నాయకత్వంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. లోకేష్ కేవలం చంద్రబాబు వారసుడిగా కాకుండా, తనకంటూ ఒక సొంత పనితీరు బ్రాండ్ ను సృష్టించుకున్నారు. అడ్మినిస్ట్రేషన్‌లో చురుగ్గా ఉంటూనే, పార్టీ యంత్రాంగాన్ని 24/7 అలెర్ట్‌గా ఉంచడంలో ఆయన సఫలీకృతమవుతున్నారు. లోకేష్ అనుసరిస్తున్న ఈ కార్పొరేట్ తరహా రాజకీయ వ్యూహం, అట్టడుగు స్థాయి కార్యకర్తలతో ఉన్న అనుబంధం టీడీపీని రాబోయే దశాబ్ద కాలానికి సిద్ధం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఏపీలో చిన్నారులకు సోషల్ మీడియా బ్యాన్



**నెల్లూరు, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఏపీలో 13 ఏళ్ల పిల్లలకు సోషల్ మీడియా బ్యాన్ చేయటంపై ప్రభుత్వం ఫోకస్ పెటటింది. ఇప్పటికే ప్రాథమికంగా కసరత్తు చేయగా... త్వరలోనే విధివిధానాలు తయారుచేసి, ముసాయిదా చట్టాన్ని సిద్ధం చేయనున్నారు. ఇదే అంశంపై తాజాగా ఐటీ మంత్రి నారా లోకేశ్ సమీక్షించారు. చిన్నపిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచేందుకు విధివిధానాల తయారీ, చట్టరూపకల్పనపై మంత్రుల బృందం చర్చించింది పిల్లలకు వయసు ఆధారిత కంటెంట్ ను అందుబాటులో ఉంచేవిధంగా విధివిధానాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ మీడియాలో మహిళలపట్ల అవమానకరమైన, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు. పిల్లల డిజిటల్ భద్రత, శ్రేయస్సు, లీగల్ మెకానిజం ఫ్రేమ్ వర్క్ పై ఇతర రాష్ట్రాలు, దేశాల్లో అనుసరిస్తున్న అత్యుత్తమ విధానాలను అధికారులు అధ్యయనం చేయాలన్నారు. పిల్లలను సెన్సిటివ్ కంటెంట్ కు దూరంగా ఉంచడంపై ఆస్ట్రేలియా, సింగపూర్, డెన్మార్క్ వంటి దేశాల్లో అమలు చేస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావంపై పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. నో బ్యాగ్ డే రోజున ఉపాధ్యాయులు విద్యార్థులకు, ప్రతిఏటా రెండుసార్లు నిర్వహించే మెగా పిటిఎంలో కూడా తల్లిదండ్రులు, విద్యార్థులకు సోషల్ మీడియా దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు. వయసు నిర్ధారణ కోసం డిజిలాకర్ తో కూడిన ఏజ్ టోకెన్ ల వినియోగంపై అధ్యయనం చేయాల్సిందిగా మంత్రి లోకేశ్ అధికారులకు సూచించారు. ప్రజాభిప్రాయం అనంతరం కేంద్రప్రభుత్వ చట్టపరిధిలోని అంశాలపై నివేదికను అందజేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సున్నితమైన కంటెంట్ ను చిన్నపిల్లలకు దూరంగా ఉంచడంపై విధివిధానాలు, ఫిర్యాదులపై తీసుకుంటున్న చర్యలను వివిధ సోషల్ మీడియా ప్లాట్ ఫాంల ప్రతినిధులు మంత్రుల బృందానికి వివరించారు. ఐటీ చట్టంలోని సెక్షన్ – – 46 కింద న్యాయ నిర్ణయాధికారిని వెంటనే నియమించేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 13 ఏళ్లలోపు పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాథమికంగా కసరత్తు చేస్తోంది. ఆస్ట్రేలియా,
సింగపూర్ మరియు డెన్మార్క్ వంటి దేశాల్లో అమలులో ఉన్న మైనర్ల డిజిటల్ భద్రతా చట్టాలను అధికారులు అధ్యయనం చేస్తున్నారు. ముసాయిదా చట్టం సిద్ధం చేసిన తర్వాత ఏపీ కేబినెట్ ఆమోదముద్ర వేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత శాసనసభ ఆమోదం తర్వాత... గవర్నర్ సంతకం చేయాలి. ఆ తర్వాత గెజిట్ విడుదలవుతుంది.

## 14 నుంచి 21 చిత్తూరు జిల్లాల్లో నియోజకవర్గాలు

**తిరుపతి, ఏప్రిల్ 11, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు సొంత జిల్లా అయిన ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నియోజకవర్గాల పునర్విభజన అంశం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. కేంద్రం నుంచి వస్తున్న సంకేతాలతో జిల్లా రాజకీయ స్వరూపమే మారిపోబోతోంది. ప్రస్తుతం ఉన్న 14 అసెంబ్లీ స్థానాల సంఖ్య ఏకంగా 21కి పెరిగే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల్లోనూ, అభ్యర్థుల్లోనూ కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. 2004 వరకు ఉమ్మడి జిల్లాలో 15 నియోజకవర్గాలు ఉండేవి. 2009 పునర్విభజనలో వాయల్పాడు, పుత్తూరు, వేపంజేరి నియోజకవర్గాలు రద్దు కాగా.. కొత్తగా గంగాధర నెల్లూరు, పూతలపట్టు ఏర్పడ్డాయి. దీంతో సీట్ల సంఖ్య 14కి తగ్గింది. అయితే తాజా ప్రతిపాదనల ప్రకారం ఈ సంఖ్య 21కి చేరనుండటం విశేషం. రాష్ట్రంలోనే అతిపెద్ద జిల్లాగా ఆవిర్భవించిన తిరుపతిలో జనాభా ప్రాతిపదికన భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. చంద్రగిరి నియోజకవర్గంలో భాగంగా ఉన్న తిరుపతి రూరల్ మండలాన్ని విడదీసి కొత్త నియోజకవర్గంగా మార్చే అవకాశం ఉంది. ఇందులో రామచంద్రపురం మండలాన్ని కూడా కలిపే అవకాశం ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య భారీగా ఉండటంతో రేణిగుంట కేంద్రంగా కొత్త సీటు ఏర్పాటుపై చర్చ జరుగుతోంది. గతంలో రద్దయిన పుత్తూరు నియోజకవర్గం మళ్ళీ తెరపైకి రానుంది. సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి నాయుడుపేటను విడదీసి కొత్త నియోజకవర్గం చేసే ఛాన్స్ ఉంది. పూతలపట్టు నియోజకవర్గంలోని బంగారుపాళ్యం కేంద్రంగా కొత్త స్థానం ఏర్పాటయ్యే అవకాశాలు ఉన్నాయి. పీలేరు నియోజకవర్గం నుంచి కలికిరి కేంద్రంగా మరో కొత్త నియోజకవర్గం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. అసెంబ్లీ స్థానాలతో పాటు ఉమ్మడి జిల్లాలో మరో లోక్ సభ స్థానం కూడా పెరిగే అవకాశం ఉందన్న చర్చ జోరుగా సాగుతోంది. ప్రస్తుతం చిత్తూరు, తిరుపతి రెండు పార్లమెంట్ స్థానాలు ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో కొత్తగా ఏర్పడే పార్లమెంట్ స్థానం జనరల్ కేటగిరీ అవుతుందన్న అంచనాలు ఉన్నాయి. దీంతో ఇప్పటి నుంచే ఆయా నియోజకవర్గాల కీలక నేతలు ఢిల్లీ స్థాయిలో పావులు కదుపుతున్నారు. జిల్లాల విభజనతో ఇప్పటికే మూడు ముక్కలైన ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇప్పుడు నియోజకవర్గాల పెంపుతో పొలిటికల్ పవర్‌హౌస్‌గా మారబోతోంది. ఈ మార్పులు ఏ పార్టీకి కలిసి వస్తాయి? పాత నియోజకవర్గాల సరిహద్దులు ఎలా మారుతాయి? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# జనారణ్యంలోకి జంతువులు

**కర్నూలు, ఏప్రిల్ 11, పెన్ పవర్:** రాయలసీమ వ్యాప్తంగా జనావాసాల్లోకి చిరుతల చొరబాట్లు పెరగడం కనిపిస్తోంది. పులులకు తీవ్రమైన నీటి కొరత, ఆవాసాలు తగ్గిపోవడం, పెరుగుతున్న పర్యావరణ ఒత్తిడే ఈ ధోరణికి కారణమని అటవీ అధికారులు పేర్కొంటున్నారు. తక్షణమే సరిదిద్దే చర్యలు తీసుకోకపోతే.. ఈ ప్రాంతంలో మానవ-వన్యప్రాణుల సంఘర్షణ తీవ్రంగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. వైఎస్ఆర్ కడప జిల్లా దువ్వూరు మండలం చిన్న బకరపురం గ్రామంలో ఇటీవల జరిగిన ఓ ఘటన జరిగింది. గ్రామంలోకి ప్రవేశించిన చిరుత పిల్లను వీధి కుక్కలు చంపడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అటవీ అధికారుల సమాచారం ప్రకారం, రాయలసీమలో గత మూడేళ్లలో మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశించిన 30కి పైగా చిరుతలు మరణించాయి. ఆందోళనకరంగా, గత సంవత్సరంలోనే 16 మరణాలు నమోదయ్యాయి. చిరుతపులులు మేకలు, గొర్రెలు, దూడలు, ఆవులు వంటి జంతువులను ఇష్టపడతాయి. ఆహారం కోసం అవి మానవ నివాస ప్రాంతాల్లోకి ప్రవేశిస్తాయి. కొన్నిసార్లు, అటవీ ప్రాంతాల్లో సమీపంలో నీటి వనరులు లేకపోవడం కూడా ఒక కారణంగా ఉంది. చిరుతపులులు దట్టమైన అడవుల్లో లోపల ఉండటానికి బదులుగా, కొద్దిగా బహిరంగ లేదా మైదాన ప్రాంతాల్లోకి వెళ్లడానికి ఇష్టపడతాయని అటవీ అధికారులు అంటున్నారు. చిరుతపులులు మనుషులపై దాడి చేయడానికి బయటకు రావడం లేదు. కానీ ఆకస్మాత్తుగా మనిషి ఎదురైతే దాని రక్షణలో భాగంగా దాడి చేయాల్సిన పరిస్థితులు ఏర్పడతాయి. వాటి సంచారం ప్రధానంగా ఆహారం, నీటి అన్వేషణ కోసమే ఉంటుంది. అడవుల అంచున ఉన్న గ్రామాల్లోకి చిరుతలు ఎక్కువగా వస్తుంటాయి. వేటగాళ్లు ఏర్పాటు చేసిన ఉచ్చులు, అడవి పందులను నివారించడానికి రైతులు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచెలు పులులకు ఇబ్బందికరంగా మారాయి. విద్యుత్ కంచెల కారణంగా ప్రమాదవశాత్తు మరణాలు పెరుగుతున్నాయి. రైతులలో తక్షణమే అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అటవీ భూముల ఆక్రమణలతో పులుల సహజ ఆవాసాలను తగ్గిపోయేలా చేస్తూ, వన్యప్రాణులను మానవ నివాసాలకు మరింత దగ్గరగా నెడుతున్నాయి. దట్టమైన అడవుల్లో ఉండాల్సిన వన్యప్రాణులు ఇప్పుడు జనావాస ప్రాంతాల వైపు వస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం ఎక్కువగా ఉందని, ఇది తమ జీవనోపాధికి ముప్పుగా మారిందని రైతులు వాపోతున్నారు. కొన్నిసార్లు పొలాల దగ్గర చిరుతపులులు సంచారం ఉన్నట్టుగా రైతులు చూస్తున్నారు. దానికి సంబంధించిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. పశువులను, మేకలను మేతకు బయటకు తీసుకెళ్లాలంటే భయపడుతున్నాయి.

## వైసీపీలో మారుతున్న సామాజిక లెక్కలు

**విజయవాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:** వైఎస్సార్ పార్టీ.. ఏపీలో విపక్షం. మాజీ సీఎం వైఎస్సార్ తనయుడిగా రాజకీయాల్లోకి అడుగుపెట్టి, ఆ తర్వాత ఉమ్మడి రాష్ట్ర విభజన, కాంగ్రెస్ వైఖరితో విభేదించి కొత్తపార్టీ పెట్టిన రాజకీయ అసాధ్యుడు. ఐదేళ్ల విపక్ష బాధ్యతల తర్వాత 2019లో అధికారాన్ని సైతం సాధించి, సీఎంగా పాలన సాగించారు. పరిపాలన సమయంలో తీసుకున్న కొన్ని నిర్ణయాలకు ప్రజామోదం లేకపోవడం, అదే సమయంలో చంద్రబాబు, లోకేష్ అలుపెరగక చేపట్టిన ప్రచారంతో.. వైసీపీ ఘోరంగా ఓటమి పాలైంది.

బేసిగ్గా చూస్తే.. జగన్ అధికారంలో ఉన్నప్పుడు వైసీపీలో ఎక్కువ పదవులు రెడ్డి సామాజిక వర్గానికే దక్కాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆయా సామాజిక వర్గం నేతలు.. రాజకీయాల్లో హడావుడి చేసేవారు. వారు కోటరీ కట్టి జగన్ కు కళ్లు, చెవులుగా వ్యవహరించారన్న విమర్శలు ఉన్నాయి. అలాంటి నేతలు పవర్ పోవడం, లోకేష్ రెడ్ బుక్ లాంటి పరిణామాలతో కాస్త సైలెంట్ అయ్యారు. వారిస్థానాల్లో ఇప్పుడు బీసీ, ఎస్సీ ఎస్టీ నేతలు .. ముందుండి పార్టీ కార్యక్రమాలను నడుపుతున్నారు. బొత్స సత్యనారాయణ శాసనమండలిలో ప్రతిపక్ష నేతగా చురుకుగా వ్యవహరిస్తుండగా, అంబటి రాంబాబు, పేర్ని నాని పార్టీ స్వరంగా నిలుస్తున్నారు. జోగి రమేష్ కూడా బెయిల్‌పై విడుదలైన తర్వాత తన స్వరాన్ని మరింత పెంచారు. పార్టీ కార్యక్రమాలు, మీడియా సమావేశాల్లో వీరే ముందుండటం స్పష్టంగా కనిపిస్తోంది. ఈ పరిణామాలన్నింటినీ పరిశీలిస్తే... వైసీపీలో సామాజిక సమీకరణాలు కొత్త దిశగా మారుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. కష్టకాలంలో బీసీ, ఎస్సీ వర్గాలకు చెందిన నేతలు ముందుకు వచ్చి పార్టీని నిలబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, అదే సమయంలో జగన్‌కు సమీపంగా ఉన్న నేతలు వ్యూహాత్మకంగా దూరంగా ఉంటున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఇదే నేతలు ఒక వేళ జగన్రాజకీయంగా పుంజుకుంటే మళ్లీ ఆయన పక్కకు చేరతారని, కోటరీ కడతారనే వాదనలు వినిపిస్తున్నాయి. గతంలో జగన్ అధికారంలోకి రాగానే తన సామాజిక వర్గానికి చెందిన వారికి ముఖ్యమైన మంత్రి పదవులను అప్పగించారు. జగన్ హయాంలో దాదాపు 24 మంది ప్రభుత్వ సలహాదారులలో 17 మంది రెడ్డి సామాజిక వర్గానికి చెందినవారే ఉండటం అప్పట్లో రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఇప్పుడు అదే నేతలు మౌనంగా ఉండడానికి కారణం ఏమిటనే చర్చ సాగుతోంది.

## కేబినెట్ లో లీక్ వీరులు...

**కాకినాడ, ఏప్రిల్ 11, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఇప్పుడు ఒకే ఒక అంశం హాట్ టాపిక్‌గా మారింది. అదే 'కేబినెట్ అజెండా లీక్'. ప్రభుత్వ నిర్ణయాలు అధికారికంగా వెలువడక ముందే బయటకు పొక్కడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాళ జరిగిన మంత్రిమండలి సమావేశంలో ఈ అంశంపై మంత్రులకు ఆయన క్లాస్ పీకడమే కాకుండా, సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. సాధారణంగా కేబినెట్ సమావేశం అంటే అత్యంత గోప్యంగా జరిగే ప్రక్రియ. అందులో చర్చించే అంశాలు, తీసుకోబోయే నిర్ణయాలు సమావేశం ముగిసిన తర్వాత మీడియాకు వెల్లడిస్తారు. కానీ, గత కొంతకాలంగా ఏపీలో కేబినెట్ భేటీ కంటే ముందే అజెండాలోని అంశాలు మీడియాలో హల్చల్ చేస్తున్నాయి. దీనిపై చంద్రబాబు గుర్రుగా ఉన్నారు. ప్రభుత్వంలోని అత్యున్నత నిర్ణాయక మండలి నిర్ణయాలు ఇలా వీధికెక్కడం ఏంటని సీఎం మంత్రులను సూటిగా ప్రశ్నించినట్లు తెలుస్తోంది. కీలక సమాచారం బయటకు వెళ్లడం వల్ల ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినడమే కాకుండా, కొన్ని నిర్ణయాల అమలులో ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు గత చరిత్రను గుర్తు చేస్తూ మంత్రులను హెచ్చరించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎన్టీఆర్ తీసుకున్న సంచలన నిర్ణయాన్ని ఆయన ప్రస్తావించారు. గతంలో కేబినెట్ అజెండా లీక్ అయినప్పుడు, క్రమశిక్షణ విషయంలో రాజీ పడని ఎన్టీఆర్ ఏకంగా తన పూర్తి మంత్రిమండలిని రద్దు చేసిన విషయాన్ని చంద్రబాబు గుర్తు చేశారు. ఇకపై అజెండా లీక్ అయితే దానికి సంబంధిత శాఖా మంత్రులే బాధ్యత వహించాల్సి ఉంటుందని, బాధ్యులపై కఠిన చర్యలు ఉంటాయని తేల్చి చెప్పారు. ప్రభుత్వ సమాచారం లీక్ అవ్వడం వెనుక రెండు ప్రధాన కోణాలు కనిపిస్తున్నాయి. తాము చేస్తున్న పనులు లేదా తీసుకోబోయే నిర్ణయాలను ముందే లీక్ చేయడం ద్వారా క్రెడిట్ కొట్టేయాలని కొందరు మంత్రులు లేదా వారి అనుచరులు ప్రయత్నిస్తున్నారా? అనే అనుమానం ఉంది. మంత్రుల కార్యాలయాల్లోని పీఎస్ లు లేదా ఇతర సిబ్బంది ద్వారా మీడియాకు సమాచారం చేరుతోందా? అనే కోణంలోనూ చర్చ జరుగుతోంది. భూముల కేటాయింపు లేదా కొత్త పథకాలకు సంబంధించిన నిర్ణయాలు ముందే లీక్ అయితే మార్కెట్ శక్తులు వాటిని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది. కేబినెట్ గోప్యతను కాపాడలేకపోతే ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న పట్టు సడలుతుందనే భావన ఏర్పడుతుంది. చంద్రబాబు కేవలం హెచ్చరికతోనే ఆగిపోకుండా, నిఘా పెంచాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. "గతంలో లీకులు జరిగాయి.. ఇకపై అవి పునరావృతం కాకూడదు" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఉదంతాన్ని గుర్తు చేయడం ద్వారా, తాను కూడా కఠిన నిర్ణయాలు తీసుకోవడానికి వెనుకాడబోననే సంకేతాన్ని తన కేబినెట్ సహచరులకు పంపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## మయన్మార్ అధ్యక్షుడిగా జుంటా చీఫ్ మిన్ ఆంగ్ హ్లైంగ్ ప్రమాణస్వీకారం



**హైదరాబాద్ పెన్ పవర్:** మయన్మార్ జుంటా చీఫ్ మిన్ ఆంగ్ హ్లైంగ్ శుక్రవారం దేశాధ్యక్షుడిగా శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. సైనిక తిరుగుబాటు ద్వారా అధికారాన్ని చేజిక్కించుకున్న ఐదేళ్ల తర్వాత నేడు ఆయన అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేశారు. 2021లో ఆంగ్‌సాన్ సూకీ ఎన్నికైన ప్రభుత్వాన్ని కూలదోసి, ఆమెను నిర్బంధించి అంతర్యుద్ధానికి దారితీశారు. ఐదేళ్ల నియంతృత్వంతో పాలించిన తర్వాత, ఆయన ఆంగ్‌సాన్ సూకీ పార్టీని మినహాయించి ఈ ఏడాది జనవరిలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తనకు మద్దతునిచ్చిన మిత్రులకు విజయాన్ని అందించారు. కాగా, మిన్ ఆంగ్ హ్లైంగ్ ప్రమాణస్వీకారం ఆ దేశ రాజధాని నైపిడాలో జరిగింది. ఈయన అధ్యక్షుడిగా ఐదేళ్లు కొనసాగనన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ.. మయన్మార్ ప్రజాస్వామ్య మార్గంలోకి తిరిగి వచ్చింది. మెరుగైన భవిష్యత్తువైపు పయనిస్తోంది అని అన్నారు.

## శాంతి చర్చలకు పాకిస్తాన్ చేరిన ఇరాన్ ప్రతినిధి బృందం



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా ఇజ్రాయిల్– ఇరాన్‌ల మధ్య యుద్ధానికి ముగింపు పలకాలని ఇరుపక్షాలు యోచించాయి. అయితే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఒకవైపు శాంతి చర్చలు అని చెబుతూనే.. మరోవైపు ఇజ్రాయిల్ చేత లెబనాన్‌పై దాడులు చేయిస్తున్నారు. అతి దారుణంగా ప్రాణాల్ని హరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వైఖరిపై ఇరాన్ సందిగ్ధతలో పడింది. అయినా ఎట్టకేలకు శాంతి చర్చలకే మొగ్గుచూపింది. ఈ శాంతి చర్చలకు పాకిస్తాన్ మధ్యవర్తిత్వం వహించింది. దాదాపు అర్ధరాత్రి సమయంలో ఏప్రిల్ 10న (శనివారం) పార్లమెంట్ స్పీకర్ మొహమ్మద్ బఘేర్ ఖాలాబాఫ్ నేతృత్వంలోని ఇరాన్ ప్రతినిధి బృందం ఇస్లామాబాద్‌కి చేరుకుంది. ఈ బృందంలో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి, సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ అలీ అక్బర్ అహ్మదియాన్, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ అబ్దుల్నాసర్ హెమ్మతి తదితరులు ఉన్నారు. ఇక అమెరికా తరపున ఆ దేశ ఉపాధ్యక్షుడు జెడివాన్స్ ఇరాన్ బృందం కంటే ముందే ఇస్లామాబాద్‌కి చేరుకున్నారు. కాగా, ఇరాన్, అమెరికాల శాంతి చర్చలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఇరాన్ ప్రతిపాదిత పది అంశాలపై అమెరికా అంగీకరించి యుద్ధానికి ముగింపు పలుకుతుందా? లేదా యుద్ధాన్ని కొనసాగిస్తుందానే అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## లెబనాన్‌పై ఆగని యుద్ధోన్మాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకవైపు చర్చల ప్రకియ జరుగుతుండగా, మరోవైపు ఇజ్రాయిల్ బరితెగించి లెబనాన్‌పై దాడులు కొనసాగిస్తుంది. దక్షిణ లెబనాన్‌లో కార్‌వాష్ కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటూ ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో ఆరుగురు మరణించారు. పలువురికి గాయాలయ్యా యి. అమెరికా–ఇరాన్ మధ్య కీలక చర్చల నేపథ్యంలో ఇజ్రాయిల్ తీరు ఆందోళనను కలిగిస్తున్నది. వారాల కాల్పుల విరమణ ప్రకటన వచ్చిన తర్వాత కూడా ఇజ్రాయిల్ దాడులకు తెగబడటం చర్చలకు ఆటంకంగా మారుతుందని పలుదేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇరాన్ ప్రతినిధి బృందం ఇంకా పాకిస్తాన్‌కు బయలుదేరలేదు. కాల్పుల విరమణ అనేది లెబనాన్ విషయంలో వర్తించదని ఇజ్రాయిల్ వాదిస్తోంది. కాగా అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి వాన్స్ తన బృందంతో హంగేరీ నుంచి ఇప్పటికే ఇస్లామాబాద్‌కు బయలుదేరారు. పాకిస్తాన్ అంతర్గత వ్యవహారాల మంత్రి మోహిసిన్ నక్వీ.. అమెరికా రాయబారికి పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే 30 మంది సభ్యులతో కూడిన అమెరికా బృందం ఇస్లామాబాద్‌కు చేరుకుని భద్రతా ఏర్పాట్లను పరిశీలించింది. ఈ కీలక సమావేశాన్ని నిర్వహించే హోటల్ సెరీనా వద్ద భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వైట్ హౌస్ మాజీ ప్రెస్ సెక్రెటరీ ఎరీ ఫ్లీషెర్ ఈ విషయంపై ఆందోళన వ్యక్తం చేశారు. అయితే గగనతల భద్రతను కూడా కట్టుదిట్టం చేశారు. పాకిస్తాన్ ఎయిర్‌ఫోర్స్ 1ఎల్–78 ట్యాంకర్లు, సి–130 విమానాలను మోహరించింది. ఇరాన్‌లోని బందర్ అబ్బాస్ ప్రాంతం మీదుగా పాకిస్తాన్ యుద్ధ విమానాలు గస్తీ కాస్తున్నాయి. ఇవి ఇరాన్ ప్రతినిధి బృందం ప్రయాణించే విమానానికి భద్రత కల్పిస్తున్నాయి.

## తిరిగి భూమికి చేరుకున్న ఆర్టెమిస్-2

**హైదరాబాద్ పెన్ పవర్:** విజయవంతంగా చంద్రుడిని చుట్టేసిన ఆర్టెమిస్–2 తిరిగి భూమికి చేరుకుంది. కాలిఫోర్నియా సమీపంలోని పసిఫిక్ మహాసముద్రం శాన్‌డియాగో తీరంలో వ్యోమగాముల ఒరాయన్ క్యాప్సుల్ ల్యాండ్ అయింది. భారత కాలమానం ప్రకారం శనివారం ఉదయం 5.38 గంటలకు వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకున్నారు. దీంతో పది రోజుల యాత్ర విజయవంతంగా పూర్తయింది. భూమి నుంచి అత్యంత దూరం ప్రయాణించిన మానవసహిత అంతరిక్ష యాత్రగా ఆర్టెమిస్–2 రికార్డు సృష్టించింది. చంద్రుడి వద్దకు మానవులను పంపే ఉద్దేశంతో అమెరికా అంతరిక్ష సంస్థ - నాసా ఈనెల 1న ఈ ఆర్టెమిస్–2 (ంతీబివఎతిబ 2)ను ప్రయోగించింది. ఈ యాత్రలో అమెరికా వ్యోమగాములు రీడ్ వైస్‌మాన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, కెనడాకు చెందిన జెరెమీ హాన్సన్‌లు పాల్గొన్నారు. ఇప్పటివరకు మానవులెవరూ వెళ్లలేని 4,06,771 కిలోమీటర్ల దూరానికి వీరు ప్రయాణించారు. అపోలో–13 రికార్డును కూడా ఈ ఆర్టెమిస్ బద్దలు కొట్టింది. ఈ యాత్రలో చంద్రుని అవతలి వైపు దృశ్యాలు, సంపూర్ణ సూర్యగ్రహణం వంటి వాటిని క్లిక్‌మనిపించారు. ఈ క్రమంలో తాజాగా పుడమికి చేరుకున్నారు. భూమి వాతావరణంలోకి ఒరాయన్ క్యాప్సూల్ అత్యంత వేగంగా ప్రవేశించింది. అనంతరం మూడు భారీ పారాచూట్ల సాయంతో వ్యోమగాములు పసిఫిక్ జలాల్లో దిగారు. దీనికి సంబంధించిన వీడియోలను నాసా విడుదల చేసింది.

# గాజాపై ఇజ్రాయిల్ దాడి అల్ జజీరా జర్నలిస్ట్ మహమ్మద్ విషా మృతి



**హైదరాబాద్ పెన్ పవర్:** గాజా నగరానికి పశ్చిమాన ఉన్న తీరప్రాంత రహదారి అయిన అల్–రషీద్ వీధిలో ఆయన ప్రయాణిస్తున్న కారుపై దాడి జరిగింది. దీంతో అల్ జజీరా ముబాషర్ కరస్పాండెంట్ అయిన విషా గాజాలో మరణించారు. ఈ వైమానిక దాడి కారణంగా కారు మంటల్లో కాలిపోయిందని స్థానికులు తెలిపారు. అక్టోబర్ 2023లో గాజాలోని పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ జాతి నిర్మూలన యుద్ధాన్ని ప్రారంభించి నప్పటి నుంచి గాజా స్ట్రిప్‌లోని జర్నలిస్టులను లక్ష్యంగా చేసుకుంటోంది. అప్పటి నుంచి గాజాపై జరిగిన ఇజ్రాయిల్ దాడుల్లో కనీసం 262 మంది జర్నలిస్టులు మరణించారని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం పేర్కొంది. అమెరికా మధ్యవర్తిత్వంతో కుదిరిన 'యుద్ధ విరమణ' అమల్లోకి వచ్చి దాదాపు ఆరు నెలలు గడిచినా, ఇజ్రాయిల్ ఉల్లంఘనలు కొనసాగు తూనే ఉన్నాయి. "యుద్ధ విరమణ" అమల్లోకి వచ్చినప్పటి నుంచి ఇజ్రాయిల్ సైన్యం సుమారు 2,000 ఉల్లంఘనలకు పాల్పడిం దని గాజా ప్రభుత్వ మీడియా కార్యాలయం చెబుతోంది. "గాజా స్ట్రిప్‌లో పాలస్తీనా జర్నలిస్టులు, మీడియా కార్యకర్తలపై జరుగుతున్న ఈ వ్యవస్థీకత నేరాలను ఖండించాలని" అది అంతర్జాతీయ జర్నలిస్టుల సమాఖ్య, అరబ్ జర్నలిస్టుల సంఘం, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మీడియా సంస్థలకు పిలుపునిచ్చింది. అక్టోబర్ 2023 నుంచి ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణకాండలో 72,000 మందికి పైగా ప్రజలు చని పోయారు. 171,000 మందికి పైగా గాయపడ్డారు. గత అక్టోబర్‌లో అమల్లోకి వచ్చిన అమెరికా మద్దతుగల కాల్పుల విరమణ ఒప్పందం అమలులో ఉన్న ఇజ్రాయిల్ దాష్టీకం మాత్రం ఆగటంలేదు.గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం, కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత ఇజ్రాయిల్ దాడులలో కనీసం 733 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. 2,034 మంది గాయపడ్డారు.

# క్యూబాకు అండగా ఉంటాం : రష్యా ఉప విదేశాంగ మంత్రి



**హైదరాబాద్ పెన్ పవర్:** అమెరికా దురాక్రమణ బెదిరింపుల నేపథ్యంలో రష్యా ఉప విదేశాంగ మంత్రి సెర్గీ ర్యాబ్కోవ్ తాజాగా క్యూబాలో పర్యటించారు. గురువారం హవానా కనెన్షన్ సెంటర్‌లో సెర్గీతో క్యూబా అధ్యక్షుడు మిగెల్ డియాజ్ కానెల్ సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక సంబంధాలను మరింత బలపరుచుకునే విషయాలపై ఇరువురు నేతలు చర్చించుకున్నారు. ఇప్పటికే ఉన్న సంబంధాలను మరింత పెంపొందించుకోవడానికి ఇరు దేశాలు సుముఖత వ్యక్తం చేసినట్లు క్యూబా విదేశాంగమంత్రిత్వశాఖ టెలిగ్రామ్‌లో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. క్యూబాను ప్రభావితం చేస్తున్న ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో మాస్కో అందిస్తున్న సంఘీభావ ప్రయత్నాలకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్‌కు డియాజ్ కానెల్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కాగా,

ఈ పర్యటన సందర్భంగా 'మేము మీకు అండగా ఉంటాము' అని ర్యాబ్కోవ్ కానెల్‌కి నొక్కి చెప్పారు. ఈ పర్యటనలో ఇరు దేశాల మధ్య రాజకీయ, వాణిజ్య, పారిశ్రామిక సంబంధాలపై ఇరు ప్రతినిధి బృందాలు దృష్టి సారించాయి. ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు క్యూబాలోని పారిశ్రామిక సదుపాయాలను నిర్వహించేందుకు రష్యన్ కంపెనీలకు అధికారం ఇవ్వడం జరిగింది. ఏప్రిల్ 1న సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో జరిగిన 23వ రష్యా– క్యూబా అంతర్ ప్రభుత్వ కమిషన్‌లో ఈ నిర్ణయం ఖరారు చేయబడింది. ఈ కమిషన్‌లో క్యూబా ఉత్పాదక సామర్థ్యాన్ని బలోపేతం చేసే ఉమ్మడి ప్రాజెక్టులను ప్రోత్సహించడానికి ఇరుపక్షాలు అంగీకరించాయి. ఈ చౌరవ వ్యాపార సహకారానికి కొత్త అవకాశాల్ని కలిస్తూ, పెట్టుబడుల గమ్యస్థానంగా క్యూబా ఆకర్షణను పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు రష్యా పరిశ్రమ, వాణిజ్య శాఖ ఉపమంత్రి రోమన్ చెకుషెవ్ అన్నారు.

# మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతి : ప్రధాని, రాష్ట్రపతి నివాళులు



**హైదరాబాద్ పెన్ పవర్:** నేడు సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావ్‌పూలే 200వ జయంతి. ఈ సందర్భంగా ప్రధాని మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ములు నివాళు లర్పించారు. శనివారం ఉదయం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీతో కలిసి పార్లమెంటు ప్రాంగణంలోని ప్రేరణా స్థల్ వద్ద మహాత్మా జ్యోతారావ్ పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ నివాళి కార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, కేంద్ర మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, జెపి నడ్డా, మాజీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్‌లు పాల్గొన్నారు.

కాగా, ఈ సందర్భంగా 'సమానత్వం, న్యాయం, విద్య అనే ఆదర్శాలకు తన జీవితాన్ని అంకితం చేసిన దార్శనిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్నాను. ఆయన మహిళలు, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణలో మార్గదర్శకుడు. అతని కృషి వల్ల, విద్య సాధికారతకు ఒక శక్తివంతమైన సాధనంగా మారింది.

ఈ సంవత్సరం మనం ఆయన 200వ జయంతి ఉత్సవాలను ప్రారంభిస్తున్నాము. సామాజిక ప్రగతి సాధనలో ఆయన ఆలోచనలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని ఆశిస్తున్నాము' అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు.

# నోట్ల కట్టల కుంభకోణంలో జస్టిస్ యశ్వంత్‌వర్మ రాజీనామా

**హైదరాబాద్ పెన్ పవర్:** నోట్ల కట్టల కుంభకోణం నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్‌వర్మ శుక్రవారం తన పదవికి రాజీనామా చేశారు. తనపై జరుగుతున్న పార్లమెంటరీ విచారణ నుండి కూడా ఆయన వైదొలగారు. గతేడాది మార్చిలో ఢిల్లీలోని యశ్వంత్ వర్మ నివాసంలో అగ్ని ప్రమాదం సందర్భంగా భారీ ఎత్తున నోట్ల కట్టలు బయటపడడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆ సమయంలో వర్మ ఢిల్లీ హైకోర్టులో జడ్జిగా పనిచేస్తున్నారు. ఈ ఘటన తరువాత ఆయనను అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయడంతోపాటు, న్యాయ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. తరువాత ఆయనను పదవి నుండి తొలగించే ప్రక్రియను ప్రారంభించారు. జస్టిస్ వర్మను తొలగించాలని కోరుతూ రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించాలని కోరేందుకు దిగువ సభకు చెందిన వందమందికి పైగా సభ్యులు సంతకాలు చేసిన తీర్మానం నోటీసును అందుకున్న అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా విచారణా కమిటీని ఏర్పాటు చేశారు. తనను తొలగించడానికి తీర్మానాన్ని ఆమోదించాలని స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ వర్మ పెట్టుకున్న పిటిషన్‌ను ఈ ఏడాది ప్రారంభంలో సుప్రీం కోర్టు తిరస్కరించింది. "ప్రస్తుత విచారణా క్రమంలో పాల్గొనడాన్ని కొనసాగించడం ద్వారా, తద్వారా? ఆ డబ్బు ఎక్కడ నుండి వచ్చింది అనే సమాధానం చెప్పలేని ఒక ప్రశ్నకు సమాధానం ఇవ్వాలని నన్ను కోరే ఈ ప్రక్రియను చట్టబద్ధం చేయడం ద్వారా నేను, నాకూ, ఈ వ్యవస్థకు తీరని అగౌరవాన్ని, అన్యాయాన్ని చేసిన వాడనవుతాను." అని జస్టిస్ వర్మ విచారణ కమిటీని ఉద్దేశించి రాసిన 13 పేజీల లేఖలో పేర్కొన్నారు. "నా నిర్ణయం తీవ్రత గురించి తెలిసిన వ్యక్తిగా, అత్యంత తీవ్రమైన విచారంతో నేను వైదొలగుతున్నాను" అని తెలిపారు. ఈ కేసులో పరిణామాలన్నింటినీ వివరించడంతోపాటు తన నివాసంలో దొరికిన ఆ డబ్బు తనది కాదని కూడా పేర్కొన్నారు.



# ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ఇంటిపై దాడి

**హైదరాబాద్ పెన్ పవర్:** ఓపెన్‌ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ ఇంటిపై దాడి జరిగింది. శాన్‌ఫ్రాన్సిస్కోలోని శామ్ ఇంటిపై గుర్తుతెలియని వ్యక్తి మొలటోవ్ కాక్‌టెయిల్ (పెట్రోలు బాంబు)ను విసిరాడు. దీంతో ఇంటి గేటుకి మంటలు అంటుకున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున 4:12 గంటల సమయంలో గుర్తుతెలియని ఓ వ్యక్తి శామ్ ఇంటిపై మండే పరికరాన్ని విసిరి పారిపోయాడని పోలీసులు పేర్కొన్నారు. సమాచారం అందిన వెంటనే తమ బృందం ఘటనా స్థలికి చేరుకుందన్నారు. దాడిలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని

ధ్రువీకరించారు. అయితే, ఘటన సమయంలో శామ్ ఇంట్లోనే ఉన్నారా, లేదా అనే దానిపై స్పష్టత లేదు. ఈ దాడి వెనుక గల ఉద్దేశం ఏంటో కూడా తెలియరాలేదు. ఇక, దీనితర్వాత ఓపెన్ ఏఐ (ాజూవనింఎ) ప్రధాన కార్యాలయానికి నిప్పు పెడతామని బెదిరింపులు కూడా వచ్చాయన్నారు. ఈ ఘటనకు సంబంధించి 20 ఏళ్ల యువకుడిని అనుమానితుడిగా

భావించి అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. శామ్ ఇంటిపై దాడి, ప్రధాన కార్యాలయానికి వచ్చిన బెదిరింపులను సంస్థ ప్రతినిధి ఒకరు ధ్రువీకరించారు. వీటి దర్యాప్తులో పోలీసులకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

# బిట్ కాయిన్ బబుల్ పేలనుందా..?



ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టోకరెన్సీ అయిన బిట్‌కాయిన్ గత కొన్ని సంవత్సరాలుగా భారీగా ప్రాచుర్యం పొందింది. పెట్టుబడుల కోసం, అంతర్జాతీయ లావాదేవీల కోసం చాలా మంది దీనిని ఉపయోగిస్తున్నారు. అయితే ఇటీవల బిట్‌కాయిన్ భవిష్యత్తుపై కొన్ని కొత్త ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా క్వాంటమ్ టెక్నాలజీ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో క్రిప్టో భద్రతపై చర్చ మొదలైంది. బిట్‌కాయిన్ ధరలో తరచూ మార్పులు కనిపిస్తున్నాయి. ప్రపంచ రాజకీయ పరిస్థితులు, ఆర్థిక పరిస్థితులు కూడా దీనిపై ప్రభావం చూపుతున్నాయి. చాలామంది ఈ మార్పులను తాత్కాలికంగా భావిస్తున్నప్పటికీ, కొందరు నిపుణులు మాత్రం భవిష్యత్తులో పెద్ద సాంకేతిక మార్పులు వస్తే బిట్‌కాయిన్ విలువపై ప్రభావం పడే అవకాశం ఉందని చెబుతున్నారు. దీంతో పెట్టుబడిదారుల్లో కొంత అనిశ్చితి కనిపిస్తోంది. ఇటీవల గూగుల్ క్వాంటమ్ ఏఐ చేసిన ఒక అధ్యయనంలో క్రిప్టోకరెన్సీల భద్రతపై ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. కొన్ని సిస్టమ్‌లను “క్వాంటమ్ రిజిస్టెంట్” అని భావిస్తున్నప్పటికీ, బిట్‌కాయిన్ విషయంలో ఇంకా పూర్తిగా భద్రత ఉందని చెప్పలేమని నిపుణులు పేర్కొన్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ మరింత అభివృద్ధి చెందితే బిట్‌కాయిన్ సెక్యూరిటీపై ప్రభావం పడే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇప్పటివరకు బిట్‌కాయిన్ భద్రతను చెరిపేయడానికి లక్షల సంఖ్యలో క్వాంటమ్ క్యూబిట్స్ అవసరం అవుతాయని భావించేవారు. అయితే తాజా నివేదికల ప్రకారం ఆ సంఖ్య ఇప్పుడు గత అంచనాల కంటే చాలా తగ్గిందని తెలుస్తోంది. అయితే ప్రస్తుతం అలాంటి శక్తివంతమైన క్వాంటమ్ కంప్యూటర్ ఇంకా తయారు కాలేదు. అయినప్పటికీ భవిష్యత్తులో టెక్నాలజీ వేగంగా అభివృద్ధి చెందితే ఈ అంశంపై జాగ్రత్తలు అవసరం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. క్వాంటమ్ టెక్నాలజీ మరింత అభివృద్ధి చెందితే క్రిప్టో ట్రాన్సాక్షన్ల సమయంలో కొత్త రకమైన ప్రమాదాలు ఏర్పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, ఒక వ్యక్తి బిట్‌కాయిన్ పంపుతున్న సమయంలో ట్రాన్సాక్షన్ పూర్తికాకముందే దానిలో జోక్యం చేసి మోసాలకు పాల్పడే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. అందుకే భవిష్యత్తులో క్రిప్టో రంగంలో మరింత బలమైన భద్రతా వ్యవస్థలు అవసరమని సూచిస్తున్నారు.

# 2.22 లక్షల పన్ను వివాదాల పరిష్కారం




పన్ను చెల్లింపుదారుల వివాదాలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు ఆదాయపు పన్ను విభాగం వేగంగా అడుగులు వేస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 2,22,540 అప్పీళ్లను పరిష్కరించినట్లు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు (సీబీడీటీ) పేర్కొంది. 2024-25లో పరిష్కరించిన వివాదాలతో పోలిస్తే, ఈ సంఖ్య 29% అధికమని సీబీడీటీ ఛైర్మన్ రవి అగర్వాల్ తెలిపారు. ఆదాయపు పన్ను సిబ్బందికి ఆయన రాసిన లేఖలో గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన సమష్టి విజయాలను కొనియాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2026-27)లోనూ పారదర్శక - సమర్థ పన్నుల వ్యవస్థను అందించడమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు. పన్ను ఎగవేతలకు అడ్డుకట్ట వేసేందుకు గణాంకాల విశ్లేషణ, నిఘా ఆధారిత విధానాలను పటిష్టం చేసినట్లు వివరించారు. తప్పుడు మినహాయింపుల క్లెయిములు, వ్యాపార ఆదాయాలను తగ్గించి చూపించడం వంటివి అరికట్టేందుకు, దేశవ్యాప్తంగా అంశాల ఆధారంగా దర్యాప్తులు చేపట్టినట్లు వివరించారు. డిజిటల్ రికార్డుల్లోకి స్వచ్ఛంద సంస్థలు: ధార్మిక సంస్థలు, మినహాయింపుల విభాగం కింద గత ఆర్థిక సంవత్సరంలో 1.56 లక్షల ట్రస్టులకు రిజిస్ట్రేషన్లు, పునరుద్ధరణలు కల్పించినట్లు సీబీడీటీ ఛైర్మన్ తెలిపారు. కాగితాలకే పరిమితమైన ఈ సంస్థల రికార్డులను ఐటీ శాఖ డిజిటల్ రూపంలోకి మార్చింది. 2026 ఐటీ విభాగానికి ఎంతో కీలకమని రవి అగర్వాల్ స్పష్టం చేశారు. నూతన ఆదాయపు పన్ను చట్టం-2025 అమల్లోకి రావడమే ఇందుకు కారణమన్నారు.

# గంట తర్వాతే 10వేలు జమ..
# యూపీఐ లావాదేవీల్లో ఆర్బీఐ కొత్త రూల్స్?




యూపీఐ సేవలు.. భారతీయ ఆర్థిక రంగ ముఖచిత్రాన్నే మార్చేశాయి. రోజూ కోట్లాది లావాదేవీలు అలవోకగా జరిగిపోతున్నాయిప్పుడు. అయితే అంతే స్థాయిలో ఆన్‌లైన్ మోసాలూ పెరిగిపోతున్నాయి. అక్రమార్కుల దెబ్బకు అమాయకులు పెద్ద ఎత్తున నష్టపోతున్నదీ చూస్తూనే ఉన్నాం. నిజానికి బ్యాంక్ ఖాతాదారులు ఈ కేటుగాళ్ల బారినపడకుండా ఆర్బీఐ ఎప్పటికప్పుడు అనేక రకాల నిర్ణయాలను, చర్యలను తీసుకుంటున్నది. ఈ క్రమంలోనే ఓ కొత్త ప్రతిపాదనను చేసినట్టు సమాచారం. రూ.10,000, ఆపై నగదు మొత్తాలను గూగుల్‌పే, ఫోన్‌పే తదితర యూపీఐ వేదికల ద్వారా పంపినప్పుడు.. అది రిసీవర్ ఖాతాలో క్రెడిట్ అవ్వాలంటే గంట సమయం పట్టేలా రూల్స్‌ను మార్చాలని చూస్తున్నది. కానీ సెండర్ అకౌంట్ నుంచి వెంటనే సదరు మొత్తం డెబిట్ అయినట్టు చూపిస్తుంది. అయినప్పటికీ ఒకవేళ ఏవైనా పొరపాట్లు జరిగినా, ఒకరికి బదులుగా మరొకరికి పంపించామనుకున్నా, పంపినవారు సదరు లావాదేవీని వద్దని భావించినా లేదా మోసపోయామని గుర్తించినా.. ఆ సొమ్ము బ్యాంకర్ల సహకారంతో తిరిగి వారి ఖాతాలోకే వచ్చేలా నిబంధనల్ని మార్చాలని ఆర్బీఐ చూస్తున్నదని చెప్తున్నారు. మరోవైపు బ్యాంకులు సైతం ఈ గంట సమయంలో క్రాస్ చెక్ చేసుకోవడానికి సమయం ఉంటుందని, లావాదేవీ అసాధారణంగా కనిపించినా, ఓ కొత్త ఖాతాలోకి భారీ మొత్తం వెళ్తున్నా.. ఖాతాదారులను అలర్ట్ చేయవచ్చన్న అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి.

# స్విగ్గీ నుంచి వైదొలిగిన నందన్ రెడ్డి

ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేస్తే, ఆహారాన్ని సరఫరా చేసే ప్లాట్‌ఫామ్ స్విగ్గీ నుంచి మరో సహవ్యవస్థాపకుడు నందన్ రెడ్డి వైదొలగనున్నారు. శ్రీహర్ష మాజేటి, రాహుల్ జైమిని, నందన్ రెడ్డి కలిసి 2014 ఆగస్టులో ఈ సంస్థను స్థాపించారు. 2020లో కంపెనీ నుంచి రాహుల్ జైమిని తప్పుకుని, పెస్టో టెక్ పేరుతో సొంతంగా కంపెనీని ప్రారంభించారు. ఇప్పుడు నందన్ కూడా అదేబాట పట్టారు. సొంతంగా కొత్త అంకుర సంస్థను అభివృద్ధి చేయడం పైనే ఎక్కువ సమయం వెచ్చించాలని నందన్‌రరెడ్డి అనుకుంటున్నారని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. స్విగ్గీ గ్రూపు సీఈఓగా మరో సహవ్యవస్థాపకుడు శ్రీహర్ష మాజేటి వ్యవహరిస్తున్నారు. స్విగ్గీలో 20 శాతానికి పైగా వాటాతో అతిపెద్ద వాటాదారుగా ఉన్న ప్రోసస్ తన నామినీ డైరెక్టర్లలో మార్పులు చేయనుంది. రోజర్ క్లార్క్ రబాలియస్ నామినీ డైరెక్టరు పదవికి రాజీనామా చేస్తారు. ఈ స్థానాన్ని రెనాన్ డె కాస్ట్రో ఆల్వెస్ పింటో భర్తీ చేస్తారు. బోర్డు సభ్యుల సంఖ్యను పెంచే యోచనలోనూ స్విగ్గీ ఉంది. 2015లో స్విగ్గీలో

చేరి, వైస్‌ప్రెసిడెంట్‌గా కార్యకలాపాలు నిర్వహించిన ఫణి కిషన్ అద్దేపల్లిని 2021 జులైలో కంపెనీ సహవ్యవస్థాపకుడిగా పదోన్నతి కల్పించారు. ప్రస్తుతం చీఫ్ గ్రోత్ ఆఫీసర్‌గా వ్యవహరిస్తున్న ఫణి కిషన్, ముఖ్య ఆర్థిక అధికారి రాహుల్ బోత్రా స్విగ్గీ బోర్డులో చేరనున్నారు. ఈ నిర్ణయానికి వాటాదార్లు అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది.



## అదానీ బిడ్‌పై వేదాంత సవాల్




జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ (జెఏఎల్) దివాలా పరిష్కార ప్రక్రియ (ఐబిసి)లో భాగంగా అదానీ ఎంటర్‌ప్రైజెస్ బిడ్‌ను ఎంపిక చేయడాన్ని మైనింగ్ దిగ్గజం వేదాంత గ్రూప్ ఎన్‌సిఎల్‌టిలో సవాలు చేసింది. అదానీ సమర్పించిన రూ.14,535 కోట్ల బిడ్ కంటే తమ ఆఫర్ స్థూల విలువ రూ.3,400 కోట్లు, నికర విలువలో రూ.500 కోట్లు ఎక్కువగా ఉన్నప్పటికీ రుణదాతల కమిటీ తక్కువ ధరకే మొగ్గు చూపడంపై వేదాంత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. రుణదాతలు అనుసరించిన మూల్యాంకన పద్ధతులు పారదర్శకంగా లేవని.. ఆస్తుల విలువను గరిష్టం చేయాలనే దివాలా చట్టం ప్రధాన లక్ష్యాన్ని పక్కన పెట్టి అసంబద్ధమైన స్కోరింగ్ పద్ధతులతో తమను తప్పించారని వేదాంత తరపు న్యాయవాది వాదించారు. మరోవైపు రుణదాతల కమిటీ తమ నిర్ణయాన్ని సమర్థించుకుంటూ మొత్తం ప్రక్రియ ఐబిసి నిబంధనల ప్రకారమే జరిగిందని స్పష్టం చేసింది. కేవలం అత్యధిక ధర కోట్ చేసినంత మాత్రాన బిడ్ దక్కదని.. నగదు లభ్యత, ప్రాజెక్టును అమలు చేయగల సామర్థ్యం వంటి అనేక అంశాలను పరిగణనలోకి తీసుకున్నామని తెలిపింది. దాదాపు రూ.57,185 కోట్ల అప్పుల్లో ఉన్న జెఏఎల్ గ్రూప్‌నకు నోయిడాలో విలువైన రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు, సిమెంట్ ప్లాంట్లు, హోటళ్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం ఎన్‌సిఎల్‌టిలో విచారణలో ఉండగా తుది తీర్పు వచ్చే వరకు ఈ కొనుగోలు ప్రక్రియ ట్రిబ్యునల్ పరిధిలోనే కొనసాగుతుందని ఆ వర్గాలు తెలిపాయి.

## క్లీన్ ఎనర్జీలో విస్తృతావకాశాలు




ప్రముఖ పారిశ్రామికవేత్తల అసోసియేషన్ ఫిక్కీ నెట్ జీరో ఫోరం సదస్సులో భారత క్లీన్ ఎనర్జీ లక్ష్యాలపై విస్తృతంగా చర్చించారు. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన భారత్ 150 గిగావాట్ సౌర విద్యుత్ సామర్థ్యంతో ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరిందని, రాబోయే నాలుగేండ్లలో ఈ రంగం 51 లక్షల గ్రీన్ జాబ్స్‌ను సృష్టిస్తుందని కేంద్ర పునరుత్పాదక శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. ఈ రంగంలో విస్తృతావకాశాలు ఉన్నాయ న్నారు. మొత్తం విద్యుత్ సామర్థ్యంలో సుమారు 50-55 శాతం పునరుత్పాదక శక్తి వనరుల నుంచే వస్తోం దన్నారు. ఫిక్కీ నెట్ జీరో ఫోరం పెట్టుబడులు ఆకర్షించడంలో, భాగస్వా మ్యాలను పెంపొం దించ డంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. సోలార్ వాహనాల వల్ల ప్రయాణ ఖర్చు కిలో మీటరుకు కేవలం 60 పైసలకు తగ్గుతుందని తెలంగాణ ఇంధన శాఖ కార్యదర్శి నవీన్ మిట్టల్ వివరించారు. పర్యావరణ హిత ఇంధన వనరుల దిశగా భారత్ వేగంగా అడుగులు వేస్తోందని ఈ సదస్సు స్పష్టం చేసింది.

## ఓలా ఎలక్ట్రిక్ షేర్ల నెలలోనే 71% లాభం




ఒకప్పుడు ఎలక్ట్రిక్ టూ-వీలర్ మార్కెట్‌లో రారాజుగా వెలిగి, ఆ తర్వాత వరుస ఎదురుదెబ్బలతో కుదేలైన ఓలా ఎలక్ట్రిక్ మళ్ళీ ఫామ్‌లోకి వచ్చింది. గత ఆరు నెలలుగా నష్టాల ఊబిలో కూరుకుపోయిన ఈ షేరు, ఇప్పుడు రాకెట్‌లా దూసుకెళ్తోంది. కేవలం ఈ ఏప్రిల్ నెలలోనే 71 శాతం లాభపడి ఇన్వెస్టర్లకు బంపర్ ప్రాఫిట్స్ అందిస్తోంది. గత ఏడాది కాలంగా ఓలా ఎలక్ట్రిక్ షేరు భారీ ఒడిదుడుకులను ఎదుర్కొంది. కస్టమర్ల అసంతృప్తి, సర్వీస్ సమస్యలు, పోటీ పెరగడం వంటి కారణాలతో షేరు ధర భారీగా పడిపోయి ఒకానొక దశలో రూ. 21.25 (52 వారాల కనిష్ఠం) వద్దకు చేరుకుంది. అయితే, ఈ ఏప్రిల్ నెలలో సీన్ రివర్స్ అయింది. ఇవాళ ఒక్కరోజే 12.55 శాతం జంప్ చేసి రూ. 40.90 వద్ద ముగిసింది. మార్చి నెలలో కంపెనీ అమ్మకాలు ఊహించని రీతిలో పెరగడం ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని పెంచింది. కస్టమర్ల ఫిర్యాదులను సీరియస్‌గా తీసుకున్న కంపెనీ, సర్వీస్ సెంటర్ల నాణ్యతను పెంచడంపై దృష్టి సారించింది. బెంగళూరు కేంద్రంగా నడుస్తున్న ఫ్యూచర్ ఫ్యాక్టరీ ద్వారా సొంతంగా బ్యాటరీ ప్యాక్స్ తయారు చేయడం కంపెనీకి పెద్ద ప్లస్ పాయింట్‌గా మారింది. ఈవీ రంగంలో ఇతర కంపెనీల కంటే ముందుండేలా టెక్నాలజీపై ఓలా పెడుతున్న పెట్టుబడులు ఫలితాలను ఇస్తున్నాయి. ఓలా ఎలక్ట్రిక్ ప్రస్తుతం సుమారు రూ. 18,030 కోట్ల మార్కెట్ విలువను కలిగి ఉంది. గత వారం రోజుల్లోనే 35 శాతం మేర లాభపడినప్పటికీ, గత రెండేళ్ల కాలంలో ఈ స్టాక్ ఇంకా 57 శాతం నష్టంలోనే ఉంది. ప్రస్తుత ర్యాలీ ఇలాగే కొనసాగితే త్వరలోనే తన 52 వారాల గరిష్ఠ ధర అయిన రూ. 71.25 దిశగా అడుగులు వేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మొక్కలు ఎండిపోతాయని చింత వద్దు
## ఈ సింపుల్ ట్రిక్ పాటించండి



సమ్మర్ హాలీడేస్ వచ్చాయంటే చాలా మంది టూర్ ప్లాన్ చేస్తుంటారు. సెలవులు వచ్చాయంటే చాలు అందరూ విహారయాత్రలకు ప్లాన్ చేస్తారు. కొందరు సొంతుళ్లకు వెళ్తుంటారు. అయితే గార్డెనింగ్ ఇష్టపడే వారికి ఉన్న పెద్ద సమస్య మొక్కలు. మనం ఇంట్లో లేని సమయంలో వాటికి నీరు ఎవరు పోస్తారు? అవి ఎండిపోతాయేమో అనే ఆందోళన ఉంటుంది. టైమ్స్ ఆఫ్ ఇండియా అందించిన ఈ సింపుల్ హ్యాక్ ద్వారా మీ మొక్కలు మీరు వచ్చే వరకు తాజాగా ఉంటాయి. మీరు సెలవుల కోసం ఊరికి వెళ్లేటప్పుడు ఇంట్లోని మొక్కలు ఎండిపోకుండా ఉండటానికి ప్రతిరోజూ నీళ్లు పోయాల్సిన అవసరం లేదు. మీరు ప్రయాణంలో ఉన్నప్పుడు మీ మొక్కలకు నీరు అందించడానికి కాటన్ రోప్ డ్రిప్ సిస్టమ్ లేదా వైలరీ మెథడ్ చాలా సమర్థవంతంగా పనిచేస్తుంది. కాపిల్లరీ వాటరింగ్ సిస్టమ్ ఎలా చేయాలి?: దీని కోసం ఒక పెద్ద నీటి పాత్ర లేదా బకెట్ తీసుకోవాలి. కాటన్ తాడు లేదా నూలు బట్టతో చేసిన పొడవైన ముక్కలు తీసుకోవాలి. ఇప్పుడు ఒక పెద్ద బకెట్ నిండా నీరు నింపి, దానిని మీ మొక్కల కుండీల కంటే కాస్త ఎత్తైన ప్రదేశంలో ఉంచండి. కాటన్ తాడును తీసుకుని, దాని ఒక చివరను బకెట్ అడుగు భాగం వరకు వెళ్లేలా వేయండి. అది నీటిలో పూర్తిగా మునిగి ఉండాలి. ఇప్పుడు తాడు రెండో చివరను మొక్క కుండీలోని మట్టిలో 2 నుండి 3 అంగుళాల లోతుకు పాతిపెట్టండి. ఇలా చేయటం వల్ల కాపిల్లరీ యాక్షన్ ద్వారా తాడు నీటిని పీల్చుకుని, బకెట్ నుండి నిరంతరం తక్కువ మొత్తంలో మొక్కకు అందిస్తూ ఉంటుంది. మట్టి ఎండిపోయినప్పుడల్లా ఈ తాడు ద్వారా తేమ మొక్కకు చేరుతుంది. మొక్కలను నేరుగా సూర్యరశ్మి తగిలే చోట కాకుండా, కొంచెం నీడ ఉన్న ప్రదేశంలో ఉంచితే తేమ ఎక్కువ కాలం ఉంటుంది. మీరు ఎక్కువ రోజులు వెళ్తుంటే బకెట్ పైన మూత పెట్టి, కేవలం తాడు బయటకు వచ్చేలా చూడండి. దీనివల్ల బకెట్‌లోని నీరు ఆవిరి కాకుండా ఉంటుంది. ఒకే పెద్ద బకెట్ నుండి మూడు నాలుగు తాడులు కట్టి వేర్వేరు కుండీలకు నీటిని అందించవచ్చు. ఈ పద్ధతి ద్వారా మీరు 7 నుండి 10 రోజుల పాటు నిశ్చింతగా మీ ట్రిప్‌ను ఎంజాయ్ చేయవచ్చు. ఖరీదైన డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్ అవసరం లేకుండానే, కేవలం ఇంటి వస్తువులతో మీ పచ్చని మొక్కలను కాపాడుకోవచ్చు.

## వంటింట్లో ఎక్కువ క్రిములు ఉండేది ఇందులోనే



ప్రతి ఇంటిలో వంటిల్లు అనేది కీలకంగా ఉంటుంది. వంటిల్లు ఎప్పుడు అయితే శుభ్రంగా ఉంటుందో, అప్పుడే ఆ ఇంటి వారు చాలా ఆరోగ్యంగా ఉంటారు. అందుకే ఎప్పుడూ వంట గది చాలా శుభ్రంగా ఉంచుకోవాలని చెబుతుంటారు. అయితే చాలా మంది గిన్నెలు కడిగే స్పాంజ్ విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తారు. కానీ, వంటింట్లో ఉండే అత్యంత ప్రమాదకరమైన, ఎక్కువ క్రిములు అందులోనే ఉంటాయంట. వంట గదిలో గిన్నెలు తొమడానికి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా స్పాంజ్‌లను ఉపయోగిస్తారు. అయితే చాలా మంది వీటిలో ఎలాంటి క్రీమ్స్ ఉండవు అనుకుంటారు. కానీ ఇందులోనే ప్రమాదకరమైన బ్యాక్టీరియా ఉంటుందని హెచ్చరిస్తున్నారు ఆరోగ్యనిపుణులు. అందుకే తప్పనిసరిగా వీటిని మార్చాలంట. లేకపోతే బ్యాక్టీరియా గిన్నెలపైకి కూడా వచ్చి, తీసుకునే ఆహారంతో పాటు శరీరంలోకి వెళ్లి అనేక రకాల సమస్యలకు కారణం అవుతుందంట. వంట గదిలో ఉండే స్పాంజ్‌లు ఉష్ణోగ్రత , తేమ, ఆహారం వంటి కారణాల వలన ఇందులో సూక్ష్మ క్రిములు ఎక్కువగా పేరుకపోతాయంట. అంతే కాకుండా వీటిని మీరు శుభ్రం చేసినప్పటికీ, సరైన సమయంలో మార్చకపోతే హానీకరమైన బ్యాక్టీరియా వాటిలో పేరుకపోతుందంట. సైంటిఫిక్ రిపోర్ట్స్ అనే జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వంటగది స్పాంజ్‌లు సూక్ష్మజీవులకు ఒక హాట్ స్పాట్‌గా పని చేస్తుందంట. పాత్రలు కడిగే సమయంలో బ్యాక్టీరియా పెరిగి అవి తీసుకునే ఆహారంలోకి కూడా వెళ్ళే ఛాన్స్ ఉన్నదంట. ముఖ్యంగా కోలి, సాల్మోనెల్లా , స్టెఫిలోకాకస్ ఆరియస్ వంటి బ్యాక్టీరియా స్పాంజ్‌లపై దాదాపు 16 రోజుల వరు జీవించి ఉంటాయంట. అందుకే తప్పకుండా మీరు వంట గిన్నెలు శుభ్రం చేయడానికి ఉపయోగించే స్పాంజ్‌లను కనీసం వారం లేదా రెండు వారాలకు ఒకసారి మార్చడం చాలా మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. కొంత మంది మేము వంట గిన్నెలు శుభ్రం చేసిన తర్వాత వాటిని క్లీన్ చేస్తున్నాం కదా అనుకుంటారు. కానీ వాటిని శుభ్రపరిచినా అందులో నుంచి బ్యాక్టీరియా వెళ్లిపోదంట. అందువలన తప్పకుండా వాటిని మార్చడమే ఆరోగ్యానికి చాలా మంచిది. మీరు వారం లేదా రెండు వారాలకు ఒకసారి గిన్నెలు శుభ్రం చేసే స్పాంజ్ మార్చకపోతే దానిలోని బ్యాక్టీరియా మీరు ఆహారం తీసుకునే స్పూన్స్, ప్లేట్స్, ఆహారంలోకి వ్యాపించి, శరీరంలోకి వెళ్తుంది. దీంతో విరేచనాలు,వాంతులు వంటి అనేక సమస్యలు తలెత్తే ఛాన్స్ ఉన్నదంట. అందుకే తప్పనిసరిగా స్పాంజ్‌ల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలంట.

## పచ్చిమిర్చి కడిగేప్పుడు ఈ తప్పులు చేయకండి

పచ్చిమిర్చి కేవలం కారానికే కాదు, ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయి. ఇందులో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లను కూడా పుష్కలంగా ఉంటాయి. కానీ చాలా మంది వాటిని శుభ్రం చేసే విషయంలో చాలా తప్పులు చేస్తారు. సరిగ్గా కడగకుండా వండుతూ ఉంటారు. ఇలా చేయడం ద్వారా వాటిపై ఉన్న బ్యాక్టీరియా ఆహారంలో చేరి మిమ్మల్ని అనారోగ్యం బారీన పడేలా చేస్తాయి కాబట్టి. చాలా మంది వంటకు ముందు పచ్చిమిర్చి ఎక్కువ సేపు వాటర్ నానబెడతారు. కానీ ఇలా నీళ్లలో ఎక్కువ సేపు నానబెట్టడం వల్ల బ్యాక్టీరియా లోపలికి వెళ్లే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మిర్చిపై ఏవైనా గీతలు ఉంటే అవి త్వరగా కుళ్ళిపోతాయి. అలాగే కడిగే ముందు తొడిమలను తొలగించకూడదు. అలా చేస్తే నీరు, మురికి లోపలి గింజల వరకు వెళ్లి ఫంగస్ పట్టేలా చేస్తుంది. అందుకే కడిగి ఆరబెట్టిన తర్వాతే తొడిమలు తీయాలి. అలాగే పచ్చిమిర్చి ఎప్పుడూ వేడి నీటితో కడగవద్దు ఇలా చేయడం ద్వారా దానిపై పొర దెబ్బతింటుంది. వీటిని మళ్లీ స్టోర్ చేస్తే అవి మెత్తబడి, నల్లగా మారుతాయి

పచ్చిమిల్చి చెడిపోకుండా ఉండాలంటే ఒక పాత్రలో సాధారణ నీటిని తీసుకుని, అందులో ఒక టీస్పూన్ ఉప్పు, కొంచెం తెల్ల వెనిగర్ వేసి కలపండి తర్వాత ఈ నీటిలో పచ్చిమిర్చిని వేసి కేవలం 2 నుండి 3 నిమిషాల పాటు ఉంచి, ఆపై శుభ్రమైన నీటితో కడగండి. ఉప్పు, వెనిగర్ సహజ క్రిమిసంహారిణులుగా పనిచేసి పురుగుమందుల అవశేషాలను తొలగిస్తాయి. కడిగిన వెంటనే పచ్చిమిర్చిని ఫ్రిజ్‌లో పెట్టకూడదు. తేమ వల్ల బ్యాక్టీరియా పెరుగుతుంది. అందుకే వీటిని ఒక పొడి కాటన్ బట్టపై లేదా టిష్యూ పేపర్ మీద వేసి పూర్తిగా ఆరనివ్వాలి. పచ్చిమిర్చిని నిల్వ చేయడానికి గాలి చొరబడని డబ్బాను వాడండి. డబ్బా అడుగున ఒక టిష్యూ పేపర్ వేయడం వల్ల అదనపు తేమను అది పీల్చుకుంటుంది. నిల్వ చేసే ముందు పండిపోయిన లేదా కుళ్ళిపోయిన మిర్చి ఉంటే వాటిని వేరు చేయండి. ఒక్క పాడైన మిర్చి ఉన్నా అది మిగతా వాటన్నింటినీ పాడు చేస్తుంది. ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల పచ్చిమిర్చి ఎక్కువ కాలం తాజాగా ఉండటమే కాకుండా, వాటిలోని పోషకాలు కూడా అలాగే ఉంటాయి.

# పిల్లలు టూత్‌పేస్ట్ మింగేస్తున్నారా!



మీ పిల్లలు బ్రష్ చేసేటప్పుడు పేస్ట్‌ను మింగేస్తున్నారా? అయితే ఇది మీకు చేదు వార్తే.. మనం మామూలుగా తీసుకునే ఈ చిన్న విషయం, మీ పిల్లల మేధోశక్తిని తగ్గించడమే కాకుండా.. వారి ఎముకలను కూడా బలహీనపరుస్తుందని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. చిన్న పిల్లలకు బ్రష్ చేయించడం అనేది తల్లులకు ఒక పెద్ద యుద్ధం లాంటిదే. రంగురంగుల ప్యాకింగ్‌లు, తీపి రుచులతో వచ్చే టూత్‌పేస్ట్‌లను చూసి పిల్లలు వాటిని మింగేయడానికి ఆసక్తి చూపిస్తుంటారు. ఏదో ఒకసారి పొరపాటున మింగితే పర్వాలేదు కానీ ఇది అలవాటుగా మారితే మాత్రం వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. టూత్‌పేస్ట్‌లలో దంతాల రక్షణ కోసం వాడే ఫ్లోరైడ్, పరిమితికి మించితే విషతుల్యంగా మారుతుంది. దీర్ఘకాలం పాటు పేస్ట్‌ను మింగే అలవాటు ఉన్న పిల్లల్లో ఈ ఫ్లోరైడ్ ఎముకల్లోనూ శరీరంలోని ఇతర అవయవాల్లోనూ పేరుకుపోతుంది. దీనివల్ల రెండు ప్రధాన ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. స్కెలిటల్ ఫ్లోరోసిస్: ఇది మరింత ప్రమాదకరమైనది. ఎముకలు పెళుసుగా మారి, చిన్న దెబ్బలకే విరిగిపోయే ప్రమాదం ఉంది. భవిష్యత్తులో కీళ్ల నొప్పులకు ఇది దారితీస్తుంది. ఇటీవలి పరిశోధనల్లో తేలిన మరో షాకింగ్ విషయం ఏమిటంటే.. శరీరంలో ఫ్లోరైడ్ స్థాయిలు అధికమైతే పిల్లల మేధోశక్తి తగ్గే అవకాశం ఉంది. మెదడు ఎదుగుదలపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిల్లలకు బ్రష్ చేసేటప్పుడు పేస్ట్ పరిమాణం విషయంలో తల్లిదండ్రులు ఈ నియమాలు తప్పక పాటించాలి.. 3 ఏళ్లలోపు పిల్లలకు: కేవలం ఒక బియ్యపు గింజంత పరిమాణం మాత్రమే. 3 నుండి 6 ఏళ్ల పిల్లలకు: ఒక బఠాణీ గింజంత మాత్రమే వాడాలి. మౌత్ ఫ్రెషనర్లు: అత్యవసరమైతే తప్ప చిన్న పిల్లలకు మౌత్ వాష్‌లు లేదా ఫ్రెషనర్లు వాడకపోవడమే మంచిది. ఫ్లోరైడ్ రహిత పేస్టు: చిన్న పిల్లలకు ప్రారంభంలో ఫ్లోరైడ్ ఫ్రీ టూత్‌పేస్ట్‌లను అలవాటు చేయడం ఉత్తమం. పర్యవేక్షణ: పిల్లలు బ్రష్ చేస్తున్నంత సేపు వారిపై నిఘా ఉంచాలి. పేస్ట్‌ను ఉమ్మివేయడం వారికి నేర్పించాలి. తియ్యని రుచులకు దూరంగా: మరీ ఎక్కువ తీపి లేదా ఫ్రూట్ ఫ్లేవర్స్ ఉన్న పేస్ట్‌ల కంటే తక్కువ రుచి ఉన్న వాటిని ఎంచుకుంటే వారు తినడానికి ఇష్టపడరు. కూర్చుని కాకుండా: పిల్లలకు బ్రష్ చేయించేటప్పుడు వారి తల కొంచెం ముందుకు వంగి ఉండేలా చూస్తే పేస్ట్ లోపలికి వెళ్లే అవకాశం తగ్గుతుంది. పిల్లల చిరునవ్వు ఎంత ముఖ్యమో, వారి ఆరోగ్యం అంతకంటే ముఖ్యం. పేస్ట్ రుచిగా ఉందని వారు తింటుంటే ముచ్చటపడకుండా, దానివల్ల కలిగే అనర్థాలను గుర్తించి జాగ్రత్తపడండి.

# మిగిలిపోయిన సబ్బులతో ఇన్ని ఉపయోగాలా.?



మిగిలిపోయిన సబ్బు ముక్కలను పడేయాల్సిన అవసరం లేదు. పేపర్ సోప్‌ల తయారీ నుంచి తాళాలు, జిప్‌లను ఈజీ చేయడం వరకు, బట్టల వాసన పోగొట్టడం నుంచి షూలను శుభ్రం చేయడం వరకు అనేక గృహోపయోగాలకు వీటిని సమర్థవంతంగా వినియోగించవచ్చు. ఈ చిట్కాలతో వ్యర్థాలను తగ్గించి, ఇంటి పనులను సులభతరం చేసుకోండి. సాధారణంగా మనం పడేసే చిన్న చిన్న సబ్బు ముక్కలతో ఇంట్లోనే ఎన్నో రకాల ప్రయోజనాలు పొందవచ్చు. ఆ పది అద్భుతమైన చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. 1. పేపర్ సోప్ తయారీ:సబ్బు ముక్కలను తురిమి, నీటితో కరిగించి పేస్ట్‌లా చేయాలి. దీనిని ఒక పేపర్‌కు రెండు వైపులా పూసి ఆరబెడితే, ప్రయాణాల్లో వాడుకోవడానికి వీలుగా ఉండే 'పేపర్ సోప్' సిద్ధమవుతుంది. 2. క్లీనింగ్ బ్యాగ్:మిగిలిన సబ్బు ముక్కలను నెట్టెడ్ బ్యాగ్‌లో లేదా పాత సాక్స్‌లో వేసి బేసిన్ దగ్గర ఉంచితే, చేతులు కడుక్కోవడానికి లేదా సింక్ శుభ్రం చేయడానికి చాలా సౌకర్యంగా ఉంటుంది. 3. తాళాలు సులువుగా తిరగడానికి:పాత తాళాలు బిగుతుగా ఉంటే, తాళం చెవికి రెండు వైపులా సబ్బును రుద్ది వాడండి. దీనివల్ల తాళం సులభంగా తెరుచుకుంటుంది. 4. తలుపుల శబ్దాల నివారణ: తలుపులు తీసేటప్పుడు వచ్చే కిర్రుమనే శబ్దాలను ఆపడానికి కీళ్ల వద్ద సబ్బును రుద్దాలి. ఇది నూనె కంటే మెరుగ్గా పనిచేస్తుంది. కింద పడి మురికి అవ్వదు. 5. బీరువాలో సువాసన: బట్టల బీరువాలో మంచి వాసన కోసం సబ్బు ముక్కను టిష్యూ పేపర్‌లో చుట్టి ఉంచండి. ఇది దుర్వాసనను పోగొట్టి బట్టలు తాజాగా ఉండేలా చేస్తుంది.

6. కుట్టుపనిలో సాయం: జీన్స్ వంటి దళసరి బట్టలు కుట్టేటప్పుడు సూది సులభంగా దిగదు. అప్పుడు సూదిని సబ్బులో రెండు మూడు సార్లు గుచ్చి తీస్తే, అది బట్టలోకి సులువుగా వెళ్తుంది. 7. సూట్‌కేసుల సంరక్షణ: చలికాలపు బట్టలు లేదా ఎక్కువ కాలం నిల్వ ఉంచే సూట్‌కేసుల్లో సబ్బు ముక్కలను

ఉంచడం వల్ల బట్టలు మంచి సువాసనతో ఉంటాయి. 8. జిప్పులు ఫ్రీగా రావడానికి:హ్యాండ్‌బ్యాగులు లేదా జాకెట్ల జిప్పులు ఆగిపోతే, వాటిపై సబ్బును రుద్దండి. అది లూబ్రికెంట్‌లా పనిచేసి జిప్పు సులభంగా కదిలేలా చేస్తుంది. 9. షూల దుర్వాసన దూరం: షూల నుంచి వచ్చే చెడు వాసనను పోగొట్టడానికి, చిన్న సబ్బు ముక్కను పల్చటి క్లాత్‌లో చుట్టి రాత్రంతా షూ లోపల ఉంచితే ఉదయానికి మంచి వాసన వస్తుంది. 10. గార్డెనింగ్ చిట్కా: మొక్కల పని చేసేటప్పుడు గోళ్ళల్లో మట్టి చేరకుండా ఉండాలంటే, ముందుగా గోళ్ళతో సబ్బును గీకాలి. అలాగే ఒక సాక్స్‌లో సబ్బు ముక్కలు వేసి గార్డెన్‌లో వేలాడదీస్తే పని పూర్తయ్యాక చేతులు కడుక్కోవడానికి వీలుగా ఉంటుంది. ఇలా వ్యర్థంగా పారేసే సబ్బు ముక్కలను తెలివిగా వాడటం వల్ల డబ్బు ఆదా అవ్వడమే కాకుండా పనులు కూడా సులభమవుతాయి.

# కిచెన్ టవల్స్ జిడ్డు వదలట్లేదా



వంటగదిలో మనం వాడే బట్టలు నూనె జిడ్డు, మసాలా మరకలతో త్వరగా పాడైపోతుంటాయి. ఎంత ఉతికినా ఆ జిడ్డు వదలక చిరాకు తెప్పిస్తుంటాయి. ఇంది ప్రతి ఇంట్లో మహిళలు ఫేస్ చేసే పెద్ద సమస్యా.. కానీ ఇకపై మీరు ఈ మురకలను తొలగించేందుకు కష్టపడాల్సిన అవసరం లేదు. మేం చెప్పబోయే ఈ సింపుల్ చిట్కాలను పాటించి మీ వంటింటి బట్టలను మళ్ళీ కొత్తవాటిలా మెరిపించవచ్చో. మన వంటగదిలో ఉపయోగించే ముఖ్యమైన వస్తువుల్లో కిచెన్ టవాల్స్ కూడా ఒకటి. చేతులు తుడుచుకోవడం నుండి వేడి పాత్రలను పట్టుకోవడం వరకు ప్రతిదానిలో ఇవి ఉండాల్సిందే. ఇవి లేకపోతే అసలు కిచెన్‌లో పనే గడవదు. అయితే వీటిని ఎక్కువగా వాడడం వల్ల కొన్ని సార్లు మురికిగా మారుతాయి. వాటి నుంచి దుర్వాసన కూడా వస్తుంది. కొన్నిసార్లు, సబ్బుతో ఉతికిన తర్వాత కూడా, మరకలు గానీ, జిగురు గానీ పూర్తిగా పోవు. కానీ ఇక నుంచి మీరు కంగారు పడాల్సిన అవసరం లేదు. కొన్ని సులభమైన ఇంటి చిట్కాలతో, మీరు వాటిని శుభ్రంగా, తాజాగా, మళ్లీ కొత్త వాటిలాగా మార్చుకోవచ్చు. వేడి నీరు, డిష్ వాష్ లిక్విడ్: నూనె జిడ్డును వదిలించడంలో వేడి నీరు అద్భుతంగా పనిచేస్తుంది. ఇందుకోసం ఒక బకెట్‌లో బాగా మరిగించిన వేడి నీటిని తీసుకోండి. అందులో కొంచెం డిష్ వాష్ లిక్విడ్ కలపండి. ఈ నీటిలో జిడ్డు పట్టిన బట్టలను 2–3 గంటల పాటు నానబెట్టండి. డిష్ వాష్ జెల్ నూనెను త్వరగా కరిగిస్తుంది, ఆ తర్వాత మామూలుగా ఉతికేస్తే జిడ్డు మాయమవుతుంది.

తెల్ల వెనిగర్ : వెనిగర్‌తో కూడా మీరు కిచెన్ టవాల్స్‌ను త్వరగా శుభ్రం చేయవచ్చు. వెనిగర్ కేవలం మరకలనే కాకుండా, బట్టల నుండి వచ్చే చెడు వాసనను కూడా పోగొడుతుంది. ఇందుకోసం అర కప్పు వెనిగర్‌ను నీళ్లలో కలపండి. అందులో కిచెన్ టవల్స్‌ను కాసేపు నానబెట్టండి. తర్వాత పిండి ఆరేయండి. వెనిగర్‌లోని యాసిడ్ గుణాలు మొండి జిడ్డు పొరను వదులుగా చేస్తాయి, దీనివల్ల బట్టలు తళతళలాడుతాయి. బేకింగ్ సోడా: పాతబడిన, మొండి మరకలకు బేకింగ్ సోడా ఒక చక్కని పరిష్కారం. బేకింగ్ సోడాతో కిచెన్ టవాల్స్‌ను క్లీన్ చేసేందుకు. గోరువెచ్చని నీటిలో రెండు చెంచాల బేకింగ్ సోడా వేసి కలపండి. ఈ నీటిలో కిచెన్ టవాల్స్‌ను నానబెట్టండి. కాసేపటి తర్వాత వాటిని మంచినీటిలో పిండి ఆరేయండి. ఇలా చేయడం వల్ల మరకలు పోవడమే కాకుండా, బట్టల్లో ఉండే బ్యాక్టీరియా కూడా నశిస్తుంది. నిమ్మరసం: నిమ్మరసం సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా పనిచేస్తుంది. ఇది మీ టవాల్స్‌పై ఉన్న జిడ్డును త్వరగా పోగొడుతుంది. ఇందుకోసం ఎక్కువగా జిడ్డు ఉన్న చోట నేరుగా నిమ్మరసాన్ని రుద్దండి. లేదా నీళ్లలో నిమ్మరసం వేసి ఆ నీటిలో బట్టలను వేసి కాసేపు మరిగించండి. తర్వాత దాన్ని మంచినీటిలో పిండి ఆరేయండి. ఇలా చేయడం వల్ల నూనె వల్ల ఏర్పడిన పసుపు రంగు మరకలు పోయి, బట్టలు మంచి సువాసన వస్తాయి. కిచెన్ టవల్స్ మరీ ఎక్కువగా మురికి అయ్యే వరకు ఆగకుండా, రెండు రోజులకు ఒకసారి పైన చెప్పిన పద్ధతుల్లో శుభ్రం చేసుకుంటే అవి ఎప్పుడూ తాజాగా ఉంటాయి.

## అభిషేక్-హెడ్ తుఫాన్ బ్యాటింగ్.. పంజాబ్ కింగ్స్ టార్గెట్ ఎంతంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో భాగంగా పంజాబ్ కింగ్స్ తో జరుగుతున్న సన్ రైజర్స్ హైదరాబాద్ పంజా విసిరింది. నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగులు చేసింది. ఎస్ఆర్?హెచ్ ఓపెనర్ అభిషేక్ శర్మ విధ్వంసకరమైన బ్యాటింగ్ తో విరుచుకుపడగా, మరోవైపు హెడ్ మాత్రం బౌండరీలు బాదుతూ పంజాబ్ బౌలర్లకు చుక్కలు చూపెట్టాడు. ఈ క్రమంలో అభి ఫాస్టెస్ట్ 50 అందుకున్నాడు. 18 బంతుల్లో హాఫ్ సెంచరీ చేశాడీ లెఫ్ట్ హ్యాండర్. అతని దెబ్బకు సన్ రైజర్స్ హైదరాబాద్ స్కోర్ బోర్డు పరుగులు పెట్టింది. ఈ క్రమంలో శశాంక్ సింగ్ బౌలింగ్ లో ఈ ఓపెనర్లు ఇద్దరు పెవిలియన్ కి చేరుకున్నారు. టాస్ ఓడి బ్యాటింగ్ కి దిగిన సన్ రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. కానీ 9వ ఓవర్ వేసిన శశంక్ సింగ్ బౌలింగ్ లో ఫస్ట్ బంతికే ట్రావిస్ హెడ్ (23 బంతుల్లో 5 ఫోర్లు 1 సిక్సులతో 38 పరుగులు) అవుట్ అయ్యాడు. హాఫ్ సెంచరీతో చెలరేగిన అభిషేక్ శర్మ (28 బంతుల్లో 5 ఫోర్లు 8 సిక్సులతో 74 పరుగులు)ని కూడా అదే ఓవర్లో శశంక్ వేసి స్లో బాల్ కి వికెట్ ఇచ్చేసి అభి పెవిలియన్ కి చేరుకున్నాడు. దీంతో ఒకే ఓవర్లో రెండు వికెట్లు నష్టపోయి ఇబ్బందుల్లో పడింది.

అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన ఇషాన్ కిషన్, హెన్రిచ్ క్లాసెన్ సన్ రైజర్స్ జట్టు నెట్ రన్ రేట్ తగ్గకుండా జాగ్రత్తగా బ్యాటింగ్ చేశారు.. ఈ క్రమంలో అర్షదీప్ బౌలింగ్ లో డీప్ వికెట్ మీదుగా ఆడిన భారీ షాట్ కి బౌండరీ లైన్ దగ్గర మార్కో యాన్సెన్ క్యాచ్ పట్టడంతో ఆరెంజ్ ఆర్మీ కెప్టెన్ ఇషాన్ ( 17 బంతుల్లో 3 ఫోర్లు 1 సిక్సుతో 27 పరుగులు) మైదానం వీడాడు. తర్వాత పంజాబ్ బౌలర్లు కట్టుదిట్టంగా బంతులు వేయడంతో అనికేత్ వర్మ-- క్లాసెన్ సుమారు 2 ఓవర్ల పాటు నెమ్మదిగా బ్యాటింగ్ చేశారు.
ఇక 16వ ఓవర్ నుంచి మళ్లీ బ్యాటింగ్ లో ఆరెంజ్ ఆర్మీ దూకుడు పెంచింది. యుజేంద్ర చాహల్ వేసిన మొదటి బంతిని సిక్స్, మూడో బాల్ ని ఫోర్ కొట్టి మంచి ఊపుమీదున్న అనికేత్ వర్మ (18) రనౌట్ అయ్యాడు. అనంతరం బ్యాటింగ్ కి వచ్చిన సలీల్ ఆరోరా పెద్దగా ఇంపాక్ట్ చూపించలేకపోయాడు. కేవలం 9 రన్స్ మాత్రమే చేసి వెనుదిరిగాడు. ఇక చివర్లో క్లాసెన్ కూడా పెవిలియన్ కి చేరడంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు 219 పరుగులు చేసింది. పంజాబ్ కింగ్స్ ముందు 220 పరుగుల టార్గెట్ ఉంది. పంజాబ్ బౌలర్లలో శశంక్ సింగ్, అర్షదీప్ సింగ్ తలో రెండు వికెట్లు తీసుకోగా, జేవియర్ బార్ట్‌లెట్ ఒక వికెట్ పడగొట్టాడు.

## అయ్యర్ కెప్టెన్ ఇన్నింగ్స్.. సన్‌రైజర్స్‌పై భారీ టార్గెట్‌ను ఊదేసిన పంజాబ్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 సీజన్‌లో పరుగుల వరద కొనసాగుతోంది. న్యూ చండీగఢ్ వేదికగా జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై పంజాబ్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో అద్భుత విజయాన్ని అందుకుంది. సన్‌రైజర్స్ నిర్దేశించిన 220 పరుగుల భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కేవలం 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (69 నాటౌట్), ప్రియాన్ష్ ఆర్య (57), ప్రభ్‌సిమ్రన్ సింగ్ (51) హాఫ్ సెంచరీలతో చెలరేగి జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. భారీ లక్ష్య ఛేదనలో పంజాబ్‌కు ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభ్‌సిమ్రన్ సింగ్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చారు. వీరిద్దరూ సన్‌రైజర్స్ బౌలర్లపై ఎదురుదాడికి దిగి తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. దీంతో పంజాబ్ గెలుపు సులువే అనిపించింది. అయితే, సన్‌రైజర్స్ బౌలర్ శివాంగ్ కుమార్ (3/33) ఒకే ఓవర్‌లో వీరిద్దరినీ ఔట్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ దశలో క్రీజులోకి వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (33 బంతుల్లో 69 నాటౌట్) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. తనదైన శైలిలో బౌండరీలతో విరుచుకుపడి జట్టును విజయతీరాలకు చేర్చాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 219 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (28 బంతుల్లో 74) ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. తన ఇన్నింగ్స్‌లో 5 ఫోర్లు, 8 భారీ సిక్సర్లతో విధ్వంసం సృష్టించాడు. మరో ఓపెనర్ ట్రావిస్ హెడ్ (38)తో కలిసి తొలి వికెట్‌కు 120 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరి దూకుడుతో సన్‌రైజర్స్ భారీ స్కోరు చేయగలిగినా, బౌలర్ల వైఫల్యంతో ఓటమి తప్పలేదు. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఐపీఎల్ చరిత్రలో ఓ అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకుంది. డే/నైట్ మ్యాచ్‌లో 215కు పైగా పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా ఛేదించిన తొలి జట్టుగా నిలిచింది. ఈ భారీ ఛేదనతో పంజాబ్ జట్టు ఆత్మవిశ్వాసం రెట్టింపు కాగా, మరోసారి బౌలింగ్‌లో విఫలమైన సన్‌రైజర్స్ కు నిరాశ తప్పలేదు.

## చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య కీలక మ్యాచ్.. ఈ పోరులో ఎవరు గెలుస్తారంటే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026లో భాగంగా చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య ఆసక్తికరమైన పోరు జరగనుంది. ఈ మ్యాచులో గెలిచి టోర్నీలో ఖాతా ఓపెన్ చేయాలని ఎల్లో ఆర్మీ చూస్తుండగా.. చెన్నపై విజయం సాధించి గుజరాత్ పై ఒక్క రన్ తేడాతో ఓడిన బాధని దిగమింగుకోవాలని చూస్తుంది. దీంతో ఈ రెండు జట్లకి మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. చెన్నై సూపర్ కింగ్స్ : ఈ సీజన్‌లో చెన్నై ఆటతీరు ఫ్యాన్స్ ని తీవ్ర నిరాశకు గురి చేస్తుంది. ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయిన సీఎస్కే, బ్యాటింగ్ వైఫల్యంతో ఇబ్బంది పడుతోంది. ఫామ్ కోల్పోయిన సంజూ శాంసన్ ఈ మ్యాచులో ఎలా రాణిస్తాడనేది ఆసక్తికరంగా మారింది. జట్టుకు ఊరటనిచ్చే విషయం ఏమిటంటే, విధ్వంసకర బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ తుది జట్టులోకి రావడం. అతని రాకతో సీఎస్కే బ్యాటింగ్ లైనప్ మరింత బలోపేతం కానుంది.
ఢిల్లీ క్యాపిటల్స్ : అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ జట్టు అద్భుతమైన ఫామ్‌లో ఉంది. గత మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన పోరులో కేవలం ఒకే ఒక్క పరుగుతో ఓడిపోయినప్పటికీ, ఆ జట్టు ఆత్మవిశ్వాసం ఏమాత్రం తగ్గలేదు. డేవిడ్ మిల్లర్ గత మ్యాచ్‌లో అద్భుతంగా ఆడినప్పటికీ తృటిలో విజయాన్ని దక్కించులేకపోయారు.


**పిచ్ రిపోర్ట్:**
సాధారణంగా చెన్నై పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుంది, కానీ ఇటీవలి కాలంలో ఇక్కడ భారీ స్కోర్లు నమోదు అవుతున్నాయి. బ్యాటర్లకు స్వర్గధామంగా మారిన ఈ పిచ్‌పై మరోసారి పరుగుల వరద పారే ఛాన్స్ ఉంది. ఈ ఫ్లాట్ ట్రాక్‌పై టాస్ గెలిచిన జట్టు భారీ స్కోరు సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంటుంది.

**ఎవరు గెలుస్తారంటే?**
ప్రస్తుత ఫామ్ ప్రకారం ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకే విజయావకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండింటిని గెలిచిన ఢిల్లీ, పాయింట్ల పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతుంది. ఈ మ్యాచ్ గెలిస్తే వారు మూడో స్థానానికి వెళ్తారు. కానీ డెవాల్డ్ బ్రెవిస్ రాకతో చెన్నై కూడా గట్టి పోటీ ఇచ్చే అవకాశం ఉంది.



## ఒకరితోనే డేటింగ్ అతడితోనే పెళ్లి!





ఉప్పెన బ్యూటీ కృతి శెట్టి వ్యక్తిగత జీవితంపై పూర్తి క్లారిటీతో ఉందా? అంటే అవుననే అనాలి. నేటి తరం యువత డేటింగ్ సంస్కృతిపై భిన్నమైన అభిప్రాయాలతో ఉన్నప్పటికీ కృతి మాత్రం పాత తరం విలువలకే ప్రాధాన్యత ఇస్తానని చెప్పుకొచ్చింది. తాను ఎవరితోనైనా డేటింగ్ చేస్తే? అది కేవలం పెళ్లి కోసమే ఉంటుందని ఒకరితోనే ప్రేమ.. అతడితోనే జీవితం అనే సూత్రాన్ని తాను నమ్ముతానని వెల్లడించింది. ఈ వ్యాఖ్యలు ఆమెలోని పరిణతిని, సంప్ర దాయాల పట్ల ఉన్న గౌరవాన్ని చాటుతున్నాయి. ప్రేమ , పెళ్లి విషయంలో కృతి శెట్టికి ఒక నిర్దిష్టమైన ప్రణాళిక ఉన్నట్లు కనిపిస్తుందని ఆమె మాటలతో అర్దమవుతుంది. ప్రస్తుతానికి కృతిశెట్టి దృష్టి సినిమాలపైనే ఉందని మరో ఐదేళ్ల వరకు ప్రేమ లేదా పెళ్లి అనే ఆలోచనే తన దరిదాపుల్లోకి రాదని స్పష్టం చేసింది. ఐదేళ్ల తర్వాత మాత్రమే తన వ్యక్తిగత జీవితం గురించి ఒక నిర్ణయం తీసుకుంటానని అప్పటి వరకు తన శక్తిని, సమయాన్ని నటనకే కేటాయిస్తానని పేర్కొంది. ప్రేమ అనేది ఒక బాధ్యత అని సరదా కోసం చేసే పని కాదని కృతి అభిప్రాయపడింది. తాను పెళ్లాడబోయే వ్యక్తి తనను అర్థం చేసుకునేవాడై, తన వృత్తిని గౌరవించే వాడై ఉండాలంది. డేటింగ్ పేరుతో సమయాన్ని వృధా చేయడం కంటే ఒకే వ్యక్తితో బలమైన బంధాన్ని ఏర్పరచుకోవడమే ఉత్తమమని అమ్మడు నమ్ముతోంది. గ్లామర్ ప్రపంచంలో ఉంటూ ఇంతటి స్థిరమైన ఆలోచనలు కలిగి ఉండటం విశేషం. కెరీర్ ప్రారంభంలోనే ఇలాంటి స్పష్టత ఉండటం వల్ల వృత్తిపరంగా ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకునే అవకాశం ఉంది. చాలామంది నటీమణులు కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు రూమర్ల బారిన పడుతుంటారు. అయితే కృతి శెట్టి ముందే ఇలాంటి ప్రకటన చేయడం ద్వారా అనవసరమైన గాసిప్స్‌కు చెక్ పెట్టినట్లయింది. తెలుగుతో పాటు తమిళం, మలయాళం భాషల్లోనూ అవకాశాలు దక్కించుకుంటున్న మంగళూరు భామ నటనతో ప్రేక్షకులను మెప్పించడమే పరమావధిగా భావిస్తుంది.కృతి శెట్టి కెరీర్ పై ఉన్న స్పష్టతతో ఇటు నిర్మాతలకు, అటు అభిమానులకు ఒకరకమైన భరోసా ఇచ్చినట్లే. ఐదేళ్ల పాటు కేవలం వెండితెరపైనే కనిపిస్తానని చెప్పడం ఆమె అంకితభావాన్ని సూచిస్తోంది. దీంతో నిర్మాతలు నిశ్చింతగా సినిమాలు చేసుకోవచ్చు. కృతి శెట్టి ఫాలోవర్స్ అమ్మడి కోస ప్రయత్నాలు చేయొచ్చు. ఈ బ్యూటీ నటించిన ఎల్ ఐ కె సినిమా కొన్ని గంటల క్రితమే రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయంపై అమ్మడు చాలా ఆశలే పెట్టుకుంది. అలాగే తెలుగులోనూ ఓ అగ్ర హీరో ప్రాజెక్ట్ కు సైన్ చేసింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965